ఆంధ్ర సచిత్ర వారపత్రిక

27, జూన్- 3, జులై, '86

రు. 2-50




రావినూతల సువర్ణాకన్నన్
కొత్త సీరియల్
కరిగినశిల
ప్రారంభం!

భక్తుల పాలిట కల్పతరువు శ్రీ షిర్డీసాయి బాబా


మాటలకు మౌనానికి
మధ్య మధుర క్షణాలు
ఏదియేమయినా ఫరవాలేదనుకొనే మధుర క్షణాలు మీ జీవితంలో ఎన్నో. మానసామ్రాజ్యం వాడిలో ఉద్వేగపూరితమైన నవ్వుతో—ఏకమైన వేళ. ఇంకెవ్వరూ, కాదు ఈ ప్రపంచమే ఏమైనా ఫరవా లేదు నిజమే. మీకు ఈ మధుర క్షణాలకు మధ్య ఏదీ అడ్డురాకుండా ఉండేందుకు అవసరమైనది కోహినూర్ లేత ఎఱుపు మీ మృదువైన ఆలోచనలకు సున్నితత్వానికి రక్షణనిస్తుంది. శ్రేష్ఠమైన లేటెక్స్‌తో తయారుచేయబడినది. పూర్తి రక్షణ నివ్వడానికి ఎలెక్ట్రానిక్ సాధనాలతో పరీక్ష చేయబడినది. మృదువుగా ఉండేందుకు ల్యూబ్రికేట్ చేయబడింది
KOHINOOR
సరికొత్త ప్యాకింగ్‌లో ముచ్చటగా మూడు
ttk తయారీ.
KOHINOOR
లేత ఎఱుపు సుకుమారమైన కండోం

రాజకీయాలు



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)

27 జూన్ 3 జూలై 1986

శ్రీ అక్షయ నామ సం జ్యేష్ఠ బ షష్ఠ
సంపుటము 78 సంచిక 42

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు 2-50
పోస్టులో 6నెలల చందా	రు 71 50
పోస్టులో 12నెలల చందా	రు 143 00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
కలియుగ పాండవులు లో
కుష్బూ వెంకటేష్

కథలు

సీరియల్ నవలలు·

వ్యాసాలు, శీర్షికలు

ప్రజాస్వామ్యంలో పోటీ ఉండాలి

ఎప్పుడూ నా సానుభూతి దెబ్బతిన్న వ్యక్తికే ఉంటుంది అందుకే రాజీవ్‌గాంధీ ప్రణబ్‌ముఖర్జీల మధ్య తగాదా విషయంలో నా సానుభూతి ప్రణబ్ వైపే ఉంటుంది మనం అనుకున్న దాని కన్నా ముందుగానే ఆయన తమ నాయకునితో సర్దుకుపోతే నేను మళ్ళీ అలాంటి మరో వ్యక్తిని చూసుకోవాలి ఈ దేశంలో అలాంటి వారికి కొదువ లేదు

అందరు నెహ్రూల లాగే రాజీవ్‌గాంధీ కూడా పగ సాదించే తత్వం గల వ్యక్తి ఆ కారణం చేతనే ఆయన ప్రణబ్‌పై బాగా కక్షని పెంచుకున్నారని చెప్పవచ్చు పుకార్లని బట్టి శ్రీమతి గాంధీ హత్య జరిగిన రోజున ప్రణబ్ ప్రవర్తనకి దానికి సంబంధం ఉండి ఉండవచ్చని అనిపిస్తున్నది వాళ్ళిద్దరూ ఆ రోజున కలకత్తాలో ఉన్నారు వాళ్ళిద్దరి మధ్యా వాగ్వివాదం జరిగి ఉండవచ్చు అసలు ఏమి జరిగిందన్నది ప్రణబ్ ముఖర్జీ చెప్పటం లేదు, ఆ సంఘటన గురించి రాజీవ్ ప్రస్తావించటం లేదు ప్రదానమంత్రి పదవికి వారసుడిగా ఉన్న ఆయనకి ఆ హక్కు తనకే ఉందని వాదించే ప్రణబ్‌కీ మధ్య ఏమి జరిగి ఉంటుందన్న విషయాన్ని ఎవరైనా ఊహించగలరు జరిగిందేదైనా అది ప్రణబ్‌ని చిక్కులలో పడవేసింది

రక్తపాతం ద్వారా సంక్రమించిన ఆ పదవికి తమ వారసత్వాన్ని రాజీవ్‌గాంధీ కోరటం తప్పు కాదని ప్రణబ్‌దే తప్పని మనలో చాలా మంది అనుకున్నారు అయితే నేను దానిని వొప్పుకోను నా ఉద్దేశంలో రాజీవ్ కంటే ప్రణబ్‌కే ఎక్కువ అర్హత ఉన్నది అందువల్ల కక్ష అన్నది ఎవరికైనా ఉంటే అది ప్రణబ్‌పైనే కాని మరొకరిపై ఉండదు

ఆచరణలో కాకున్నా కనీసం మాట వరుసకైనా మనది ప్రజాస్వామ్యం ఆ పదవి గురించి అసలు ఏమీ తెలియని రాజీవ్‌గాంది అదికారంలోకి రావటానికి గల అర్హత ఏమిటో నాకు అర్థం కాదు పార్లమెంటు సభ్యుడిగా ఆయనకి ఉన్న అనుభవం నాలుగేళ్ళ కంటే తక్కువ ప్రభుత్వంలో ఎలాంటి అధికార హోదాలోనూ ఆయన ఎప్పుడూ లేరు అధికార పార్టీలో ఆయనకి లబించిన పదవి కూడా జాగిరు లాగా ఆయన తల్లి ద్వారానే సంక్రమించింది ఆమె పార్టీ నాయకురాలిగా ఉండటం వల్లనే ఆయనకి అది లభించింది ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యానికి అదినేతగా ఉండేందుకు అవసరమైన ఏ అర్హతా రాజీవ్ గాంధీకి లేదు మరో వైపు ప్రణబ్‌ముఖర్జీకి అందుకు అవసరమైన అర్హతలు అన్నీ ఇప్పటికి కూడా ఉన్నాయనే నా ఉద్దేశం రాజీవ్‌గాంధీ కన్నా మరెవరి కన్నా కూడా ప్రణబ్‌కే ఎక్కువ అర్హతలు ఉన్నాయి ఆ పదవికి పోటీ చేయదగిన వ్యక్తి ఆయన దీనినే ఆ రోజున రాజీవ్‌ని ఆయన బృందాన్ని ఢిల్లీకి తీసుకు వచ్చిన ఆ విమానంలో ప్రణబ్ స్పష్టంగా చెప్పి ఉంటే ఆయన చేసింది సరైనదే నేనింతకు ముందే చెప్పినట్లుగా మనది ప్రజాస్వామ్యం ఇక్కడ పదవులు రక్తపాతం ద్వారా సంక్రమించవు, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నిక కావటం అన్నది మంచి పద్ధతిలో లేదని నేనెప్పుడూ అనుకుంటాను మన ప్రజాస్వామ్యాన్ని అది కలుషితం చేసిందని నా ఉద్దేశ్యం ఇక్కడ ప్రశ్న రాజీవ్‌గాంధీ ఆ పదవికి తగిన వారా కాదా అన్నది కాదు ఆయనని ఆ పదవిలోకి తీసుకువచ్చిన తీరే సరైనది కాదు అసలది ఎన్నికే అయితే అందులో ఆయన ఆ పదవికి ఎన్నిక కావటం అన్నది ఆ తల్లీ కొడుకు కావటం చేతనే జరిగింది అది ఏ మాత్రం సందర్భోచితమైనటువంటిది కాదు మరే ఇతర అర్హతలూ ఆయనకిలేవు అర్హత లేకుండా ఆయన సునాయాసంగా అధికారాన్ని హస్తగతం చేసుకున్నారన్న విషయాన్ని నమ్మే భారతీయుడు ప్రణబ్ ఒక్కరేకాదు ప్రజాస్వామ్యంలో వారసత్వ సిద్ధాంతం అన్నది వర్తించనప్పుడు దానిమీద ఆధారపడి చేసిన ఎంపిక కూడా చెల్లదు

దురదృష్ట వశాత్తు మన రాజకీయ నాయకులకి ధైర్యం అన్నది చాలా తక్కువ ప్రణబ్ ముఖర్జీకి జరగాల్సిందే జరిగిందని చెప్పాలి ఆ నకిలీ ఎన్నిక జరిగినప్పుడు ప్రణబ్ ముఖర్జీ ఆ ఉన్నత పదవికి పోటీ చెయ్యటానికి తనకి ఉన్నటువంటి అర్హతలని వివరిస్తారని నేను ఆశించాను దేశమంతా విషాదంలో మునిగి ఉన్న ఆ సమయంలో అలా చెయ్యటం బాగుండదని ఆయన అనుకుని ఉండవచ్చు కాని అటువంటి క్లిష్ట పరిస్థితులలోనే కొన్ని విలువలని పరీక్షకి గురిచెయ్యాల్సి ఉంటుంది

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

చైనాతో సంఘర్షణ అనంతరం మినన్‌ని ఉంచాలని పట్టుబడితే తామూ కూడా తప్పుకోవాల్సి ఉంటుందని కొందరు నెహ్రూకి స్పష్టంగానే తెలియ చెయ్యటం జరిగింది వెంటనే నెహ్రూ తమ పట్టుదలని వదులుకున్నారు నెహ్రూ అన్న వారికి నియమాలకంటే స్వప్రయోజనమే ఎప్పుడూ ముఖ్యం ప్రణబ్ కనుక గట్టిగా నిలబడి ఉంటే ఆయన మిత్రులు ఆయనని బలపరిచి ఉంటే మనకి ఈ కుర్రకారు ప్రభుత్వం వచ్చి ఉండేదికాదు కంప్యూటర్ ప్రోగ్రామర్లతో కూడిన ఈ పరిపాలన ఉండి ఉండేదికాదు సంవత్సరంన్నరలోపే ఈ కంప్యూటర్ ప్రోగ్రామర్‌లు కార్డ్ పంచర్‌లూ దేశాన్ని అస్తవ్యస్తం చేశారు దానిని తిరిగి సరైన మార్గంలో పెట్టటానికి అంతకి పదింతల కాలం పడుతుంది

ప్రణబ్ ముఖర్జీ ఎందువల్ల పోరాడలేదు? అసలు పోరాడటం అన్నది మన రక్తంలోనే లేదు ఏకాభిప్రాయసాధన అన్న ఈ విచిత్రమైన సంస్కృతిని మనం అలవర్చుకున్నాము ఈ సంస్కృతిలో అన్ని రకాల అభిప్రాయ బేదాలూ తిరిగి కొంత కాలానికి తలయెత్తే విధంగా తివాసీ క్రిందకి త్రోయబడతాయి అది నివురుగప్పిన నిప్పులాంటిది ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయ సాధన అన్నది లేదు అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థులని డెమాక్రాటిక్ రిపబ్లికన్ పార్టీలనించి ఏకాభిప్రాయ సాధన ద్వారా ఎంపిక చెయ్యటం జరగదు లేబర్ పార్టీ నాయకత్వానికి పోటీ పడినట్లే వారు కూడా పార్టీలోనూ బయటా తీవ్రంగా పోటీ పడతారు కిన్నాక్ ఏకాభిప్రాయ సాధనతో ఎన్నికైన అభ్యర్థికాదు అలాగే క్లిమెంట్ అట్లీ ఆమాటకి వస్తే విన్‌స్టన్ చర్చిల్ కూడా అంతే ఏకాభిప్రాయ సాధనతో ప్రధాన మంత్రి పదవికి మొరార్జీదేశాయి ఎన్నిక అయినప్పుడే జనతాపార్టీ భవిష్యత్తు తేలిపోయింది ముప్పయి నెలలలోపుగానే ఆ పార్టీ పతనం అయింది ప్రజాస్వామ్యంలో అన్ని రకాల ఎంపికలూ బహిరంగంగా ఎన్నికల ద్వారా జరగాలి సోవియట్ యూనియన్ మార్కోస్ పాలనలోని ఫిలిప్పయిన్స్ వంటి కుహనా ప్రజాస్వామ్యాలలో మాత్రమే ఈ ఏకాభిప్రాయ సాధన ఎన్నికలు ఉంటాయి అటువంటి ఎన్నికే రాజీవ్ గాంధీని ప్రస్తుతం ఆయన ఉన్న స్థితికి తీసుకు వచ్చింది

ప్రణబ్ ముఖర్జీ ఇక ముందు కాంగ్రెసు వాది కారు కాబట్టి ఇప్పుడు ఆయన నిజం చెప్పవచ్చు అసలు ఆ విమానంలో జరిగింది ఏమిటో ఆయన మనకి చెప్పాలి అందులో జరిగిన వాగ్వివాదం ఎవరు ఏమన్నారన్నది ఆయన వివరించాలి రాజీవ్ గాంధీ కాంగ్రెసు వాదిగా ఉన్నంత వరకూ ఆయన నిజం చెబుతారని మనం అనుకోలేము



దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి చిత్రం



కీ. శే. కూర్మాపు నరసింహం గారు గీసిన రాజా రవివర్మ చిత్రం

కీ. శే. కూర్మాపు నరసింహం అపురూప చిత్రాలు

ఉత్తరాంధ్ర కోస్తా ప్రాంతంలోని శ్రీకాకుళం ఆంధ్ర దేశానికి ఒక మూలనే ఉన్నా వంశధారా సువర్ణముఖి నదీ జలాల పొంగు ఈ ఊరి కళలలో తళుక్కుమంటూ ఉంటుంది 1968వ సంవత్సరంలో కాలధర్మం చెందిన కూర్మాపు నరసింహంగారి చిత్ర కళా సేవ నేడు ఆంధ్రులందరికీ గర్వ కారణమే వీరిని చిత్రకళా తపస్విగా ఈ ప్రాంతమే కాదు యావత్ భారతమూ గుర్తించింది

నిరాడంబరుడూ సరసుడూ ప్రతిభాశాలీ కీ శే కూర్మాపు అనేక తైలవర్ణ చిత్రాలు వేశారు రవివర్మ దీప్తి వీరి కళలో కళకళలాడుతుంది చిత్రకారునికి కావాల్సిన ప్రతిభ- సౌందర్య లాలస- భావనా పటిమ వీరి చిత్రాల్లో మెరుస్తూ కనబడతాయి ఆయన కుంచె గీసిన ప్రతి రేఖా ఒక దీప్త కిరణం ఆయన చిత్రాలు ఆయా వ్యక్తులనీ ఆయా దైవ స్వరూపాలనీ మన కళ్ళ ముందు జీవ స్ఫూర్తితో సాక్షాత్కరింప చేస్తాయి

సామాన్య కుటుంబంలో పుట్టి సామాన్యమైన వృత్తిని చేపట్టినా నిరంతర కళోపాసన వల్ల స్వయం ప్రతిభ వల్ల అనేకమైన అద్భుత చిత్రాలను మనకందించారు కూర్మాపు వారు

ప్రస్తుతం శ్రీశైలం భ్రమరాంబికా దేవస్థానంలో ఉన్న భ్రమరాంబికా దేవి చిత్రపటానికి ఖడ్గా సైతం వున్న చిత్రం అద్భుతమైనదని చూసిన వారందరూ అంటారు స్వర్గీయ జవహర్‌లాల్ ఆ చిత్తరువు ఎదుట ఆగి ఎవరు గీశారీ చిత్రం అని అడిగారట శ్రీకాకుళం - కూర్మాపు పేరున్న వారని చెప్పిన వేశారట అక్కడ ఉన్న దేవాలయ అధికారి

మరొక అద్భుత కళాఖండం - త్యాగరాజస్వామి వారి చిత్తరువు కూర్మాపు ప్రముఖ వాగ్గేయకారుల చిత్రాలను గీశారు శ్యామశాస్త్రి ముత్తుస్వామి దీక్షితార్ నాదబ్రహ్మ త్యాగరాజు వీరి కుంచెల రంగుల నుంచి వచ్చి చిత్తరువుల్లో పునర్జీవింప ఆవిర్భవించారు

నాదబ్రహ్మ చిత్తరువు కొన్నాళ్లపాటు అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవస్థానంలో ఉండేది దానిని చూసి ముగులు కాని భక్తులు లేరు గాయక శ్రేష్ఠుడు జేసుదాస్ అరమోడ్పు కన్నులతో ఆ చిత్రపటం ముందుండ పోయారని అక్కడి ప్రజలు చెబుతారు భారవి ఆ చిత్రపటం వెల ఎంతయినా కొంటానంటే కళ నెలా అమ్మను అని వాపోయారట ఆ చిత్రం తమ సొంతింట్లో చదవరచుకున్న కళాభిమాని

విశ్వదాత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు భారత జాతిక మకుటాయమానమైన చిత్రకారులు రాజా రవివర్మ ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షులు రామలింగారెడ్డి ఆంధ్రకేసరి పట్టాభి సీతారామయ్య మహాత్మా గాంధీల మూర్తులు వీరి చిత్ర పటాల్లోంచి కళారాధకుల వంక తొంగి చూస్తుంటాయి

అనేక సన్మానా పందుకుని అనేక బహుమానాలు పొందిన ఈ లబ్ధ ప్రతిష్ఠుని కళాఖండాల్ని ఒక దగర చేర్చి ఆ చిత్తరువులన్ని ఎది కాలాలపాటు పదిల పర్చుకోవాల్సిన బాధ్యత కళాప్రియు లందరికీ ఉంది వారికి చేయూత నివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లలిత కళానిలయం ఆంధ్రుల గర్వ కారణం కాబోతున్న తెలుగు విశ్వ విద్యాలయానికే ఉంది

— డా వి వి బి రామారావు





కొత్త సీరియల్ ప్రారంభం!

కరిగిన శిల

రావినూతల సువర్ణాకన్నన్

అది ఒక అధునాతనమైన అయిదంతస్తుల అందమైనభవంతి.

ఆ భవంతి మూడో అంతస్తులో ఓ టైపిస్టు పోస్టు కోసం ఇంటర్వ్యూ జరుగుతోంది.

వరండాలోని కుర్చీల నిండా సీతాకోక చిలుకల్లాంటి అమ్మాయిలు తమ అదృష్టానికి కొలతలు వేసుకుంటూ కూర్చున్నారు.

వారి ముఖాల్లో ఆతృత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది

కొంత మంది అమ్మాయిలు ఏదో పేషన్ పెరేడ్ కొచ్చినట్టు మాటి మాటికీ హ్యాండ్‌బేగ్ లోంచి అద్దాలు తీసుకుని తమ అందాలకి మెరుగులు ఏద్దుకుంటున్నారు



కరిగిన శిల

కాలం గడుస్తోంది!

కుర్చీల్లోని అమ్మాయిల సంఖ్య తరిగి పోతోంది లోపల్నించి వచ్చిన అమ్మాయిల్ని బైటవారు ప్రశ్నలతో వుక్కిరి బిక్కిరి చేసేస్తున్నారు

మిస్ యామిని! అరిచాడు ప్యూన్

ఎస్! అంటూ వయ్యారంగా లేచిందో సుందరి నాలుగడుగులు వేసిందో లేదో హఠాత్తుగా తూలిపడబోయి నిలదొక్కుకుని ఆపై కళ్ళు చింతనిప్పుల్లా మార్చుకుని-

యూ ! అంటూ కోపంతో మాటలు తడబడి ఆపేసింది

అయామ్ సారి! అయామ్ వెరిసారి మిస్ ! కంగారుగా క్షమార్పణ చెప్పుకుంది ఆ సుందరిని ఢీకొన్న మరో సుందరి

ఆ మరో సుందరి పేరు సరయు! ఆమె కూడా అదే ఇంటర్వ్యూకి వచ్చింది అనుకున్న టైమ్‌కి రాలేక తెగ కంగారుపడుతూ వచ్చి మరో అమ్మాయిని ఢీకొని సారి చెప్పుకుంది

సరయు క్షమార్పణకి జవాబుగా ఓసారి ఆమె కేసి తీక్షణంగా చూసి వయ్యారంగా లోపలి కెళ్ళిపోయింది యామిని

ఉస్సురంటూ ఓ కుర్చీలో కూలబడిన సరయు ముఖానికి పట్టిన చెమట కొంగుతో తుడుచుకుంటూ-

మేడమ్! సరయు అని ఎల్చారా? అని అడిగింది పక్కనున్న అమ్మాయిని ఆమె క్షణం ఆలోచించి-

నో! అంది

థాంక్యూ! అంటూ స్థిమితంగా కూర్చుంది సరయు ఆమె క్కాస్త మనసు కుదుట పడింది

వెధవ బస్సులు! టైముకి ఒక్క రోజూ రావు! తన ఆలశ్యానికి కారణమైన బస్సుల్ని మరోసారి మనసులో నే తిట్టుకుంది

మిస్ సరయు! ప్యూన్ ఎల్చాడు

ఎస్! కమింగ్! కంగారుగా లేచి లోపలి కెళ్ళింది సరయు అక్కడ నలుగురు వ్యక్తులున్నారు

గుడ్‌మార్నింగ్ సర్స్! అందరికి విష్ చేసింది

గుడ్‌మార్నింగ్! ప్లీజ్ సిడౌన్! కుర్చీ చూపించాడు వారిలో ఓ నడివయస్కుడు

థాంక్యూసర్! వారి కెదురుగా వున్న కుర్చీలో కూర్చుంది సరయు

ఆమెకి చిరు చెమటలు పడుతున్నాయి

మీ పేరు? ఓ వయసు మళ్ళినతను ఆమె కేసి పరిశీలనగా చూస్తూ అన్నాడు

సరయు!

సరయు?

ఎస్! సరయు!

కొత్తగా వుందే? కుతూహలంగా అడిగాడు ఓ యువకుడు

అవును! మా నాన్నగారికి నదుల పేర్లంటే ఇష్టం! అందుకే కాస్త అరుదుగా వుండే ఈ పేరు పెట్టారు! వినయంగా అంది సరయు

బావుంది! మీ ఫాదర్ పేరు? అన్నాడు నడివయస్కుడు

వెంకట్రావు గారు!

మీరి వుద్యోగం ఎందుకు చెయ్యాలను కుంటున్నారు?

అంటే?

అయ్ మీన్ సరదా కోసమా లేక ఆర్థిక ఇబ్బందుల వల్లా?

సరదాకోసం మాత్రం కాదు!

మీరు పెళ్ళి చేసుకుంటే ఈ వుద్యోగం వదిలేస్తారా? అన్నాడు వయసు మళ్ళినతను

నేను ఇప్పట్లో పెళ్ళి చేసుకోను! స్థిరంగా వుంది సరయు గొంతు

ఇప్పుడామె క్కాస్త భయం తగ్గింది

ఒకవేళ చేసుకుంటే? మరొకతను అన్నాడు

క్షణం మౌనంగా వుండి –

పెళ్ళి చేసుకున్నా ఈ వుద్యోగాన్ని మాత్రం వదలను! అంది సరయు

మీరింక వెళ్ళచ్చు! అన్నాడు నడివయస్కుడు

మీ ఇంటర్వ్యూ అయిపోయిందా? చిత్రంగా చూసింది సరయు

ఆc!

థాంక్యూ! కుర్చీలోంచి లేస్తూ పెద్దగా నవ్వింది సరయు

ఎందుకు నవ్వారు? అన్నాడు యువకుడు

ఏం లేదు! మళ్ళీ సన్నగా నవ్విందామె

అంతలా ఎందుకు నవ్వారో చెప్పాలి? కుతూహలంగా అడిగాడా యువకుడు

ఇది కూడా మీ ఇంటర్వ్యూలోని ప్రశ్నేనా? సూటిగా అడిగింది సరయు

అలా అని కాదు

తమాషా కడిగారా? అయితే వినండి! ఇప్పుడు మీ రడిగిన ప్రశ్నలన్నీ హాస్యాస్పదంగా లేవూ?

అంటే?

నా పేరు మా నాన్నగారి పేరు నేనీ వుద్యోగం కోసం ఎందుకొచ్చింది దాదాపు అన్నీ నా అప్లికేషన్ ఫారమ్‌లో నే వున్నాయి అయినా అడిగారు నేను చెప్పాను కానీ ఇవేమీ ఉద్యోగానికి పనికొచ్చే ప్రశ్నలు కావు క్షణం ఆగింది సరయు

ముఖం చిట్లించారు పెద్దలు

ఉద్యోగానికి పనికొచ్చే ప్రశ్నలో కాదో మేం నిర్ణయించాలి! మీరు కాదు! గంభీరంగా అన్నాడు నడివయస్కుడు

నిజమే! అది తెలుస్తూనే వుంది అయితే మీరడిగిన ప్రశ్నలకి జవాబు చెప్పినంత మాత్రాన ఈ వుద్యోగం నా కొస్తుందనుకునేంత అమాయకురాల్ని మాత్రం కాదు! తనూ గంభీరంగానే అంది సరయు

అంటే మా ఇంటర్వ్యూనే విమర్శిస్తున్నారా? పెద్దాయన ముఖం ఎర్రబడింది

నో! నో! మిమ్మల్ని విమర్శించేంతటి దాన్ని కాదు కానీ మీ రడిగిన ప్రశ్నలకి బాధపడు తున్నాను మీరు నా చదువును గురించి గానీ టైపు స్పీడుని

శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనలు ఆదారంగా)


మనసు నర్పించి వచ్చిన మగువ మీద
ప్రేమ వర్షమ్ములన్ కురిఎంపవలయు
పడతి హృదయ కేదారమ్ము పండెనేని
అపుడ సంసార జీవన మమృత మయము

అలరు పాపలు లేని గృహమ్ముగాని
పక్షి జాతమ్ము లేనట్టి వనముగాని
గతివిహీనుని దీనుని బ్రతుకు గాని
కొల్లవోవగ సిరిలేని ఇల్లుగాదె

పూలకైసేసి చేయని పూజగాని
వారువము లేని రాజుల బ్రతుకుగాని
చేరి మనసు నీయని కన్నెస్మితముగాని
కావె చూడనివి నిరర్థకమ్ము లకట

- కనమలూరు వెంకట శివయ్య

గడుసులోకం —బాబ



గురించిగాని లోకజ్ఞానం గురించి గానీ లేక ఇతర క్వాలిఫికేషన్స్ గురించి గానీ ఒక్క ప్రశ్న కూడా వెయ్యలేదు ఎదో ఎల్చాం కాబట్టి నాలుగు ప్రశ్నలు వెయ్యాలి'అన్నట్టున్నాయి మీ ప్రశ్నలు అంటే

ఊఁ' అంటే ? రెట్టించాడు యువకుడు

అంటే ఏముంది' మామూలుగా జరిగేదే' ఈ పోస్ట్ ఇంతకు ముందే ఎవరికోసమో కేటాయించి వుంటారు పేరుకు మాత్రం మమ్మల్ని ఎల్చారు మేం కొండంత ఆశతో అప్పు చేసో వున్నది అమ్ముకునో వస్తే ఇలాంటి ప్రశ్నలు వేసి మమ్మల్ని సాగనంపి ఏ ప్రశ్నలకీ సంబంధం లేని మరో అదృష్టవంతులకి ఈ వుద్యోగాన్ని ఇవ్వబోతున్నారు' యామై కరెక్ట్? అభిమానంతో సరయు కళ్ళు ఎర్రబడ్డాయి

మిస్ సరయు' చిరాగ్గా అన్నాడు నడివయస్కుడు

సారీ' సర్' నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే వుంటుంది' కానీ మీరీ ఇంటర్వ్యూల పేరుతో మాలో ఆరిపోతున్న జ్యోతిని వెలిగించేలా నాటకం ఆడుతున్నా నూనెలేని వత్తులు కాలిపోతాయి గానీ వెలుగును మాత్రం ఇవ్వలేవు సర్' అందుకే ఈ ఇంటర్వ్యూల పేరుతో మమ్మల్ని మరింత బాధించకండి' కనీసం నాలుగు మంచి ప్రశ్నలైనా వేసి కాస్తలో కాస్తయినా తృప్తి కలిగించండి'అయామ్ వెరీ సారీ' కాస్త ఎక్కువగా మాట్లాడాను' బై!

టపటప నాలుగూ దులిపేసి చరచరా నడిచి పోతున్న సరయుని చూస్తూ ప్రతిమల్లా వుండిపోయారు నలుగురు వ్యక్తులూ

* * * * *

అన్నమైనా సరిగ్గా తినకుండా హడావిడిగా ఇంటర్వ్యూకి వెళ్ళిన కూతురికోసం ఆతృతగా ఎదురు చూస్తోంది సరయు తల్లి శాంతమ్మ

చాలాసేపు తర్వాత వుసూరుమంటూ వచ్చింది సరయు

ఏమ్మా సరయూ' ఇంటర్వ్యూ బాగా జరిగిందా' అన్నీ నీకు తెలిసిన ప్రశ్నలే అడిగారా? బాగా చెప్పావా? ఆతృతగా అడిగింది శాంతమ్మ

ఆహా' అన్నీ తెలిసిన ప్రశ్నలే అడిగారమ్మా' నీ పేరేవిఁటి? మీ నాన్నగారి పేరేవిఁటి? పెళ్ళి చేసుకుంటే వుద్యోగం మానేస్తావా లాంటి ప్రశ్నలు' బావున్నాయి కదూ? అదోలా నవ్వింది సరయు

కూతురి మాటలకి సన్నగా నిట్టూర్చింది శాంతమ్మ ఆమెకి సవతి తల్లి ఆరళ్ళూ ముప్పయ్యేళ్ళు నిండకుండానే యాక్సిడెంటులో కాలం చేసిన భర్త బంధువులు అనే వాళ్ళులేక దిక్కు లేకుండా అల్లాడి పోతున్న తనని తన కూతుర్ని ఆదుకున్న స్నేహితురాలు మేరి గుర్తొచ్చారు మనసంతా వికలమై పోయింది

నాలా నా కూతురు బాధపడ కూడదు' అనుకున్న శాంతమ్మ–

పోన్లేమ్మా' ఇది కాకపోతే మరొటి'పొద్దున సరిగా అన్నం తిననే లేదు'కాస్త అన్నం తిందువుగాని ఒట్టలు మార్చుకురా' అంది

సరయు బట్టలు మార్చుకుని కాళ్ళూ చేతులు కడుక్కొచ్చి మౌనంగా కంచం ముందు కూర్చుంది తల్లి మాట తీసెయ్యడం ఇష్టంలేక కూర్చుందే గానీ ఆమెకి తినాలని ఏమాత్రం లేదు

అన్నట్టు రమణగారు అద్దె ఇచ్చారామ్మా? వారాత్తగా అడిగింది

లేదమ్మా' ఇంకా జీతం రాలేదుట' రేపో ఎల్లుండో తప్పకుండా ఇచ్చేస్తానన్నాడు' అంది శాంతమ్మ

పోమ్మా' అన్నీ అబద్ధాలు' ఎప్పుడూ కరెక్ట్‌గా ఇవ్వడతను అద్దె' ఏదో వేణ్ణీళ్ళకి చన్నీళ్ళలా వుంటాయనేకదా మనం అతనికి ఇల్లద్దె కిచ్చింది' కాస్త చిరాగ్గా అంది సరయు

పోన్లేమ్మా' ఇబ్బందులు ఎవరికైనా వుంటాయి

ఏవిఁటా ఇబ్బందులు' తాగి తందనా లాడ్డమేగా?

పోనిద్దూ' అతగాడి గొడవ మనకెందుకు' రెండు మూడు రోజుల్లో ఇవ్వకపోతే నేనే అడుగుతానుగా' అన్నట్టు ఇంకే వుద్యోగమైనా దృష్టిలో వుందా? మాట మార్చింది శాంతమ్మ

సరయు ముఖంలో నిలినీడలు చోటు చేసుకున్నాయి ఏవిఁటో నమ్మా' ఈ రోజుల్లో ఆడవాళ్ళకి వుద్యోగాలు రావడం తేలిక అంటారు గానీ అది శుద్ధ అబద్ధం' సన్నగా నిట్టూరుస్తూ అంది

ఆ రాత్రి భోజనాలు ముగించి పడుకున్న తల్లీ కూతుళ్ళ కంటి మిదికి కునుకే రాలేదు ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు

తన అనారోగ్యాన్ని పేదరికాన్ని తల్చుకుని కూతుర్ని ఎలా ఓ అయ్య చేతిలో పెట్టాలా అని ఆలోచిస్తూ మెల్లగా నిద్రలోకి జారిపోయింది శాంతమ్మ

ఒక్క రూపాయైనా సంపాదించలేని తన డిగ్రీని కొలాన్ని రూపాయల్ని నిర్దాక్షిణ్యంగా మింగేసే ఇంటర్వ్యూల్ని తిట్టుకుంటూ నిద్రలో కెళ్ళి పోయింది సరయు

ఆమెకి మంచి నిద్రపడుతుండగా ఎవరో తలుపు కొట్టడంతో తృళ్ళిపడి లేచింది

ఎవరు? అంది లేవకుండానే

నేను' రమణని' కాసిని మంచినీళ్ళు కావాలి' ప్లీజ్'

అది పక్క వాటాలోని రమణ గొంతు'

సరయు తల్లిని తట్టి లేపింది

శాంతమ్మ లేచి కుతురు విషయం చెప్పగానే ఓ చెంబుతో మంచినీళ్ళూ ఓ గ్లాసూ తీసుకెళ్ళి రమణ కిచ్చింది

అర్ధరాత్రి లేపినందుకు క్షమార్పణ చెప్పి మంచినీళ్ళు తీసుకుని తూలుకుంటూ వెళ్ళిపోయాడతను

కరిగిన శిల

అతను ఏ వుద్యోగం చేస్తాడో ఎప్పుడొస్తాడో ఎప్పుడెళ్తాడో ఎవరికీ తెలియదు ఒకోసారి నాలుగు రోజుల క్కూడా ఇంటి ముఖం చూడ్డు! ఏనాడూ ఫస్ట్ తారీకు అద్దె ఇవ్వడు ఎప్పుడో ఓసారి సారీ చెప్తూ ఇస్తాడు ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ దిగులుగా కనిపిస్తాడు కళ్ళు ఎర్రగా వుంటాయి మితభాషి శాంతమ్మతో కూడా ఎప్పుడో తప్ప మాట్లాడ్డు

ఇల్లు అద్దె కిచ్చేటప్పుడు అతని కంత మంచి పేరు లేదనీ తరచు బార్లల్లో కనిపిస్తాడనీ ఆడపిల్ల వున్న ఇంట్లో అతన్ని తెచ్చి పెట్టుకోవడం అంత మంచిది కాదని చాలా మంది సున్నితంగా చెప్పారు అయితే శాంతమ్మ మాత్రం ఆ వాటాకి తమ వాటాకి సంబంధం లేదనీ ఎప్పుడో తప్ప ఇంట్లో వుండడనీ చెప్పింది

ఎందుకో ఆమె రమణ పట్ల అభిమానం చూపించింది సరయుకి మాత్రం అతనంటే సదభిప్రాయం లేదు

* * * *

రాత్రి సరిగ్గా నిద్ర పట్టక పోవడంతో బారెడు పొద్దెక్కి కిటికిలోంచి సూర్యకిరణాలు చెంప మీద పడి చురుక్కుమనిపించే దాకా మెలకువ రాలేదు సరయుకి

మైగాడ్! అనుకుంటూ కంగారుగా లేచి మొహం కడుక్కుని వంటింట్లో కొచ్చింది

మొహం కడుక్కున్నావా సరూ! అంటూ వచ్చింది శాంతమ్మ


కడుక్కున్నానమ్మా! నువ్వెళ్ళు! నేను కలుపు కుంటాను కాఫీ! అంది సరయు స్టౌ దగ్గరి కెళ్తూ అయితే శాంతమ్మ కూతుర్ని వారించి తనే కలిపింది కాఫీ

తల్లి ఇచ్చిన కాఫీ గ్లాసు అందుకుని గోడ పక్కగా ఓ ఎట వాల్చుకూర్చుంది సరయు

ఏమ్మా! రాత్రి నిద్ర పట్టలేదా? ఎర్రగా వున్న కూతురి కళ్ళు చూసి ప్రేమపూర్వక స్వరంతో అంది శాంతమ్మ

లేదమ్మా! ఏవిటో నా ఇంటర్వ్యూల సంగతి తల్చుకుంటే మనసంతా ఏదోలా అయిపోతోంది! అదేం కర్మో ఎన్ని ఇంటర్వ్యూల కెళ్ళినా ఒక్క వుద్యోగమూ రావడం లేదు! బాధగా అంది సరయు

సరి! సరి! నువ్వింకా ఆ వుద్యోగాల్ని గురించే ఆలోచిస్తున్నావా? దేనికైనా సమయం రావాలమ్మా! మనం తొందర పడినంత మాత్రాన పన్లు జరుగుతాయా? అనునయంగా అంది శాంతమ్మ



ఆ సమయం ఎప్పుడొస్తుందమ్మా?

వస్తుంది! తప్పకుండా వస్తుంది! నువ్వు చదివిన చదువు వూరికే పోదు! ఇలాంటి సమయంలోనే ఓర్పు కావాలమ్మా! ప్రయత్నం మనది! ఫలితం ఆ పరమాత్మకి వదిలెయ్! సన్నగా నవ్వేస్తూ అంది శాంతమ్మ తల్లి ఎంత బలవంతంగా నవ్విందో సరయుకి తెలుసు ఓసారి బారంగా నిట్టూర్చి కాఫీ తాగేసి గ్లాసు కడిగి బోర్లించి పెరట్లోకి నడిచింది

స్నానం చేసి హాల్లోకొచ్చేసరికి తల్లి మేటిడు బట్టలు వేసుకుని కుడుతోంది మిషన్ చక్రం మీద చెయ్యేసి –

అమ్మా! ఇన్ని గుడ్డలు కుడితేనే గానీ మనిద్దరి కడుపులు నిండవా? అంది బాధగా

అదేం లేదమ్మా! ఎవరో తెలిసినావిడ పెళ్ళి బట్టలు కుట్టి పెట్టమని బతిమాలితే కాదనలేక కుడుతున్నానంతే! ఇదిగో! అయిపోవొచ్చింది! అంటూ మిషన్ని గుడ్డల్ని ఓ పక్కగా లాగింది శాంతమ్మ

మనబాధలు ఈ జన్మకి తీరేవి కావు! గొణిగింది సరయు

ఎందుకు తీరవు? రేపు నీకు జాబ్ రాగానే నేనీ పన్లన్నీ మానేసి హాయిగా కూర్చుంటాను! నవ్వింది శాంతమ్మ మౌనంగా ఉండిపోయింది సరయు మనసులో మాత్రం

ఏమైనాసరే అమ్మని సుఖపెట్టాలి అనుకుంది మరోసారి మనసులోనే గట్టిగా

* * * * * *

హాయ్ ముళ్ళ గులాబీ!

తృళ్ళిపడి చూసింది సరయు

ఆమె ముఖం వెలిగిపోయింది గబాల్న లేచి

ఓ! అమ్మమ్మా! హాయ్! డార్లింగ్! అరె! నల్ల దొరసాని! ఏవిటే ఈ వురుముల్లేని ఎడుగులు! అంటూ ముగ్గురు అమ్మాయిల చేతులూ కలిసి పట్టుకుని

అమ్మా! అమ్మమ్మా వాళ్ళొచ్చారు! తొందరగా రావాలి! అంటూ గట్టిగా అరిచింది

వంటింట్లో ఏదో పనిచేసుకుంటున్న శాంతమ్మ కూతురి పిలుపుకి హాల్లోకొచ్చి కూతురి స్నేహితురాళ్ళని చూసి పలకరింపుగా నవ్వింది

చూడండాంటీ! ఎన్నిసార్లు చెప్పినా నన్ను అమ్మమ్మ అనడం ఇది మానడంలేదు నేను అమ్మమ్మలా వున్నానా? బుంగమూతితో అంది వాసంతి

ఛ! దాని మాటలకేవిటి! నువ్వు లక్ష్మీదేవిలా వున్నావ్! అవునూ ఈ మధ్య రావడమే మానేశారేమిటి? ఆప్యాయంగా అడిగింది శాంతమ్మ

నేను వూళ్ళో లేనాంటీ! ఇంజన్ లేందే పెట్టెలు కదల్లేవుగా! అందుకే వీళ్ళూ రాలేదు నిన్నే వూర్నించి వచ్చాను అక్కడక్కడ పడున్న పెట్టెలన్నింటినీ కూడదీసుకుని ఇలా వచ్చాను! అంది వాసంతి

ఏవిటి తల్లీ! నువ్వు ఇంజన్‌వి మేం పెట్టెలమూనా! అబ్బ! నమ్మేటట్లుండాలి ఏదైనా? అసలు నీ దగ్గర లీడర్‌షిప్ ఎం వచ్చిందే! ఆ మాటకొస్తే నువ్వే ఓ పెట్టెవి! నేను ఇంజన్ని! కూ! అంటూ వాసంతి చెవిలో పెద్దగా అరిచింది వనజ

అయితే నేను గార్డ్‌ని! నా పర్మిషన్ లేకుండా ఒక్క అడుగు కదలడానికైనా వీల్లేదు మూసిన గుప్పెటని నోట్లో పెట్టుకుని గట్టిగా విజిల్ వేసింది కల్పన

ఛ! ఛ! వట్టి మగరాయుడు! ఆడ పుటుక పుట్టి అలా ఈలవెయ్యడానికి సిగ్గులేదూ? చిరుకోపంగా అంది వాసంతి

సిగ్గెందుకే అమ్మమ్మా! కావాలంటే నీకూ నేర్పుతాను నువ్వూ విజిల్ వేసుకో! అంతేగాని నస పెట్టకు! విసుక్కుంది కల్పన

అంతా బానే వుంది వనజ ఇంజన్ నువ్వు గార్డ్‌వి! మరి నేనో? బిక్కమొహంతో అంది సరయు

నువ్వు పాసింజరువి! వాసంతి కంపార్ట్‌మెంట్! సీరియస్‌గా అంది కల్పన

సరే! మీరంతా ఈ స్టేషన్‌లోనే వుండండి నేను కాఫీ కలిపిస్తాను! నవ్వుతూ అంది శాంతమ్మ

ఆంటీ! ఆగండి! కంగారుగా అరిచింది వనజ


ఎదుగుతున్న పిల్లలతో నిండిన క్లాసుకి పాఠాలు చెప్పడం... వారిని సరియైన రీతిలో పెట్టడం... వారి అభివృద్ధిని గమనించడం... అది పూర్తికాలం పనే!
అయితే స్కూల్‌లో నా క్లాసుకి మంచి ఫలితాలు వస్తాయి. అదే గొప్ప తృప్తి. నాకు తెలుసు వారందరినీ ఎంతో ఆరోగ్యంగానూ, మరెంతో చురుకుగానూ వుంచేది హార్లిక్స్‌నని.
అందుకే నేను హార్లిక్స్ తీసుకోవడం ఒక అలవాటుగానూ చేసుకున్నాను. ఇక ఇటువంటి క్లాసు వున్నప్పుడు నేను ఇంతకంటే తక్కువ చురుకుగా ఉండగలనా?
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శకుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాల్సకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది

23X17 TEL

కరిగిన శిల

ఏమ్మా?

ఇప్పుడు కాఫీలు తాగం!

అదేం?

ఏకంగా బోజనాలే చేస్తాం! సీరియస్‌గా అంది కల్పన

అలాగే! వంటయ్యేలోగా ఓసారి కాఫీ కూడా తాగండి! నవ్వుతూ లోపలికి నడిచింది శాంతమ్మ

సరయు కల్పన వనజ వాసంతి నలుగురూ ప్రాణస్నేహితులు నలుగురూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు సరయు మిగతా వారికన్నా ఆర్థికంగా ఎంతో వెనకబడి వున్నా వారికా సంగతి ఏనాడూ గుర్తుకురాలేదు మిగతా ముగ్గురికీ కూడా శాంతమ్మ దగ్గర బాగా చనువుంది

అమ్మమ్మ అనబడే వాసంతికి వాళ్ళ బావతో పెళ్ళి జరగబోతోంది కాస్త పెద్ద తరహాగా వుంటుంది వంట చెయ్యడం సరదా! అందుకే ఆమెని అంతా ముద్దుగా అమ్మమ్మ అంటూంటారు

కల్పన చాలా అందంగా వుంటుంది ముట్టుకుంటే మాసిపోతుందేమో అన్నంత సుకుమారంగా వుంటుంది ఆమె పెళ్ళి ఓ ఇంజనీయర్‌తో స్థిరపడింది సరయు ఆమెని ఎప్పుడూ కల్పనా డార్లింగ్ అంటూంటుంది

ఇంక పోతే నల్లదొరసాని అనే అమ్మాయి పేరు వనజ ఆమె కాస్త నల్లగా వుంటుంది ఎప్పుడూ బట్టలు నలగనివ్వకుండా చాలా స్మార్ట్‌గా వుంటుంది అందుకే ఆ అమ్మాయిని నల్లదొరసాని అంటారు ఆమెకి వాళ్ళ నాన్నగారి దగ్గర అప్రెంటిస్‌గా చేస్తున్న రామాన్ని ప్రేమించి పెద్దలకి ఎలా చెప్పాలా అన్న డైలమాలో వుంది

ఇంక సరయు ఆమె బంగారు వన్నెతో మెరిసిపోతూ చెంపకి చారెడేసి అందమైన కళ్ళతో మోకాళ్ళు దాటే నల్లని ఒత్తయిన జుట్టుతో ఆకర్షణీయమైన అంగసౌష్ఠవంతో చెయ్యి తిరిగిన శిల్పి చెక్కిన అందమైన శిల్పంలా వుంటుంది చురుగ్గా వుండే ఆమె చూపుల్లో ఎదుటి వార్ని కన్ను తిప్పకుండా చేసే చిత్రమైన ఆకర్షణుంది తనకిష్టం లేనివాళ్ళని అల్లంత దూరాన నిలబెట్టే శక్తి వుందామె కళ్ళలో

ఆమెకి ప్రేమలన్నా ప్రణయాలన్నా తగని చిరాకు అందుకే ఆమెని అంతా తెల్లగులాబీ ముళ్ళగులాబీ అంటుంటారు

శాంతమ్మ లోనికెళ్ళిన కాస్సేపటికి అంతా వంటింట్లోకి నడిచారు

అందరూ వంటింట్లో కూర్చునే కబుర్లు చెప్పుకుంటూ కాఫీలు తాగారు

సరయు తన సమస్యలన్నీ తాత్కాలికంగా మర్చిపోయి తన ఇంటర్వ్యూ సంగతి మరేవో సంగతులు చెప్తూ మధ్య మధ్య జోక్స్ కట్ చేస్తూ అందర్నీ నవ్వించింది

ఆంటీ! ఇవాళ గోంగూర పచ్చడా? అబ్బ! నాకు చాలా ఇష్టం! చాటలోని గోంగూర ఏరుతూ అంది కల్పన

అవునాంటీ! గోంగూర పచ్చడంటే నాకూ చాలా ఇష్టం! కానీ మా ఇంట్లో ఎవరూ తినరు! అందుకే నేనో వారపత్రికలో చూసి గోంగూర పచ్చడి ఎలా చెయ్యాలో నేర్చుకున్నాను గర్వంగా అంది వనజ

నిజవా! ఎలా చెయ్యాలి? చిలిపిగా అడిగింది వాసంతి

ఏం వుంది పావు కిలో గోంగూర కడిగి మూకుట్లో వేసి ఓ స్పూన్ నూనె వేసి స్టౌమీద పెట్టాలి ఆపై అది బాగా వుడికాక రెండు మిరపకాయలు ఆవాలు ఇంగువ మిగతా పోపు సామాన్లు వెయ్యాలి ఆపై అన్నీ రోట్లో వేసి మెత్తగా రుబ్బాలి! ఈ పచ్చడి చాలా రుచిగా ఉంటుంది! అప్పగించినట్లు చెప్పింది వనజ

శాంతమ్మ ముసి ముసిగా నవ్వింది

అమ్మో ఈ పచ్చడి తినే బాగ్యం ఎవరికైనా కలిగిందా? బయంగా అంది సరయు

ఏం? గయ్యిమంది వనజ

ఏం ఏవిటి నీ బొంద! పావు కిలో గోంగూరకి ఓ స్పూన్ నూనా? రెండు మిరపకాయలా రాసినావిడకి బుద్ధి లేకపోతే నీ బుద్ధెక్కడికి పోయిందే! వంటలో ప్రవేశం వున్న వాసంతి నాలుగూ దులిపేసింది వనజ మూతి తిప్పింది

మరోసారి నవ్వింది శాంతమ్మ

భోజనాలు చేస్తుంటే అందరూ కలిసి మేట్నీ కెళ్ళాలన్న విషయాన్ని బైట పెట్టారు వాసంతి వాళ్ళు


అలాగే వెళ్ళండమ్మా! అంది శాంతమ్మ


అంతా తయారై వెళ్ళాక తలుపులు వేసుకుని మంచం మీదికి ఒరిగిపోయింది అలసటగా

ఆమెకి మధ్య తరచు గుండె దడ ఆయాసం వస్తున్నాయి ఒళ్ళంతా చెమటలు పట్టి గుండెల్లో నెప్పి కూడా వస్తోంది కూతురికి చెప్తే కంగారు పడుతుందని ఇన్నాళ్ళూ దాచింది కానీ తన ప్రాణం మీద తనకే నమ్మకం లేకపోయి కూతుర్ని ఓ ఇంటిదాన్ని చెయ్యాలన్న తపన ఎక్కువైపోయింది ఆమెకి పెళ్ళి చెయ్యకుండా ఎక్కడ కన్ను మూస్తానో అన్న బయం ఆమె నరనరాల్నీ ఒణికించేస్తోంది

కానీ ఆడపిల్ల పెళ్ళి అంత తేలికగా అవుతుందా? వేలకి వేల కట్నాలు తనెక్కడ తేగలదు? అలా అని పెళ్ళి చెయ్యకుండా ఆపగలమా? అందుకే వున్న ఈ కొంప అమ్మేసైనా సరే పెళ్ళి చేసెయ్యాలి! ఇలా వున్నాయి ఆమె ఆలోచనలు

(ఇంకా ఉంది)






కొత్త రూపంలో కీ!
NEW
Action-Plus
KEY
Godrej
ఏక్షన్ ప్లస్
పనితనం

చెప్పడం ముగించి రఘునాథరావు సోఫాలో వెనక్కి వాలి కూర్చున్నాడు
లాయర్ కామేశ్వరరావు కాగితాలు మడతపెట్ట బోయాడు అది చూసి రఘునాథరావు-



ఒక్కసారి చదవరా లాయరూ! అనడిగాడు ఏం సరిగ్గా రాయలేదని అనుమానమా? నవ్వాడు

లేదు! సరిగ్గా రాయకపోతే వూరుకుంటానా? నీమీద కేసుపెట్టనూ! వినాలని వుందిగానీ, ఒకసారి చదవరా అన్నాడు రఘునాథరావు! కామేశ్వరరావు నవ్వేసి-

సరే విను చదవడం మొదలెట్టాడు!

నేను అంటే రఘునాథరావు వ్రాసుకొన్న వీలునామా!

నా యావదాస్తి - నా నలుగురు కొడుకులకు సమానంగా పంచడమైనది ఈ నగరంలో వున్న నాలుగు మేడలు నా నలుగురుకొడుకులూ తీసుకోవాలి పదిలక్షలఖరీదు చేసే ద్రాక్షతోటను నలుగురూ సూనంగా తీసుకోవాలి నాకు వివిధ కంపెనీల్లో వున్న షేర్లని-నలుగురికి సమానంగా పంచడమైనది!

కానీ ఒక్క షరతు

నేను చనిపోయిన తర్వాత - నా శవాన్ని ఊరేగింపుగా శ్మశానానికి తీసుకెళ్ళాలి! దారి పొడుగూనా వేలకొద్ది నాణేలు- పువ్వులవాన కురవాలి! మిలిటరి బ్యాండుతో -కర్పూర నీరాజనాలతో- మహావైభవంగా - నా నలుగురు కొడుకులు నా శవాన్ని మోస్తూ శ్మశానానికి తీసుకెళ్ళాలి వెయ్యి గంధపు చెక్కలతో- అయిదువందల కిలోల గో(నేతితో నా శవాన్ని కాల్చాలి! పదమూడవరోజు వరకూ అడిగిన వాడికి లేదనకుండా అన్నదానం చెయ్యాలి

ఈ విధంగా నా అంత్యక్రియలు జరిగితేనే నా

నలుగురు కొడుకులు పైన చెప్పబడిన నా ఆస్తిని అనుభవించడానికి అర్హులవుతారు నా కొడుకులు ఆ విధంగా చెయ్యనట్లయితే నా ఆస్తి మొత్తం అంటే సుమారు యాభై లక్షలు ఈ దేశంలోని ప్రముఖ శరణాలయాలకు చెందుతుంది

వీలునామా



సుశీలాదేవి

దీనికి ప్రత్యక్ష సాక్షి నా ప్రియ స్నేహితుడు లాయరు అయిన కామేశ్వరరావు

చ వవడం ముగించాడు లాయరు

ఒ.యూ! నా జీవిత కాలంలో ఎన్నో రకాల విల్లులు గాశ ఖ కానీ ఇటువంటి విచిత్రమైన విల్లు నా ఒం ఎప్పుడూ రాయలేదురా! అన్నాడు!

ఒ చిత్రం కాదురా! నా కోరిక ఇది

కొడుకులందరికి నువ్వంటే ప్రాణం! నువ్విటువంటి విల్లు రాయనక్కర్లేదు వాళ్లు ఇంతకంటే వైభవంగా నీ అంత్యక్రియలు జరిపిస్తారు అన్నాడు!

అవునురా! నువ్వన్నట్లు నా కొడుకులకు నేనంటే చాలా ప్రేమ! కానీ ఏక్షణాన ఎవరి మనస్సు ఎలా మారుతుందో చెప్పలేం కదా! ఎందుకైనా మంచిదని వ్రాయించాను!

ఇప్పుడంత అవసరం ఏమొచ్చింది?

ఈ మధ్య నాకు ఒంట్లో బాగా వుండటం లేదు! తరుచూ జ్వరం వస్తోంది! ఏక్షణాన నయినా చావు ముంచుకురావచ్చు అన్నాడు రఘునాదరావు ఎటో చూస్తూ!

చ! ఎం మాటల్రా అవి! కాస్త జ్వరానికి తల

కొప్పికి బయపడితే ఎలారా!

బయపడటం లేదు! కాని నాకే ఎందుకో అన్పిస్తోంది త్వరలోనే నా ఈ జీవితం ముగియబోతోందని- దానికి నేనేం విచారించడం లేదురా పరిపూర్ణమైన జీవితాన్ని అనుబవించాను ప్రయోజకులైన కొడుకులు కలిగారు ఇంకేం కావాలి? ఒరేయ్ లాయరూ! నువ్వు మాత్రం నీకు తీరిక దొరికినప్పుడల్లా వచ్చి వెడుతూ వుండరా అన్నాడు

అలాగేరా! నువ్వు దిగులు పడకు

ఓదార్చబోయాడు స్నేహితుడిని

దిగుల్లేదని చెప్పాగా! ఇన్నాళ్లూ నా జీవితాన్ని ఎంత వైభవంగా గడిపానో - చనిపోయాక కూడా నా పరలోక యాత్ర అంత వైభవంగా జరగాలన్నదే నా ఆశ ఎలాగూ చచ్చాడుగదా ఇంక ఖర్చెందుకులే అని నా కొడుకులు పీనాసితనం చూపించవచ్చు అందుకే ముందు జాగ్రత్త - అంటూ నవ్వాడు

ఆనవ్వులో దిగులూ - బాధ కనబడలేదు జీవితాన్ని కాచి వడబోసిన వేదాంతి నవ్వులా వుంది

నౌకరు తెచ్చిన కాపీ త్రాగాడు కామేశ్వరరావు! కప్పులు తీసుకెడుతూ -

బాబుగారూ! ఈ రోజు చల్లగావుంది అమ్మగారు మిమ్మల్ని వాకింగ్‌కి వెళ్లొద్దన్నారయ్యా అని చెప్పాడు నౌకరు

అమ్మగారు అంటే పెద్దకోడలు కమల

చూశావా రఘూ! కోడళ్లకు కూడా నువ్వంటే ఎంత అబిమానమో! నీది ఒట్టి భయమే అన్నాడు లాయరు

మంచిదే కదా

నువ్వెలాగైనా చాలా అదృష్టవంతుడివి రఘూ

రఘునాదరావు ఆ మాటకు నవ్వాడు

ఇదే మాటని ఎన్నో వందలమంది ఎన్నో వందల సార్లు- అన్నారు తనతో మొదట్లో వింటోంటే గర్వంగా వుండేది కాని - తర్వాత అది అలవాటయిపోయింది

వీలునామా

కాని ఈ రోజు తన స్నేహితుని నోట ఆ మాట రావడం అందులోనూ విల్లురాశాక ఎందుకో ఆనందాన్ని కలిగించింది

వెళ్లొస్తాను రఘూ! కొద్ది క్షణాల తర్వాత కామేశ్వరరావు వెళ్ళిపోయాడు

రఘునాదరావు పరుపు మిద వెనక్కి వాలి కూర్చున్నాడు

స్వయంకృషికి - అదృష్టం తోడయి తనింత వాడయ్యాడు అతి సామాన్యుడు- అసామాన్యుడయ్యాడు తన జీవితంలో పచ్చడి మెతుకులతో పాటు- పరమాన్నమూ తిన్నాడు అష్టకష్టాలతో పాటు - అష్టైశ్వర్యాలూ అనుబవించాడు

తన ఇహలోక జీవితం మహావైభవోపేతంగా సాగింది పరలోక యాత్ర కూడా వైభవంగా సాగాలన్నదే తన కోరిక అందుకే ఈ వీలునామా


తన కొడుకులు తను కోరుకున్న విదంగా జరిపిస్తారు

ఆ నమ్మకం తనకుంది

ఒక వేళ చివరిక్షణాల్లో ఏదైనా కొరత జరిగినా స్నేహానికి ప్రాణం ఇచ్చే లాయరు కామేశ్వరరావు -వూరుకోడు ఇక ఆ విషయంలో తను నిశ్చింతగా వుండొచ్చు! అనుకున్నాడు!

ఆయన కళ్లముందు మహా వైభవోపేతంగా సాగుతున్న తన అంత్యక్రియ దృశ్యం కదలాడింది జనసందోహం బాణాసంచా చప్పుళ్ళు వీనులవిందు చేస్తున్నాయి! కెమెరాలు క్లిక్‌మంటున్నాయి! పేపర్లు కీర్తిస్తున్నాయి సంతాప సభలు- విషాద గానాలు పదమూడురోజులు అవిరామంగా అన్నదానం జరుగుతోంది

కొన్ని వేల మందితో- తనపై పూలవర్షం కురుస్తుండగా రాజవీదుల్లో వూరేగింపు - గందపు చెక్కలతో దహన సంస్కారం



ఎవరిదయ్యో ఈ అంతిమ యాత్ర

ప్రతిచోటా ఇదే ప్రశ్న!

ఏనుగు చచ్చినా- బ్రతికినా వెయ్యే అన్నట్లు రఘునాదరావుగారు చనిపోయి కూడా మా మనస్సుల్లో శాశ్వతంగా వుండిపోయారు ఏం వైభవం

ఎక్కడ చూసినా ఇదే మాటలు రఘునాదరావు మనస్సుకున్న చెవులు ఆ శబ్దాల్ని ఆనందంగా వింటునాయి!

పరవశంగా కళ్లుమూసుకున్నాడాయన!

* * *

నాలుగు రోజులు గడిచాయి!

ఆరోజు ఉదయంనుండి రఘునాదరావుకు జ్వరం పూర్తిగా తగ్గిపోవడంతో ఒంట్లో చాలా తేలిగ్గా వున్నట్లన్పించింది

ఈ మద్య ఒంట్లో బాగుండక వాకింగ్‌కి వెళ్లడం లేదు ఇది వరకు రోజూ ఉదయం - సాయంత్రం వెళ్లేవాడు

మళ్లీ ఈరోజు వెళ్లాలన్పించింది

కోడళ్లకు చెప్తే వద్దంటారని తనే నాలుగు దాటాక- వాకింగ్ స్టిక్ పుచ్చుకుని మెల్లగా తన గదిలోనుండి బయటికి వచ్చాడు

హాల్లో ఎవ్వరూ లేరు

గబగబా వరండా దాటి మెట్లు దిగి గేటుతీసుకుని బయటికి వచ్చాడు

రోడ్డు మిద నడుస్తున్నాడు

అది వేసవి కాలపు సాయంకాలం - చల్లని గాలి శరీరాన్ని తాకుతోంటే - హాయిగా వుంది

చాలారోజుల తర్వాత నడుస్తోంటే శరీరం ఎంతో తేలికవుతున్నట్లుగా వుంది

తను ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా వుంటాడు కోటీశ్వరుడయినా తనకు ఒక చెడ్డ అలవాటు లేదు సిగరెట్లు- వక్కపొడి అలవాటు కూడా లేదు

అందరూ ఆశ్చర్యపడేవారు

అలవాట్లు వ్యసనాలయితే మనిషిని నాశనం చేస్తాయి! అది తనకు తెలుసు అందుకే వాటికి దూరంగా వున్నాడు ఆహారం కూడా పరిమితంగానే తీసుకునేవాడు

ఈ మద్య తన శరీరం కొద్దిగా లావయింది డాక్టరు ఆహారాన్ని తగ్గించడంతో పాటు శరీరానికి వ్యాయామం కూడా అవసరమన్నాడు అన్నిటికంటే మంచి ఎక్సర్‌సైజ్ నడక

నేలమిద కాలుపెట్టే అవసరం లేదు తనకు కార్లలో - విమానాల్లో తిరుగుతూ పాలరాతి మేడల్లో పట్టుతివాచిలపై రెండడుగులు మాత్రం వేసే తనకు రెండుమైళ్ళు నడవాలంటే మొదట్లో చాలా కష్టంగా వుండేది

నెలరోజులయ్యేసరికి - నడక అలవాటయి ఏపూటయినా వాకింగ్‌కి వెళ్లకపోతే తోచకుండా వుండేది

ఈమధ్య వారం రోజులు ఒంట్లో బాగుండక నడక మానేసరికి పిచ్చెక్కినట్లుగా వుంది

ఈ రోజు ఇలా నడుస్తోంటే ఎంతో హాయిగా ప్రాణం లేచొస్తోంది

ఇవ్వాళ ఎక్కువదూరం నడవాలి.

ఎక్కువ అనుభూతిని పొందాలి. అనుకుంటూ రఘునాధరావు హుషారుగా నడవసాగాడు.

పరిసరాలు పట్టించుకోకుండా వాకింగ్‌స్టిక్ వూపుకుంటూ వుత్సాహంగా నడుస్తున్నాడు.

వీధులు దాటుకుంటూ వూరిచివరకు నిర్జన ప్రదేశంలోకి వచ్చాడు!

ఇంకా ఇంకా ముందుకు వెళ్ళాడు.

చుట్టూ కొండలు– పొదలు

ఆయాసంతో ఒక చిన్న రాతి మీద కూర్చున్నాడు.

దూరంగా కొండల వెనక సూర్యుడు అస్తమిస్తున్నాడు సంధ్యాకాలపు ఎర్రనికాంతులు ఆకాశాన్ని రాగరంజితం చేస్తున్నాయి పక్షుల గుంపొకటి వరసలుకట్టి ఆకాశంలో వేగంగా వెడుతున్నాయి

చెయ్యితిరిగిన చిత్రకారుడు గీసిన అద్భుత చిత్రంలావుంది ఆకాశం

చుట్టుపక్కల చెట్లపైన –పక్షులు గూళ్ళకు చేరుకున్నట్లున్నాయి విపరీతంగా రొద చేస్తున్నాయి

సంధ్యాకాలపు ఆ వాతావరణం రఘునాధరావుని ఆహ్లాదపరచింది

పది నిముషాలు గడిచాయి మెల్లమెల్లగా చీకటి వ్యాపిస్తోంది

ఇక లేచి తిరుగుదారిపడితే త్వరగా ఇంటికి చేరుకోవచ్చు అనుకుంటూ లేచి తిరిగి ఇంటికి నడకసాగించాడు

పది అడుగులు వేసేసరికి హఠాత్తుగా గుండెల్లో వేయి గునపాలతో పొడిచినట్లయింది గబుక్కున వాకింగ్ స్టిక్ వదిలేసి గుండె పట్టుకున్నాడు ఎప్పుడో సంవత్సరం క్రితం కొద్దిగా గుండెనొప్పి వచ్చింది అది రెండు సెకన్లు మాత్రమే వుంది అప్పుడు ఎంతో కంగారు పడిపోయాడు డాక్టరు మందు రాసిచ్చాడు తగ్గిపోయింది! తను పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు

మళ్ళీ ఎప్పుడూ రాలేదు

కానీ ఇన్నాళ్ళకు తిరిగి

అబ్బా!

అడుగుతీసి అడుగు వేయలేకపోయాడు

ఒళ్ళంతా చెమటలు పట్టసాగాయి

విపరీతంగా దాహం వేస్తోంది

నిలబడ లేకుండా వున్నాడు చుట్టూ నిర్జన ప్రదేశం

ఎక్కడో దూరంగా లైట్లు మినుకు మినుకు మంటున్నాయి

వూరికి దూరంగా వచ్చేశాడు– ఇప్పుడు తన దగ్గరకు ఎవరొస్తారు! ఎవరాదుకుంటారు? గుక్కెడు మంచినీళ్ళిస్తే బాగుండును ఎవరైనా

రఘునాధరావు గుండె పట్టుకుని కూలబడిపోయాడు నొప్పి అంతకంతకు ఎక్కువవుతోంది

బగవంతుడా ఎమిటిది? త్వరగా తగ్గేట్లు చెయ్యి నన్నెందుకిలా పరీక్షిస్తున్నావ్! నేనేం పాపం చేశాను? అంటూ ప్రార్థించసాగాడు

కానీ బగవంతుడు అతని ప్రార్థనలు వినలేదు నొప్పి తగ్గలేదు ఇంకా– ఇంకా ఎక్కువవుతోంది ఒళ్ళు చల్ల బడిపోతోంది కళ్ళు తిరుగుతున్నాయి అయిదు నిముషాల తర్వాత – అలాగే నేల మీద వాలిపోయాడు

నొప్పితో గిల గిల లాడ డు క్షణంసేపు మృత్యు బాధతో విలవిలలాడింది అతని శరీరం కొన్ని క్షణాల తర్వాత నిశ్చేతనమైపోయింది ఆ నిర్జన ప్రదేశంలో

చీకట్లు కమ్ముతున్న వేళ–– కోటీశ్వరుడు రఘునాధరావు మృత్యు దేవత ఒడిలో హాయిగా నిద్రపోతున్నాడు!

తన అంతిమక్రియలు ఎంతో వైభవంగా జరగాలని కోరుకుంటూ విల్లు కూడా రాసిన రఘునాధరావు శవాన్ని – మరో కొద్దిగంటల్లో నక్కలు –కుక్కలూ– రాబందులూ– తమకు ఆహారంగా మార్చుకున్నా ఏం ఆశ్చర్యపడనక్కర్లేదు

విధి చేతలు వింతకదా

* * *

రాత్రి గడిచి పోతోంది రఘునాధరావు ఎంతకీ ఇంటికి రాకపోయే సరికి అతని కొడుకులు – కోడళ్ళు ఆశ్చర్య పోసాగారు

వాకింగ్‌కి వెడితే ఇంట్లో ఎవరికైనా చెప్తాడు చెప్పకుండా వెళ్ళడు– కాబట్టి వాకింగ్‌కి వెళ్ళలేదు

ఏదైనా ఆఫీసువ్యవహారంలో– హఠాత్తుగా ఎక్కడనుండయినా ఫోను వస్తే అలా వున్నపాటున బయలుదేరి వెళ్ళడం అలవాటు

బహుశ అటువంటి అర్జంటు ఫోను ఏదయినా వచ్చివుంటుంది

రేపొపాటికన్నా రాకపోడు అనుకుంటూ ఆయన రాకకోసం ఎదురు చూస్తున్నారు! □


వ్యక్తిగతం



ప్రఖ్యాత కర్నాటక సంగీత విద్వాంసుడు, వేణుగాన కళా పారంగతుడు శ్రీ టి. ఆర్. మహాలింగం (59) మే 31న మదరాసు సమీపంలోని అంబత్తూరులో గుండె పోటుతో మరణించారు. తమిళనాడులోని తిరువిడై మరూర్‌లో జన్మించిన ఈయన అయిదేళ్ల వయసులోనే మురళి వాయించటం ప్రారంభించారు ఎడేళ్ల ప్రాయంలో మదరాసులో జరిగిన త్యాగరాజ సంగీతోత్సవాలలో వేణుగాన కచేరి చేసి శ్రోతలని ఆనందాశ్చర్యాలలో ముంచెత్తారు మరో రెండేళ్లకే ఆయన మహావిద్వాంసులైన టి చౌడయ్య రాజమాణిక్య పిళ్లై టి ఎస్ మణి అయ్యర్‌ల స్థాయినందుకున్నారు అనతి కాలంలోనే దేశంలోని వివిధ ప్రాంతాలలో వేణుగాన కచేరీలు చేసి శ్రోతలని మంత్ర ముగ్ధుల్ని చేశారు అనంతరం విదేశాలలో కూడా కచేరీలు చేసారు ఒక అమెరికన్ యువతిని వివాహమాడి అమెరికాలోని కెంటకీలో స్థిరపడ్డారు అయినా స్వదేశానికి తరచు వస్తూనే ఉన్నారు వీరికి సంతానం లేదు ఈయనకి గతంలో పద్మశ్రీ లభించింది ఈ ఏడాది ప్రారంభంలో పద్మ భూషణ్ అవార్డు ప్రకటింపబడింది కాని వ్యక్తిగత కారణాల వల్ల తాము దానిని స్వీకరించటం లేదని ఆయన అన్నారు సంగీతం తదితర కళలపై ఆయన అనేక గ్రంధాలు రచించారు చివరిసారిగా ఆయన గత డిసెంబరులో మదరాసులోని కృష్ణ గాన సభలో కచేరీ చేసి శ్రోతలని తమ వేణుగానలహరితో ముంచెత్తారు □



సుప్రసిద్ధ కన్నడ సాహిత్య వేత్త, జ్ఞాన పీఠం అవార్డు గ్రహీత డా. మాస్తి వెంకటేశ అయ్యంగార్ (96) జూన్ 6న బెంగుళూరులో అస్తమించారు. మాతృభాష తమిళం అయినా కన్నడ భాషలో శతాధిక రచనలు చేసి ఆ సాహిత్యాన్ని సుసంపన్నం చేసారీయన. 1956లో ఈయన రచించిన 'చిక్క వీర రాజేంద్రన్' నవలకి 1983లో జ్ఞాన పీఠం అవార్డు లభించింది. ఈయనకి 'శ్రీనివాస్' అనే కలం పేరు కూడా ఉన్నది. డా మాస్తి 1891లో కోలార్ జిల్లాలోని మాస్తి సమీపంలో గల హొంగెనహళ్లిలో జన్మించారు శివరామ పట్నం మైసూరు బెంగుళూరు మదరాసులలో చదివి ఆంగ్లంలో ఎం ఎ డిగ్రీని తీసుకున్నారు 1914లో మైసూరు సివిల్ సర్వీస్‌లో చేరి 1944 లో రాజీనామా చేశారు తమ 70 సంవత్సరాల సాహిత్య సేవలో ఈయన తరచి చూడని సాహితీ ప్రక్రియ లేదు కన్నడ కదారచన ఈయన చేతిలో కొత్త పుంతలు తొక్కింది మాస్తి కన్నడ ఆస్తిగా కీర్తింపబడ్డారు కన్నడ సాహిత్యంలో జ్ఞాన పీఠం అవార్డుని అందుకున్న వారిలో ఈయన నాలుగవవారు కన్నడం మాతృభాషకాని కన్నడ సాహిత్య వేత్తలలో రెండవ వారు మరాఠీ మాతృభాషగా కల డా బి ఆర్ బెంద్రేకి అంతకు ముందు ఈ అవార్డు లభించింది డా మాస్తి ఆంగ్లంలో కూడా అనేక రచనలు చేసారు 1944లో ఈయన జీవన అనే సాహిత్య మాసపత్రికని ప్రారంభించి యువ రచయితలకి అవకాశం కల్పించారు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారాన్ని అందుకున్నారు 1929 లోనే బెల్గాంలో కన్నడ సాహిత్య పరిషత్ 15వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు □



వారఫలం

27-6-1986 శుక్రవారం నుండి 3-7-1986 గురువారం వరకు

★ **మేషం** ఒకటి రెండు కోర్టు వ్యవహారాలు విసిగిస్తాయి ప్రత్యర్థులకే గెలుపు మరి అవి తొందరపాటుతో చేసిన పనులేగానిదానం ప్రదానం క్రొత్త ఉద్యోగాలకై యత్నించిన కొందరకు మేలే త్రికరణ శుద్ధిగా యత్నించండి స్త్రీలకు వృత్తి యందు అనుకూలం ధన వత్తిడి తగ్గుముఖం పడుతుంది

★ **వృషభం** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది విలువగల వస్తువులు సేకరించుకోగలరు వ్యాపారం సాఫీగా గమనించుట యిప్పటికైనా గమనింప దగిన అంశం సమయానికి డబ్బు అందుతుంది వినోద కాలక్షేపం విందులో పాల్గొంటారు స్త్రీలకు శుభ వ్యవహారాల సందడి

★ **మిధునం** రాత్రింబవళ్ళు శ్రమించినా ఫలితం దక్కలేదని బాధ పడతారు కుటుంబ సభ్యులతో మనస్తాపానికి అవకాశాలుంటాయి గ్రహించండి విద్యార్థులకు విజయ సూచనయే గాక అదిక విద్యార్జనకు అవకాశమున్నది ఆశించిన సీట్లు చిక్కగలవని ఆశింపవచ్చు స్త్రీలకు శుభకార్యానుకూలత విద్యా విషయంగా పెంపు దన ప్రాప్తి

★ **కర్కాటకం** దరిదాపుల్లో మేలు జరుగుతుందనే ఆశ కనిపించదు చేతికి అందవలసిన డబ్బు కూడ అందదు దూర బందువులు సమయానికి యింటికి వస్తారు ఒకానొక విషయంలో చేసిన పనినే మరలా చేయవలసి రావచ్చు రంగ స్థల చిత్ర రంగాన అనుభవం గడించిన వారికి చక్కని అవకాశాలు లభ్యం కాగలవు స్త్రీలకు ఉద్యోగమందు ఆశాజనకమైన వార్త వింటారు

★ **సింహం** అవకాశవాదులు స్తోత్ర పాఠకులు యింటికివచ్చి మిమ్ముల బాధింపనున్నారు మీ సహాయమే కాక డబ్బు కూడ గుంజనున్నారు లోక మెరిగి మసలుకోవటం నేర్చుకోవాలి రాజకీయపు మిత్రులను కలసికోవటం మీకు అనుకూలమే అభీష్టం నెరవేరుతుంది స్త్రీలకు సర్వ విషయాలలో ముఖ్యంగా సాహితీపరంగా సదవకాశాలుంటాయి

★ **కన్య** దూరబారాలకు వెళ్ళగలుగుతారు ప్రముఖుల సందర్శింపగలుగుతారు విలాస వస్తువులు సేకరించుకో గలుగుతారు విద్యా విషయంగా పేరు ప్రతిష్ఠలు సంపాదించుకో గలుగుతారు మీ ఆశయం ప్రభుత్వపరంగా నెరవేరుట నిశ్చయమని గ్రహింప గలుగుతారు స్త్రీలకు పనుల తొందర శుభ కార్య వ్యవహారాల గూర్చి సంబాషణకు ఆస్కారమున్న వారం గ్రహించండి

★ **తుల** అలసటతో అనేక వ్యవహారాలు చూచుకోలేక పోతారు రాజకీయంగా మీ పనులు సాధించుకోలేక పోతారు దన విషయంలో మాత్రం యిబ్బంది లేదు ప్రజా సేవలో పేరు తెచ్చుకొంటారు ఎమయినా పరులకై కాలం వ్యయించటం తప్పదు స్త్రీలకు వృధా కాలక్షేపం

★ **వృశ్చికం** చక చకా పనులు జరిగే వారం చాల విలువగల వస్తువులు సేకరించుకొంటారు అందుకుగాను డబ్బు అధికంగా వ్యయిస్తారు కళా సాహితీ రంగాలలో పేరు ప్రతిష్ఠలు లభ్యం కాగలవు వ్యవహారం ఎదయినా ఉంటే పరిష్కరింపబడదు స్త్రీలకు ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది

★ **ధనుస్సు** మీ ఆలోచనలకు తగిన విదంగా అన్ని రంగాలలో పేరు పెంపొందుతుంది కళా సాహితీపరంగా కొన్ని అవకాశాలు లభ్యం కాగలవు మీ వృత్తియందు వికాసం చేకూరుతుంది విచిత్రమైన సంఘటన ఒకానొకటి జరుగనున్నది గ్రహించండి స్త్రీలకు అప్రయత్నంగా దనాదాయం

★ **మకరం** ఒకానొక వ్యవహారం వ్యత్యస్తంగా జరుగనున్నది మీ మీద ప్రేమానురాగాలు ప్రదర్శించువారు యింటికి వస్తారు సభా మర్యాద పత్రికా మర్యాదకు ఆస్కారం పదిమందిలో గ్రామాన నగరాన మీ ప్రతిష్ఠ అతిశయించగలదు చాల మందికి విందు వినోద కాలక్షేపం స్త్రీలకు ముఖ్య బందువులు యిల్లు చేరుట సంబాషణలతో కాలక్షేపం

★ **కుంభం** మీరు వ్యాపారానికై సేకరించిన వస్తువులకు గిరాకి పెరుగుతుంది అదిక లాభార్జనకై ప్రాకులాడుతారు అది న్యాయమా? ప్రభుత్వ దృష్టిలో పడుతారేమో! జాగ్రత్త! స్త్రీలకు గురు బగవానుడు అదిక వ్యయ కారకుడవుతాడు యోచించి మెలగటం అవసరం గదా!

★ **మీనం** విలాస వస్తువులు వ్యాపారానికి కావలసిన వస్తువులు సులభంగా సేకరించుకోగలరు చాల మందికి ప్రయాణం చెప్పదగిన సమయం వ్యర్థ ప్రయాణమయినా సాగింపక తప్పదు చాలకాలంగా రాని డబ్బు చేతికి అందటం ఆశ్చర్యం కలిగిస్తుంది గమనించ సున్నారు స్త్రీలకు కథా కాలక్షేపం విందు వినోదాలతో కాలక్షేపం

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సీరియల్

సర్ప యాగం



శీరభట్ల శేషారాణి

(గత సంచిక తరువాయి)

9

భైరవస్వామి దగ్గర ఎలాంటి మంత్రాలూ లేవని అతడు కేవలం బూటకపు మనిషేనని నాగరాజుకూ వీర్రాజుకూ గురవయ్యకూ ముందే తెలుసు తాము చెప్పినట్లు మంత్రగాడుగా నటిస్తే కొంత డబ్బిస్తామని భైరవస్వామితో వాళ్ళు ముందే ఒప్పందం చేసుకుని తీసుకొచ్చారు

విరూపాక్షమ్మకు నోటిమాట తెప్పించే కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల పాలకొండ నాగరాజుకు రెండు ప్రయోజనాలున్నాయి ఆ కార్యక్రమం కోసం యిరవై రూపాయల చొప్పున ప్రతి యింటి నుండి వసూలు చేశారు కనుక ఆ డబ్బును దిగమింగడానికి నాగరాజుకు అవకాశ ముంటుంది

అంతేగాక ఆడవాళ్ళ మానాల్ని చెరిచే వాడిగా ఆ వూళ్ళో నాగరాజుకు గొప్ప చెడ్డ పేరుంది ఊళ్ళో చాలా మందికి తనపట్ల వ్యతిరేక బావముంది కనుక వచ్చే ఎన్నికల్లో తను మద్దతు యిచ్చే వ్యక్తికి వాళ్ళంతా ఓట్లు వెయ్యక పోవచ్చు అప్పుడు రాజకీయంగా అతడి పలుకుబడి కొంత దెబ్బ తినవచ్చు

అందుకని ఎన్నికల ముందే తను వూళ్ళో కొంత మంచి పేరు సంపాదించుకోవాలను కున్నాడు నాగరాజు అలా మంచిపేరు సంపాదించుకోవాలంటే వూళ్ళో అందరికి ఉపయోగపడేలా ఎదైనా ఓ కార్యక్రమం చెయ్యాలి కాబట్టే యిప్పుడు విరూపాక్షమ్మకు నోటి మాటలు తెప్పించే కార్యక్రమానికి పూనుకున్నాడు నాగరాజు

దేవుళ్ళ పేరు చెప్పి అమాయక జనాలను దోచుకునే వాళ్ళలో పాలకొండ నాగరాజు అగ్రగణ్యుడు గతంలో ఓసారి రాములు గుడిని బాగు చెయ్యించాలని ప్రతి ఇంటికి చందాలు వేస వసూలు చేసిన డబ్బు సిమెంట్ బస్తాలుగా రూపాంతరం చెంది బస్తీలోని అతడి కొత్త యింట్లో యిరుక్కు పోయిందని చాలా మందికి తెలియదు

గంగమ్మ జాతరను జరిపించాలని ఓసారి ఆ వూళ్ళో వసూలు చేసిన నాలుగు వేల రూపాయలు నాగరాజు గారి ఉంపుడు గత్తె మెడలో నెక్లెస్‌గా మారిపోయిందనే విషయం కూడా ఆ వూళ్ళోని అమాయక జనాలకు బొత్తిగా తెలియదు

ఓవేళ తెలిసినా ఈ అన్యాయం ఏమిటని నాగరాజును ప్రశ్నించే ధైర్యం ఆ వూళ్ళో ఎవ్వరికి లేదు అలా అడిగిన ఒకరిద్దరు జైలో కాని కెళ్ళి పోయారు తను ఆడవాళ్ళ మానాల్ని చెరిపినా యిదేం అన్యాయం? అని నాగరాజును నిలదీసి అడగలేని వాళ్ళు యిక నాగరాజు దోపిడిని గురించి ప్రశ్నింప గలరా?

* * * * *

సాయంత్రం నాలుగు గంటలు దాటుతోంది వెంకట్రాముడు తన పాకలో ఒంటరిగా పడుకుని వున్నాడు గౌరి రెండ్రోజుల క్రితం పుట్టింటి కెళ్ళింది పక్కనున్న నర్సయ్య పాక కూడా ఖాళీగా వుంది గోవిందుడు బర్రెల్ని మేపడానికి వెళ్ళిపోయాడు కన్నమ్మ కూలికి వెళ్ళింది నర్సయ్య మల్లక్కలు ఎలుకల కోసం వెళ్లారు

ఒంటరిగా వున్న వెంకట్రాముడికి ఏమీ తోచడం లేదు గౌరి పుట్టింటి కెళ్ళినప్పటి నుండి అతనికి కాలం గడవడం కష్టమై పోయింది గౌరిని వదలిపెట్టి వుండడం అతని కదే మొదటిసారి అందుకే అతనికి పిచ్చి పట్టినట్టుగా వుంది పాకలోంచి వెలుపలికి వచ్చి బీడి వెలిగించు కున్నాడు వెంకట్రాముడు

విశాలమైన ఆ మామిడి తోటలో నిశ్శబ్దం రాజ్య మేలుతోంది గాలి స్తంబించి పోవడం చేత ఆ తోటలోని చెట్లన్నీ నిశ్చలంగా ద్యానంలో నిమగ్నమయిన ఋషుల్లా వున్నాయి వెంకట్రాముడి పాకకు ఎదురుగా వున్న మామిడిచెట్టు కింద చేరి నాలుగైదు కోళ్ళు మట్టి చిదురుతూ పురుగుల్ని తింటున్నాయి

కోళ్ళు పురుగుల్ని పెంటనూ తింటుంటాయి చిలుకలు పళ్ళను కొరికి తింటాయి గద్దలు కోడి ఎల్లల్ని తన్నుకు పోయి తింటాయి రాబందులు పీనుగుల్ని తింటాయి ఇవన్నీ పక్షి జాతికి సంబందించిన ప్రాణులే గదా అయితే యీ రకరకాల ఆహార మేమిటి?– అని వెంకట్రాముడికి హఠాత్తుగా ఓ పెద్ద సందేహం వచ్చింది

మానవజాత లాగే యీ పక్షి జాతి కూడా యింతేనేమో నాగరాజు నెయ్యీ పెరుగు కూడా తింటున్నాడు కానీ తను మాత్రం ఉత్తపిండి సంగటి ఉడుతలు ఎలుకల్ని తింటున్నాడు ఈ మాత్రం తిండి కూడా దొరకని వాళ్ళెంద రున్నారో! మనుషుల్లో యిట్లాంటి తేడాలు లేకుంటే ఎంత బాగుండును– వెంకట్రాముడి బుర్రలో యిలాంటి ఆలోచనలు మెదిలాయి

అతడి ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ నిశ్శబ్దం అలుముకున్న ఆ మామిడి తోటలో ఎవరో గట్టిగ మాట్లాడు కుంటున్నట్టు శబ్దం విన్పించింది

జరిగిన కథ --7 దేవరకొండ గ్రామంలో ఉన్న యానాది కుటుంబాలు రెండు ఒకటి వెంకట్రాముడిది రెండు నర్సయ్యది వెంకట్రాముడు జాతరకి వెళ్ళి గౌరిని బార్యగా వెంటపెట్టుకుని వస్తాడు గోవిందుడి నాగినిల పెళ్ళి జరిగిపోయింది పాము కాటు తిన్న బార్యకు సపర్యలు చేస్తున్న వెంకట్రాముడికి ఊళ్లోని పెద్దల నుంచి వెంటనే బార్యతో కూడ బయలుదేరి రమ్మని కబురు వచ్చింది పెద్దల సమక్షంలో తన బార్య మొదటి మొగుడు గౌరికి ఇచ్చిన ఓలి బట్టల ఖర్చు మిగిలిన అన్ని ఖర్చులు కలిపి నూట పాతిక రూపాయలు తిరిగి అతనికివ్వటానికి ఒప్పుకుని ఇంటికి వచ్చి డబ్బు తీసుకుని తిరిగి ఊళ్లోకి వెళ్తాడు వెంకట్రాముడు ఆ ఊరి దేవత విరూపాక్షమ్మకు మళ్ళీ నోరు తెప్పించాలని మంత్రగాడైన భైరవస్వామిని పిలిపిస్తారు ఆ ఊరి పెద్దలు భైరవస్వామి కొన్ని విద్యలు చేసి చూపించాడు తనకేదో గొప్ప శక్తి ఉందని అందర్ని నమ్మించడానికే భైరవస్వామి ఆ విద్యలు చేశాడని వెంకట్రాముడి అనుమానం



వెంకట్రాముడికి ఎండు కట్టెల కోసం తోటలోకి ఎవరైనా వచ్చారేమో అని మనసులో అనుకుంటూ అక్కడి నుండి మెల్లగా ముందుకి కదిలాడు వెంకట్రాముడు

ఆ మామిడి తోటలో లోతైన ఓ బావి వుంది దానిని దిగుడు బావి అని పిలుస్తారు ఆ బావిలో నీళ్ళు పూర్తిగా లేవు బావి అడుగున వెడల్పయిన రాతి బండ వుంది ఆ బావికి ఎడం వేపు సన్నని కాలిబాట వుంది ఆ కాలిబాటకు ఎడం వేపు దట్టంగా నాగజెముడు ముళ్ళ పొద లున్నాయి

ఆ ముళ్ళ పొదలకూ బావికీ మధ్యన గల ఆ సన్నని దారి చాలా యిరుగ్గా వుంటుంది అక్కడ నడిచేటప్పుడు చాలా జాగ్రత్తగా నడవవలసి వుంటుంది

ఆ దిగుడు బావి గట్టు మీద తూర్పు దిశగా ఒక పెద్ద నేరేడు చెట్టుంది ఆ చెట్టు నీడలో యిద్దరు మనుషులు నిలబడి మాట్లాడు కుంటున్నారు మామిడి చెట్ల మధ్య నడుస్తూ ఆ బావి దగ్గరకు వచ్చిన వెంకట్రాముడికి నేరేడు చెట్టు కింద నిలబడి మాట్లాడు కుంటున్న పాలకొండ నాగరాజు వీర్రాజులు కన్పించారు

నాగరాజును చూడగానే గబుక్కున తన చేతిలోని బీడి ముక్కను అవతల పారేసి నోట్లోని పొగనంతా గాల్లోకి వదిలేసి తన నియోజక వర్గంలోకి పర్యటన కోసం వారాత్తుగా వచ్చిన ముఖ్యమంత్రి వద్దకు పరుగు తీసే ఎమ్మెల్లేలా వెంకట్రాముడు గబగబా నాగరాజు వద్ద కొచ్చి వినయంగా నిలబడ్డాడు

యేంవిరా యంకట్రాంవా! మామిడి తోట్లోనే వుంటున్నావా లేకపోతే వూళ్ళు తిరగతా వుండావా? తోపు సుట్టూ కల్ల సరిగ్గా లేదు బారకో దొ వుండాది ముండ్ల కంపలు గొట్టి కల్లెయ్యకుండ యిన్నాళ్ళుగా నువ్వేం దొరొత్తనం సేస్తా వున్నెట్టు? - అదికారం ఉట్టిపడే కంఠంతో ప్రశ్నించాడు నాగరాజు

ముండ్ల కంపలు గొట్టి కల్లేద్దాం అనుకుంటే కంప కట్టి లేదు సాంవి రొండు మూడు దినాల్లో తోపుసుట్టూ దోవలు లేకుండా కంపలు గొట్టి కల్లేసేస్తాను - అన్నాడు వెంకట్రాముడు

యంకట్రాంవునికి తీరిక ఉండదు యీ మధ్య జంగాలపల్లి జాతర్లో వొక ఎల్లను తొడుకొచ్చి యింట్లో పెట్టుకున్నాడు కొత్త ఆవకాయ కొత్త పెండ్లాం శానా రుచి అన్నారు పెద్దోళ్ళు పెండ్లాం మోజులో పడినోడికి తోపు సుట్టూ కల్ల సంగతి యట్ల గురుతుంటాది' - అన్నాడు వీర్రాజు

నువ్వు నోర్మూయ్- అన్నట్టుగా వీర్రాజు వేపు చూశాడు వెంకట్రాముడు

నర్సయ్య వాళ్ళు గుడిసెలో వుండారా లేరా? - ప్రశ్నించాడు పాలకొండ

సర్పయాగం

నాగరాజు

లేరు సామి యెలికల్ని పట్టుకో నొచ్చేదానికి వూదరకుండెత్తుకొని యాడికో పోయినట్టుండారు

రెండు క్షణాలు మౌనంగా దొర్లాయి

యంకట్రామా! రేపు నీతో కొంచెం పనుంది అది సెప్పి పోదామనే మేము యీ తోపులో కొచ్చింది – అన్నాడు నాగరాజు వెంకట్రాముడి వేపు చూస్తూ

అదేంది సామి ఆ మాటంటారు? నేను తమరి కాళ్ళ దెగ్గిర పడుండేటోన్ని తమరు కాల్తో సెయ్యమని సెప్పిన పనిని సేత్తో సేసేటోన్ని నాతో పని పడ్తే తమరింత దూరం రావాల్నా? నాకు కబురు సేసుంటే నేనే వొచ్చేటోన్ని గదా? – అన్నాడు వెంకట్రాముడు

నాకు తెల్సురా! నీమీద నాకంత నమ్మకముంది నువ్వెవురు? సీతారాముడి కొడుకువి పులి కడుపులో మేక పుట్టదు నాకు తెల్సు సీతారాముడంటే యట్టాంటోడు? యానాది జాతిలో అట్టాంటి మంచోడింక పుట్టడు

సీతారాముడంటే నాకు సరిగ్గా తెలవదనుకోండి అప్పట్లో తమరు అడివిలోకి తుపాకి తీస్కొని యాటకు పొయ్యేవారంట సీతారాము డెప్పుడూ అడివిలో తమరితో పాటే తమరికి అండగా వుండేవోడంట గదా – అన్నాడు వీర్రాజు

అవున్రా! సీతారాముడు గానీ నా పక్కనుంటే పెద్దపులొచ్చినా నేను బయపడేటోన్ని గాదు జంతువుల్ని అడివిలో యాటాడడంలో సీతారాముడు నాకు కుడి బుజం వోడు నన్నిడ్సిపెట్టి అడివిలో చ్చనం వుండేవోడు కాదు వొడెప్పుడయితే సచ్చిపోయినాడో ఆ పొద్దే యాట మీద నాకు యిరక్తి పుట్టిసి అనిపించింది అంతే నేను ఆ పొద్దు తుపాకిని యిసిరి పారేసినా యింత వొరుకు దాన్ని ముట్ట లేదు సీతారాముడు సచ్చిపోయినాక నాకు సెయ్యి యిరిగి పోయినట్టయింది – అన్నాడు నాగరాజు తెగబాధ పడిపోతున్నట్టు

ఎప్పుడో చనిపోయిన తన తండ్రిని ప్రస్తుతం అదేపనిగా నాగరాజు ఎందుకు పొగుడు తున్నాడో వెంకట్రాముడికి బొత్తిగా అర్థం కావడం లేదు అసలు ఎ పని మీద నాగరాజు యిప్పుడు తన దగ్గరకు వచ్చాడో ఆ పని గురించి చెప్పక పోవడంతో ఎదో డొంక తిరుగుడుగా ఆయన మాట్లాడు తున్నట్టు అర్థమైంది వెంకట్రాముడికి

నాతో యెందో పనిబడి వొచ్చినారని సెప్తిరి గద సామి ఆ పనేందో సెప్పండి యిప్పుడే సేసేస్తాను – అన్నాడు వెంక ట్రాముడు అసలు విషయం తెలుసుకోడానికి

శానా కష్టమైన పనేమీ కాదనుకో సెప్తే నువ్వు కాదనుకుండా సేస్తావని గూడా మాకు తెల్సు – వీర్రాజు అన్నాడు అప్పుడే వెంకట్రాముడి అభిప్రాయాన్ని గ్రహించేసిన వాడిలా

యేమీ లేదురా యంకట్రామా! రేపు నువ్వు రేపు ఉదయం వెంకట్రాముడు చెయ్యవలసిన పనిని గురించి వివరంగా చెప్పాడు పాలకొండ నాగరాజు

ఆయన చెప్పింది వినగానే వెంకట్రాముడు నిర్ఘాంత పోయాడు భైరవస్వామి ఎంత బూటకపు మనిషో ఆ క్షణంలో బాగా అర్థమై పోయింది వెంకట్రాముడికి

దేవరకొండ పొలిమేరలోని విరూపాక్షమ్మ గుడిలో భైరవస్వామి రేపు ఉదయం పూజలు ప్రారంభిస్తాడు అలా పూజలు చేస్తుండగా కొంత మంది మగవాళ్ళు బావిలో చన్నీటి స్నానాలు చేసి తడి గుడ్డలలో గుడి ముందు నిలబడవలసి వుంటుంది

అలా నిలబడబోయే మగవాళ్ళ వరుసలో వెంకట్రాముడు కూడా నిలబడాలి తర్వాత కొంత సేపటికి భైరవస్వామి గట్టిగా మంత్రాలు చదువుతూ విరూపాక్షమ్మను రప్పించి మనిషిపైకి పూనకం కావించేవాడిలా అభినయిస్తాడు

సరిగ్గా ఆ సమయంలోనే

తనకు విరూపాక్షమ్మ పూనినట్టుగా నటిస్తూ వెంకట్రాముడు అదేపనిగా ఊగిపోవాలి తను విరూపాక్షమ్మనని యిన్నాళ్ళూ తనకు నోరు కట్టియ్యబడి వుండేదని యిప్పుడు భైరవస్వామి ఎంతో కష్టపడి తన నోటి కట్టును పీకించి తనకు మాటలు తెప్పించాడని అందరికీ విన్పించేలా వెంకట్రాముడు చెప్పాలి

నాగరాజు పరమభక్తుడని అతడు ప్రయత్నించడం వల్లే తనకు నోటి మాటలు వచ్చాయని అందుకనే వూళ్ళో వాళ్ళంతా నాగరాజుకు గౌరవమిచ్చి ఆయన చెప్పినట్లే అందరూ వినాలని కూడా రేపు వెంకట్రాముడు ఊగిపోతూ చెప్పవలసి వుంటుంది

దేవరకొండ గ్రామంలోని రైతుల కందరికీ వెంకట్రాముడిపై సదభిప్రాయ ముంది కనుక విరూపాక్షమ్మ తనపై పూనినట్టు అతడు గానీ నటిస్తే అది నటన కాదని నిజమేనని వాళ్ళు విశ్వసిస్తారు అందుకే రేపు గుడి ముందు నటించవలసిన బాధ్యతను వెంకట్రాముడికి అప్పగించాడు నాగరాజు

యేమిరా బెల్లం గొట్టిన రాయి మాదిరిగా అట్నే నిలబడి పోతివి? దీని గురించి నువ్వేమీ ఆలోసించకు రేపు ఆ గుడికాడ మేము సెప్పినట్టు సెయ్యి – నాగరాజు అన్నాడు

యిదేంది సామి! నన్ను యిట్టాంటి పని సెయ్యమంటుండారు? నాకు బొదులు యీ పని రైతు లెవురన్నా సేస్తే బాగుంటాది గదా – మెల్లగా అన్నాడు వెంకట్రాముడు

– బాగానే వుంటాది అయితే మనూళ్ళోని అందరికీ నువ్వు నమ్మకస్తుడివి కనుక నువ్వుగానీ వూగినట్టయితే యెవురికీ అనుమానం రాదు – అన్నాడు వీర్రాజు

వెంకట్రాముడు రెండు క్షణాలు ఆలోచించాడు ఊళ్ళో వాళ్ళందరికీ నాగరాజు చేస్తున్న ఆ నమ్మక ద్రోహంలో పాలుపంచుకోడానికి అతనికి మనస్కరించ లేదు

నా వల్ల కాదు సామి

వెంకట్రాముడు ఆ మాట అనగానే తలెత్తి అతడి వేపు చటుక్కున చూశాడు నాగరాజు

నీవల్ల గాకుండా పొయ్యేందుకు యిదేం బెమ్మయిద్ది (బ్రహ్మ విద్య) కాదు – నాగరాజు అన్నాడు

నే నిట్టాంటి యెదవ పన్జెయ్యను

నీ యమ్మను అంటూ నాగరాజు వెంటనే ఉరిమి చూస్తూ అరిచాడు

వొరేయ్ యానాదోడా! యిది యదవపని అవునో కాదో నిన్నడిగి తెల్సుకుని పోయేదానిగ్గాదు మేము వొచ్చింది యేది యదవ పని? యేది మంచి పని? అని తేల్చేదానికి నువ్వు అడక్కతినే యానాదోడివే తప్ప అయ్‌కోరుట్లో వొకిలువి కాదు మరియాదగా అయ్యగారు సెప్పినట్టు సెయ్యి – అన్నాడు వీర్రాజు

యిరపచ్చమ్మ నాకు పూనకనే పూనినట్టు తప్పుడు మాటలు యట్ట

ట్వైలైట్ జోన్

చీకట్లోని విద్యుత్
ఉదయాన్ని ఉజ్వలంచేసే సూర్యరశ్మి
ఏమిటి తేడా అని చూస్తుంటే
రాత్రి పొద్దుల భ్రమల నిలయం
పొడిచే కిరణం రహస్యభేదం!
చీకటి వెలుగుల సంగమ సమయంలో
సంధ్యానుభూతి నిముడ్చుకునే సాదృశ్యత
జీవితం తరచుగా
చేరుతూవుండే ట్వైలైట్ జోన్!

–నిఖిల్

సెప్పుదు? – వెంకట్రాము డన్నాడు

వొరి వొరి వొరి   అప్పళంగా అరిచ్చెంద్రుడు మాదిరిగా మాట్లాడ్తా వుండావు గదరా అంత సొక్కమైనోడివా నువ్వు? అరిచ్చెంద్రుడు మాట మార్సని సంగతి నిజవే అయితే ఆయన పెండ్లాన్ని కూడా మార్సలేదు – వెంకట్రాముడు బార్యను మార్చిన విషయాన్ని ఎత్తి పొడుస్తూ వ్యంగ్యంగా అన్నాడు వీర్రాజు

తవరు యింకేపని సెప్పినా సేస్తాసావి కానీ యిది మాత్రం నా వల్లగాదు తవరు నన్ను మన్నించాల – అన్నాడు వెంకట్రాముడు నాగరాజు వేపు చూస్తూ

నిన్ను మన్నించడం కాదురా యానాదోడా! మక్కెలిరగ తన్నాల వొరేయ్! ఒక కూతు రని వరి అన్నం పెడితే   అది మిద్దెక్కి మిండగాళ్ళను ఎల్సిందంట అట్టుండాది నీ యవారం దయతల్సి యానాదోడివని అయ్యగారు నీకు నీడయిస్తే   ఆయన మాటనే నువ్వు జవసెయ్యటం లేదు యిది నీ తప్పుగాదు నీ జాతే యింత – వీర్రాజన్నాడు

వీర్రాజు మాటలకు వెంకట్రాముడి మనసు కుతకుత లాడిపోతోంది అయినా పక్కనే నాగరాజు ఉండడం చేత వెంకట్రాముడు ఏమి అనలేక పోతున్నాడు పైగా ఈ వీర్రాజు నాగరాజు తొత్తని అతడికి బాగా తెలుసు

తను అరటికాయలు కోసి సితకిస్తుంటే   చూసిన వెంకట్రాముడు అవాళ మాట్లాడిన మాటల్ని యింతవరకు వీర్రాజు మరిచి పోలేదు వెంకట్రాముడిని మళ్ళీ దెబ్బకొట్టే అవకాశం కోసమే వీర్రాజు ఎదురు చూస్తున్నాడు

మీరెన్నైనా అనండి నేను మాత్రం యిట్టాంటి పాడు పని సేసేదాని కొప్పుకోను యిట్టాంటి తప్పుడు పనిసేసి ఊళ్ళో వాళ్ళందర్ని మోసం సేయలేను

వెంకట్రాముడి నోట్లోంచి ఆ మాట పూర్తిగా వెలువడక ముందే   నీ యమ్మను దొమ్మరోడు   అంటూ ఆగ్రహంతో ఎగిరి వెంకట్రాముడిని బలంగా ఓ తన్ను తన్నాడు నాగరాజు

ఆ కాలి తన్నుకు వెంకట్రాముడు దూరంగా విసురుకుపోయి పడ్డాడు అతడు మరో రెండడుగులు పడమటివేపు గానీ పడివుంటే   సరిగ్గా వెంకట్రాముడు దిగుడుబావిలో పడిపోయేవాడు అదే జరిగివుంటే   ఆ బావిలో అడుగు బాగాన వున్న ఆ బండపైపడి తల పగిలి వెంకట్రాముడు అక్కడికక్కడే చచ్చేవాడు

జీవితంలో మనిషిచేత దెబ్బతినడం అనేది వెంకట్రాముడికి అదే మొదటిసారి బోర్లా పడిపోయిన అతడు చివుక్కున తలెత్తి నాగరాజు వేపు సూటిగా చూశాడు నాగరాజులోని అహం మీద వెంకట్రాముడి నిరసన చూపు చురకత్తిలా గుచ్చుకుంది నాగరాజు వెంటనే రెచ్చిపోయాడు

యేందిరా పొడిసే గొడ్డు మాదిరిగా అట్ట వుద్రించుకుని సూస్తా వుండావు? నీ సూపులకు యెవుడ్రా బయపడేది? యెన్ని సూదుల్లైతే వొక గెడ్డపారయ్యేది? తిండికి గతిలేని తక్కువజాతి నా కొడకా! నా మాట కాదనే దానికి నీకెన్ని గుండికాయల్రా?   అంటూ ఆగ్రహంతో వూగిపోయాడు నాగరాజు

తవరి మామిడితోపులో నేను కాపరం వుంటే మాత్రం   తవరు సెప్పిన పనంతా నేనెందుకు సెయ్యాల? నన్ను యీ మాదిరిగా కొట్టే అక్కు తవరికి యాన్నుంచి వొచ్చిందంట? వెంకట్రాముడు అలా ప్రశ్నించడంతో పాలకొండ నాగరాజు గారి కనుబొమలు ఒక్కసారిగా ముడివడ్డాయి

అందుకు కారణం   తన మాటే శాసనంగా అమలుపరచబడే ఆ దేవరకొండ గ్రామంలో యింతవరకు నాగరాజు చేత ప్రశ్నింపబడిన వాళ్ళేగాని నాగరాజును ప్రశ్నించిన వాళ్ళెవరూ లేరు కానీ   యిన్నాళ్ళకో గిరిజనుడు తనను అలా ప్రశ్నించడంతో నాగరాజుకు ఆశ్చర్యంతో పాటు ఆగ్రహం కూడా కలిగింది

వెంకట్రాముడి గొంతులో స్వల్పమయిన ప్రతిఘటన ధ్వనించడం కూడా నాగరాజు గమనించకపోలేదు ఆ క్షణంలో   ఆ వూరి ప్రజల బానిస స్వబావంపై బలమైన పునాదులతో నిర్మించుకున్న తన అధికారపు కోట గోడలు ఎక్కడో కంపించినట్లుగా అన్పించింది పాలకొండ నాగరాజుకు

ఇన్నేళ్ళకు   ఇన్నాళ్ళకు
ఒక యానాదివాడు ...
తన దయా దాక్షిణ్యాలపై   తన తోటలో పాక వేసుకుని బ్రతికేవాడు ప్రతిమటించే దోరణిలో తన్నుప్రశ్నించడమా' జూలు విదిలించుకున్న సింహంలా   ముందుకు నడిచి వెంకట్రాముడి జుట్టును చేత్తో గట్టిగా పట్టుకున్నాడు నాగరాజు

యానాది నా కొడకా! యేందిరా నువ్వు కూసింది? నిన్ను కొట్టే అక్కు నాకు యాన్నుంచి వొచ్చిందంటావు? నా కాళ్ళ దగ్గర ఎంగిలి కూడు తింటా బతికే కుక్కల్రా మీరు మమ్మల్ని నరికి పోగులు బెట్టే అక్కు కూడా నాకుండాదిరా వొరేయ్! సిన్నంతరం పెద్దంతరం లేకండా   కండ్లల్లో కనికిడేసి కొవ్వు బట్టి నన్నే కొచ్చిన్ను అడగతావ్రా జాతి తక్కువ నా కొడుకా? నిన్నింతటితో యిడ్సిపెడితే యింగా తిరుగుతుంటావు నీయట్టాంటోళ్ళను మొలకతోటే తుంచి పారెయ్యాల్రా   అంటూ మళ్ళీ వెంకట్రాముడిని ఎడం కాలో బలంగా తన్నాడు పాలకొండ నాగరాజు

వెంకట్రాముడు వెల్లకిలా పడిపోయాడు అతడిని పొర్లించి పొర్లించి తన్నసాగాడు నాగరాజు అది చూస్తుంటే తన నెత్తి మీద పూలవర్షం కురిసినంత ఆనందంగా వుంది వీర్రాజుకు ఆ పక్కనే నేలపై పడివున్న ఓ కర్రను తీసి నాగరాజు చేతికి అందించి   అతడిని మరి పురికొల్పాడు వీర్రాజు

ఆ కర్రంతో బర్రెను బాదినట్లు నాగరాజు వెంకట్రాముడిని చావబాదాడు ఆ

సర్పయాగం

కర్ర విరిగిపోయింది నాగరాజు అప్పటికే అలసిపోయాడు

యిరపచ్చమ్మ పూనకం సంగతి బయటపెట్టి వూళ్లో అందరికీగాని సెప్పనావా నీ పేగులు తీసేస్తాను నా కొడకా గురుతు పెట్టుకో అంటూ అక్కడి నుండి రొప్పుతూ నాగరాజు వూళ్లోకి నడిచాడు దేవత పూనినట్లు రేపు నటించవలసిన బాధ్యతను కుమ్మరి రామయ్యకు అప్పగించాలని వాళ్లు నిర్ణయించుకున్నారు

10

తన పాక ముందున్న మామిడి చెట్టు కింద మొదలు నరకబడిన మానులా కూలబడివున్నాడు వెంకట్రాముడు నాగరాజు పైశాచిక స్వభావానికి అతడి శరీరమంతా హూనమైపోయింది ఒళ్లంతా బరిసె పోట్లు దిగబడినట్లుగా బాధగా వుందతనికి ఈతచాపపై పడుకుని ఆలోచిస్తున్నాడు వెంకట్రాముడు

తను చేసిన తప్పేమిటి? నాగరాజు తనను యిలా చావ బాదడానికి కారణం అయన చెప్పిన పనిని చేయడానికి తను తిరస్కరించడం కాదు నన్ను కొట్టేందుకు నీకేం హక్కుంది? అని ప్రశ్నించడమే అవును ఆయనగారిని తనెందుకు ప్రశ్నించరాదు? అలా ప్రశ్నించడం తప్పెలా అవుతుంది?

అసలు తనలాంటి వాళ్లు నాగరాజులాంటి భూస్వాముల ముందు ఎప్పుడూ తలొంచుకుని బ్రతకవలసిందేనా? తల ఎత్తుకుని బ్రతికే అవకాశమే లేదా? వీళ్లు తనలాంటి వాళ్లనెందుకు యిలా నీచంగా చూస్తున్నారు? అసలు యింట్లోంచి బయటకు వచ్చి నాగరాజు తనలాగా ఒక్క రోజు కష్టపడి పట్టెడు మెతుకుల్ని పొట్టకు సంపాదించుకోగలడా?

అతడు తననలా చావగొడుతుంటే తను అతడిపై ఎందుకని తిరగబడలేదు?

ఏ నిస్సహాయత శక్తివంతమైన తన చేతులకు సంకెళ్లు వేయగలిగింది?

నిజంగానే తనే ఎదురు తిరిగివుంటే ఆ నాగరాజు ఒక్క దెబ్బతో చచ్చేవాడు కాదా?

తనలాంటి బలవంతుడిని ఒక బలహీనుడు బాదుతుంటే తనెందుకు మౌనంగా వున్నట్టు?

అసలు యింతవరకు అక్కడ జరిగిన ఘర్షణ తనకూ అతనికీ మధ్య జరిగినదేనా?

కాదు పేదరికానికీ ఐశ్వర్యానికీ నడుమ జరిగిన ఘర్షణ అది

నాగరాజు శారీరకంగా బలహీనుడైనా అతడి అసలైన బలం ఐశ్వర్యం

శారీరకంగా తను బలవంతుడైనా ఆ ఐశ్వర్యపు బలం తనకు లేదు

తనకూ అతనికీ మధ్య ఈ రకమైన అడ్డుగోడలే లేకుండా వుంటే అతడు తనను కొట్టగలిగేవాడా?

అతనికున్న ఐశ్వర్యం అతడి బలం తనకున్న పేదరికం తన దౌర్బల్యం

అందుకే యిందాకా యిక్కడ ఐశ్వర్యం పేదరికాన్ని చావుదెబ్బ కొట్టింది

అసలు ఈ పేదరికం కొందరికి ఐశ్వర్యం కొందరికి యిలా ఎందుకుండాలి?

ఉన్నవాడు లేనివాడు అనే తేడాలు ఎందుకు? అందరూ మనుషులే గదా

అందరూ మనుషులే అయినప్పుడు మరి మనుషులంతా ఎందుకు సమానంగా వుండరు?

ఈ తేడాలన్నీ అంతరించిపోయి అందరూ సమానంగా వుంటే ఎంత బాగుంటుంది'

ఇవన్నీ మామిడి చెట్టు కింద పడుకుని వున్న వెంకట్రాముడి బుర్రలో రేఖా మాత్రంగా అస్పష్టంగా చెలరేగిన ఆలోచనల పరంపరలు

ఆ మామిడితోటలో చెట్ల మధ్య మెల్లగా వస్తున్న నర్సయ్య చెట్టు కింద పడుకుని వున్న వెంకట్రాముడిని చూసి చటుక్కున ఆగిపోయాడు

వొరేయ్ యింకట్రావా!

ఆ ఎలుపుతో ఉలిక్కిపడి తలెత్తి చుట్టూ కలయ చూశాడు వెంకట్రాముడు

సందేళకాడ పొడుకోనుండావేందిరా? జొరం యేఁవన్నా వొచ్చిందా అంటూ వెంకట్రాముడి శరీరాన్ని తాకబోయిన నర్సయ్య చటుక్కున ఆగిపోయాడు

అందుకు కారణం వెంకట్రాముడి శరీరం మీద దెబ్బలు కన్పించడమే

వొరేయ్ యింకట్రావా! యేందిరా యిది? నీ వొంటి మీద ఈ దెబ్బలేందిరా? వొళ్లంతా వాతలు గదుఁవులూ కట్టుండాది నెత్తు రు గూడా కమ్మింది గదరా అంటూ చాలా ఆందోళన పడిపోయాడు నర్సయ్య

వెంకట్రాముడు మౌనం వహించాడు

వొరేయ్ యంకట్రాఁవా! యేఁవైందిరా నీకు? సెప్పరా అంటూ మళ్లీ అడిగాడు నర్సయ్య

యేం జెప్పేది పెద్దయ్యా! ఈ లోకంలో మనలాంటోళ్ల బతకంతా యింతే అన్నాడు వెంకట్రాముడు

యేం జరిగిందో సెప్పరా

అట్ల కుచ్చో యిలావరిగా సెప్తాను అని వెంకట్రాముడనగానే నర్సయ్య అతడి పక్కనే చతికిలబడ్డాడు

నాగరాజు వీర్రాజు తన దగ్గరకురావడం విరూపాక్షమ్మ పూనినట్టు రేపు నటించవలసిందిగా వాళ్ళు తనను అడగడం అందుకు తను ఒప్పుకోకపోవడం ఫలితంగా తనను కొట్టడం మొదలైన విషయాలన్నీ నర్సయ్యకు చెప్పాడు వెంకట్రాముడు

ఆ నాగరాజు మనుషుల నెత్తు రు తాగేటోడు వోడే కాదురా వోని జాతే అంత అవున్రా! ఆ సావకార్ల జాతే అంత థూ యిళ్లకెంత ఆస్తు లుంటే మాత్రం యెందుకురా? ఆవగింజంత నీతి లేనప్పుడు నర్సయ్య అన్నాడు

వెంకట్రాముడి ఒంటి మీదున్న దెబ్బలను చూసేసరికి నర్సయ్య కడుపు బగ్గున మండిపోయింది అతడు తన కొడుకు కాకపోయినప్పటికి నర్సయ్య అతడిని ఈ పరిస్థితిలో చూడగానే నర్సయ్య మనసు అతడి తండ్రి హృదయంలా తల్లడిల్లిపోయింది


వొరేయ్ యింకట్రావా! నాగరాజు గోడంటే యెవరనుకుంటివి? మనిసిని నిలువునా సంపేటోడురా మీ అయ్య యిరవై యేండ్లకు ముందు సచ్చిపోయినాడు నిజానికి మీ అయ్య సీతారాఁవుడు సచ్చిపోలేదురా యీ నాగరాజే కావాలని సంపించేసినాడు అంటూ యిరవై ఏళ్లనాటి రహస్యాని కక్కేశాడు నర్సయ్య

పెద్దయ్యా! యేంది నువ్వు సెప్పేది? మా అయ్యని మా అయ్యని యి నాగరాజు

అవున్రా యంకట్రావా! నేనీ గుట్టును యిరవై యేండ్లనుండి కడుపులో పెట్టుకోనుండా యెవరికీ సెప్పలేదు సివరికి మీ యమ్మగ్గూడా సెప్పలేదు యి పొద్దు ఆ గుట్టును నీ ముందు కక్కతా వుండా అయితే యీ సంగతిని నువ్వుకూడా మొనుసులోనే పెట్టుకోవాల నాగరాజుకు తెలిస్తే ముందు నా పేగులు తీసేస్తాడు

సరే పెద్దయ్యా! నేనెవరికీ సెప్పను నీకు ఆ బయఁవొద్దు అంటూ హామీ యిచ్చాడు వెంకట్రాముడు

యంకట్రాఁవా! నీకు యింగో సంగతి కూడా యిప్పుడే సెప్తా వుండా యెప్పటికీ మర్సిపోవద్దు వొక నాగుపామును సంపాలంటే వొక సీమవల్లా కాదు కొన్ని సీమలు యాకమైతే అప్పుడు పాము తన్నకలాడి సస్తాది యీ వూళ్లో



పాముంది కానీ సీమలు లేవు వొగిటి రెండు సీమలుంటే లాబంలేదు చెప్పడం ఆపాడు నర్సయ్య

నిజఁమే పెద్దయ్యా! యీ వూళ్లోని జనంకంటే సీమలు మేలు వాటిల్లో అయికమత్తెమన్నా వుంటాది

నాగుపాము మీదికి వొక సీమ యెగబడ్తే సీమే సస్తాది మీ అయ్యని నాగరాజు సంపించినాడని తెల్సినాక నువ్వు నాగరాజు మీద కంటు (పగ) పెట్టుకుని తొందరపాటుతో యెగబడినావంటే వోడు నిన్ను గూడా సంపించేస్తాడు అందుకని నువ్వు తొందరపడగూడదు గురుతు పెట్టుకో

సరే పెద్దయ్యా! నీ మాటలు నే కాదంటానా? యెప్పుడైనా కాదంటినా? నువ్వు సెప్పినట్టే యింటా

యిరవై యేండ్లకు ముందు అప్పుడు నువ్వు శానా సిన్నోడివి మీ అయ్య సీతారాఁవుడు అంటూ యిరవై ఏళ్ల క్రితం జరిగిన సీతారాముడి హత్య గురించి వెంకట్రాముడితో వివరంగా చెప్పడం మొదలెట్టాడు నర్సయ్య

(ఇంకా ఉంది)

ఇద్దరూ ఉద్యోగస్థులైతే!

ఇద్దరు ఉద్యోగస్థులైతే చాలా రాజాలున్నాయనుకుంటారు చాలా మంది కాని మా విషయంలో అన్నీ నష్టాలే కనిపిస్తున్నాయి వేళకు సరిగ్గా తిండి తినడం లేదు దాని వల్ల ఆరోగ్యం రోజు రోజుకీ క్షీణించి పోతోంది ఒక సరదా లేదు ఓ షికారు లేదు అసలు ఒక్కొక్కసారి నా భార్యను రెండు రోజుల వరకూ చూసే అవకాశం కూడా ఉండటంలేదు అన్నారు శ్రీ టి వి ఎస్ శాస్త్రి

శ్రీ శాస్త్రి విజయవాడ టెలిఫోన్స్‌లో ఆటో ఎక్స్చేంజ్ డివిజన్‌లో టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు ఆయన భార్య శ్రీమతి రమణి కూడా టెలిఫోన్స్‌లోనే ట్రంక్ ఎక్స్చేంజ్‌లో టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు

మేమిద్దరం మెకానికల్ షెడ్ లోనే ఉన్నాం మా జీవితాలు కూడా మెకానికల్‌గా సాగి పోతున్నాయి రొటీన్ వర్క్ రోజూ తెల్లారు జామున లేవడం ఆరుగంటల డ్యూటీకి పోవడం ఒక్కొక్కసారి మా ఇద్దరి డ్యూటీలు కుదరక ఒకరి నొకరం చూసుకోవడానికి కూడా తీరిక లేక పోవడం జరుగుతోంది అన్నారు శ్రీమతి రమణి!

అందుకనే మా ఆవిణ్ని ఉద్యోగం మానెయ్యమని తెగ పోరుతున్నాను ఆవిడ నా మాట వినడం లేదు ఈ ఆడవాళ్ళంతే నండి కొన్ని లగ్జరీస్‌కి అలవాటు పడతారు పైగా ఏదో పని చెయ్యటానికి అలవాటు పడటం వల్ల ఊరికే కూర్చోడానికి ఏమీ తోచదని గొడవ పెడుతోంది? –అన్న శాస్త్రి గారి మాటలకు శ్రీమతి శాస్త్రి అడ్డుతగులుతూ–

అక్కడే నండి మా ఇద్దరి మధ్య బేదాభిప్రాయాలు వచ్చేది ఈ రోజుల్లో భార్యా భర్తలు ఇద్దరూ సంపాదిస్తే కూడా చాలడం లేదు కష్టాలకు అలవాటు పడాలి గానీ ఉద్యోగం మానేస్తే ఏమొస్తుందో చెప్పండి? అన్నారు

ఇప్పుడు మాత్రం మా ఇద్దరి సంపాదనలో ఏమన్నా మిగులుతోందా? ఈ ఆడవాళ్ళకు కోరికలు ఎక్కువుంటాయి తిండి తినక పోయినా పరవాలేదు కాని బట్టలకు మేకప్ తెగ తగలేస్తారు చూడండి మా ఆవిడ ఎలా ఎండి పోతోందో ఈ గొడవలతో నేను మానసికంగా సుఖంగా ఉండలేక పోతున్నాను సంవత్సరం దాటింది మేమిద్దరం కలిసి సినిమా చూసి తృప్తిగా కోరిన వంటకాలతో భోజనం చేసి అన్నారు శ్రీ శాస్త్రి

మేము రేషన్ కార్డు తీసుకోలేదు కారణం పంచదారకాని బియ్యం కాని కార్డు మీద తెచ్చుకోడానికి మాకు తీరిక లేదు అసలు రేషన్ కార్డు ఇచ్చేవాళ్ళు ఎప్పుడు వచ్చినా మా ఇంటికి తాళం వేసి ఉంటుంది అలాగే గ్యాస్ కూడా ఇహ నిత్యావసర వస్తువులను బయట ఎక్కువ ధరకి కొనుక్కోక తప్పటం లేదు

భర్త ఉద్యోగానికి వెళ్ళి– భార్య ఇంటి పట్టున ఉంటే ఈ బాధలు ఉండవు పైగా అలిసి పోయి అనేక చికాకులతో ఇంటికి వచ్చిన భర్త కాస్త మనశ్శాంతిగా ఉండటానికి అవకాశం ఉంటుంది ఇద్దరమూ ఉద్యోగానికి వెళ్ళడంతో రకరకాల చికాకులు


అక్కడ ఆఫీసర్ల తిట్లకు విసుగొచ్చి ఇంటికి రాగానే రిలాక్స్ కావడానికి వీలు కూడా లేకుండా గడిపే ఈ జీవితానికి అర్థం లేకుండా పోతోంది ఈ గొడవలతో వేళకి తిండి తిప్పలు లేక పోవడంతో ఆరోగ్యం పాడై డాక్టరుకి మాత్రం వచ్చే దాన్లో ప్రతినెలా కొంత ఇచ్చుకుంటున్నాము అనే శాస్త్రి గారికి నాటకాలు వెయ్యడం హాబీ అది ఆయన శ్రీమతికి అంత ఇష్టం లేదు

నాకూ మా వారి బాధ అర్థమవుతూనే ఉంది అనుకోండి కాని ఆయనకు శెలవ రోజున అన్నా తృప్తిగా వండి పెడదామంటే నాకు శెలవు రోజు ఆయనకు డ్యూటీ ఉంటుంది అయనకు శెలవు రోజు వస్తే నాకు డ్యూటీ ఉంటోంది ఇద్దరం కలిసి ఒక రోజు శెలవు పెడదామనుకుంటే అసలు ఇద్దరు క్లరికల్ సైడు ఉద్యోగమైతే ఏది గంటలకెళ్ళి సాయంత్రం ఐదింటికి ఇంటికి రావచ్చు టెక్నికల్ సైడు కావడంతో రాత్రి డ్యూటీలు తెల్లవారు జామున డ్యూటీలు ఒక్కొక్క సారి స్టాఫ్ రాకపోతే అదనపై నాలుగు గంటలు డ్యూటీ చెయ్యాల్సి వస్తోంది నేను కూడా త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చి ఉద్యోగం మానడమో వేరే ఉద్యోగానికి వెళ్ళడమో చెయ్యాలను కుంటున్నాను అన్నారు శ్రీమతి రమణి

మాకు పిల్లలు లేక పోవడం వల్ల కొంత వరకూ నయం ఆ బంధుాటం కూడా ఉంటే ఇంకా ఇబ్బందులను ఎదుర్కో వలసి వచ్చేదేమో అయినా పిల్లా పీచూ లేకుండా ఎంతకాలం ఉంటాం చెప్పండి! మొదట్లో వద్దను కున్నాం ఇప్పుడు కావాలను కుంటున్నాము పిల్లలుంటే కాస్తన్నా మా బాధలను వారిని చూసి మరిచి పోతాము అంటున్నారు శాస్త్రి దంపతులు

–కృష్ణాజీ


జీవితం యాంత్రికంగా జరిగిపోతోంది!



శ్రీ శాస్త్రి, శ్రీమతి రమణి

సగటుమనిషి

ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్



సుబ్బారావుకి చిన్నప్పటినుంచి కూడా బస్సు ప్రయాణం అంటే చిరాకు ఈ మధ్య అది తారా స్థాయిని చేరుకుంది కానీ దేవుడు శపించినట్టు అతను తరచూ బస్సు ప్రయాణం చేయవలిసి వస్తోంది

సుబ్బారావు బాల్య స్నేహితుడిది పెళ్ళి శుభలేఖ వచ్చింది సుబ్బారావు రాకపోతే తన పెళ్ళి జరగదని కూడా అతని స్నేహితుడు బెదిరించాడు సుబ్బారావు వెళ్ళకపోతే అతను తప్పకుండా బాధపడతాడు వాళ్ళిద్దరూ ఒకే కంచంలో తిని ఒకే మంచంపైనిద్రపోక పోయినా అంతకంటే ఎక్కువగానే తిరిగారు చదువుకున్నారు తిట్టుకున్నారు పెళ్ళి జరిగే ఊరికి బస్సు తప్పించి వేరే సాధనంలేదు సుబ్బారావుకి టాక్సీలో వెళ్ళే తాహతులేదు

ఇక తప్పదనుకుని బస్సులో బయలుదేరాడు సుబ్బారావు పగటిపూట ప్రయాణమేమో మరి విసుగనిపించిందతనికి పెళ్ళి అర్ధరాత్రివేళ ఆ బస్సయితే అతను సాయంకాలానికి చేరుకోగలడు తరువాత బస్సయితే పెళ్ళికి అందుకోలేడు అతని అదృష్టం ఏమోగానీ ఆ రోజు మబ్బులువేసి చల్లనిగాలి వేస్తోంది లేకపోతే వేసవి ఎండకి నల్లిలా మాడి పోవలిసిందే బస్సు దిగుతూనే పెళ్ళివారింటికి వెళ్ళాడు సుబ్బారావు

రారా సుబ్బూ అంటూ సుబ్బారావుని కౌగలించుకున్నంత పని చేసాడు అతని స్నేహితుడు

నాకాబోయే శ్రీమతిని మామగారిని వెంటనే పరిచయం చెయ్యాలి నీకు రా! కమాన్! అన్నాడు అతను వెంటనే

సుబ్బారావు ఇబ్బందిగా ఫీలయ్యాడు ప్రయాణంచేసి వచ్చేడేమో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి స్నానంచేస్తేగాని లాభంలేదనిపించిందతనికి ఆమాటే అన్నాడు కానీ లాభంలేక పోయింది

ఇతను సుబ్బారావు అనీ నా బెస్ట్ ఫ్రెండ్ అండి అంటూ ఒక నలభయ్యైదు ఏభయ్ సంవత్సరాల వ్యక్తికి సుబ్బారావుని పరిచయం చేసాడు అతని స్నేహితుడు నమస్కార ప్రతి నమస్కారాలు కరచాలనం అయ్యాయి

ఈయన నాకాబోయే మామగారు గోవిందరావుగారని రైల్వేలో స్టేషన్ సూపరెంటుగా పని చేస్తున్నారు

సుబ్బారావుని ఒక సందేహం పీడించింది అదేమిటంటే రైల్వేలో పనిచేస్తూ రైల్వే లైనుకు అరవై యోజనాల దూరంలో పెళ్ళి చేస్తున్నారేమిటా అని అతని మనస్సులోని విషయాన్ని గ్రహించినట్లున్నాడా పెద్దమనిషి

ఇది మా నాన్నగారి ఊరండి ఇక్కడయితే ఇల్లు ఉంది అన్ని విధాలా సదుపాయంగా ఉంటుంది అందుకని పెళ్ళి ఇక్కడ చేస్తున్నాం అన్నాడు గోవిందరావు

ఆహా అన్నాడు సుబ్బారావు

తన కాబోయే శ్రీమతిని సుబ్బారావుకి పరిచయం చేసాడు పెళ్ళి కొడుకు

ఈవిడేరా నా కాబోయే శ్రీమతి పేరు నీరజ

సుబ్బారావు చేతులు జోడించి పైకెత్తే అంతలో హలో! అంది నీరజ

సుబ్బారావు గతుక్కుమని హలో అన్నాడు

మీరు చాలా అదృష్టవంతులండి ఎన్నో జన్మలలో చేసుకున్న నోములు పుణ్యం ఫలించి మావాడు మీకు దొరికాడు వీడిలాంటి మంచి వ్యక్తి ఉత్తమ సంస్కారంకల వ్యక్తి ఉన్నతాశయాలు కల వ్యక్తి ఈ రోజుల్లో దొరకడం కష్టం అన్నాడు సుబ్బారావు నీరజ నవ్వి ఊరుకుంది

పెళ్ళి బాగానే జరిగింది రాత్రి సరిగ్గా నిద్ర లేకపోవడంవలన మరునాడు భోజనాల తరువాత ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయాడు సుబ్బారావు లేచేసరికి చీకటి పడిపోయింది రాత్రి భోజనం కూడా చేసేసి తను తీసుకొచ్చిన బహుమతి శుభాకాంక్షలు వధూవరులకు అందజేసి తిరుగు ప్రయాణమయ్యాడు సుబ్బారావు

* * * * * *

బస్సు చాలా రష్‌గా ఉంది పెళ్ళిళ్ళ సీజను అదికాక ఆరోజుకి అది ఆఖరి బస్సు అయినా విశ్వ ప్రయత్నం చేసి సీటు సంపాదించాడు సుబ్బారావు

బస్సు బయలుదేరే వేళయినా డ్రైవర్ మహాశయుడు కనుచూపు మేరలో కనిపించలేదు అరగంట తరువాత అతి కష్టంమీద తన సీటులో వచ్చి కూర్చున్నాడతను బస్సు కదిలింది చల్లని గాలి శరీరానికి తగిలి ఎక్కడకో పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లనిపించింది సుబ్బారావుకి బస్సు వేగం అందుకుంది మరింత హాయిగా ఉందతనికి కాని బస్సు వేగం వేసవికాలపు ఎండలా అంతకంతకూ పెరగడం ప్రారంభించింది ఊరు దాటి పోయింది త్రాచుపాములాంటి రోడ్డుమీద బస్సు దూసుకు పోతోంది

సుబ్బారావు కెందుకో భయం వేసింది ఆ స్పీడులో ఏదైనా ఆక్సిడెంటు జరిగితే! ఆ ఊహకి అతని ఒళ్ళు జలదరించింది మలుపుల్లో కూడా డ్రైవరు స్పీడు తగ్గించడంలేదు బాగా ఆలస్యంగా వచ్చాడుకదా ఆ టైము సర్దడానికి కాబోలు అలా నడుపుతున్నాడు సుబ్బారావు గుండె మెల్లిగా బస్సు వేగం అందుకోసాగింది అతని శరీరం సన్నగా వణకడం మొదలు పెట్టింది మనస్సులో ఆంజనేయ దండకం చదువుకోవడం మొదలు పెట్టాడు అంతలో బస్సు కీచుమంటూ ఆగింది అతని పై ప్రాణాలు పైకి పోయాయి డ్రైవర్ ఎవరో బండివాడిని తిడుతున్నాడు


బండి సరిగ్గా నడపడం చేతకానివాడివి రోడ్డు మీదకు ఎందుకు ఎక్కించావు?

నిజానికి తప్పంతా బస్సు డ్రైవరుదే అని బండివాడికి తెలుసు ప్రయాణీకులందరికీ తెలుసు కానీ ఎవ్వరూ ఏమీ మాట్లాడలేకపోయారు ఎందుకంటే తప్పు తనదేనని డ్రైవర్‌కు తెలుసు"? బస్సు మళ్ళీ బయలు దేరింది

ఆంజనేయస్వామి సుబ్బారావు మనసును ఆక్రమించుకున్నాడు ఒక్క కుదుపుతో బస్సు మళ్ళీ ఆగింది ప్రయాణీకుల గుండెలు ఒక బీట్ మిస్సయ్యాయి డ్రైవరుమాత్రం చిద్విలాసంగా

ధర్మపథం

పర్వతాల రెక్కలు



పూర్వం ఎన్నో యుగాల క్రిందట పర్వతాలన్నింటికీ రెక్కలు ఉండేవట! ఆ పర్వతాలు ఎగిరి గ్రామాల మీదా పట్టణాల మీదా పడి ధ్వంసం చేస్తూ ఉండేవట! ప్రజలు అసంఖ్యాకంగా చచ్చిపోతూ వుండేవారు ఈ విషయాన్ని గ్రహించిన స్వర్గలోకాదిపతి ఇంద్రుడు తన వజ్రాయుదంతో ఆ కొండల రెక్కలను చేదించి అవి కదలకుండా ఉండేటట్లు చేశాడు హిమాలయ పుత్రుడైన మైనాకుడు మాత్రం ఎలాగో తప్పించుకొని సముద్రంలో దాగుకొన్నాడు ఇప్పటికీ ఆ మైనాక పర్వతం సముద్రంలోనే ఉన్నది అది బయటికి రావడానికి ప్రయత్నించినప్పుడల్లా ఇంద్రుడు తన వజ్రాయుదాన్ని ఝుళి పిస్తూ ఉంటాడని కూడా చెప్తూ ఉంటారు

పర్వతాలకు రెక్కలు ఉండడం అవి యెగురుతూ ఊళ్ల మీద పడడం యీ గాదలోని ప్రదానాంశం కాదు దీనిలోని అంతరార్థాన్నే మనం తీసుకోవాలి ఇంద్రుడు వర్షాది దేవత అని అందరికీ తెలుసును ప్రచండ మేఘాలూ ఉరుములూ మెరుపులూ పిడుగులూ అతని చెప్పు చేతల్లో ఉంటాయి అతడు తలిస్తే సరి జలప్రళయంగాని, అనావృష్టిగాని సంబవిస్తాయి పిడుగే ఆయనకు ఆయుదమైన వజ్రాయుదం పిడుగు పడటానికి ముందు కానవచ్చే మెరుపులే వజ్రాయుదపు తళ తళలు పిడుగులు ఎత్తు ప్రదేశాలపైనే పడతాయి పర్వతాలు ఎత్తయినవి కాబట్టి వాటిపై పిడుగులు పడి కొండ చరియలు విరిగి ప్రక్కనున్న గ్రామాలపై పడి ప్రజా నష్టం కలిగించడం మనం చూస్తూ ఉన్నాం సముద్రంలో మునిగి ఉన్న కొండల్ని అవి ఏమీ చెయ్యలేవు కొన్ని చోట్ల నేలకంటే చాలా ఎత్తుగా ఉన్న చెట్ల మీద పిడుగు పడి వానిని దహించడం జరుగుతూ ఉంటుంది ఆ చెట్లు దగ్గర లేకపోతే నేలపై కూర్చున్న-లేక నిలిచి వున్న వారిపైని కూడా పిడుగు పడి చంపడం మనకు తెలుసు

పర్వతాల రెక్కల గాదలోని అంతరార్థం ఇది ఈ సందర్భంలో, చిన్నప్పుడు చదివిన శ్లోకం జ్ఞాపకం వస్తుంది

పాదపానాం బయం వాతః
పద్మానాం శిశిరో బయమ్,
పర్వతానాం బయం వజ్రం
సాదూనాం దుర్జనో బయమ్

గాలి అంటే చెట్లకు బయం చలికాలం వచ్చినదంటే తామరలకు బయం వజ్రాయుదమంటే పర్వతాలు బయపడతాయి, సాదు స్వబావం కలవారికి దుర్మార్గులంటేనే బయం అని దీని బావం

-బులుసు వేంకట రమణయ్య

సగటు మనిషి

సిగరెట్ వెలగించాడు బస్సు ఒక లారిని ఓవర్‌టేక్ చెయ్యబోయి ఎదురుగా వస్తున్న ఇంకో లారిని ముద్దు పెట్టుకున్నంత పని చేసింది పాపం ఆ లారి నడిపేది ఎవరో కొత్తగా నేర్చుకున్నవాడయి ఉంటాడు చాలా నెమ్మదిగా నడుపుతున్నాడు లేకపోతే పెద్ద ప్రమాదము జరిగి ఉండును

సుబ్బారావు మొదటిసారిగా అతని స్నేహితుడి పెళ్ళికి వచ్చినందుకు బాద పడాడు అనవసరంగా నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాననే బావం కలిగించటానికి అతని గురించి ఎదురుచూసే బార్యా అబ్బాయి రాకేష్ అతని కళ్ళ ముందు ప్రత్యక్షమయి కళ్ళ నీళ్ళు తెప్పించారు అసలు ఆ బస్సు ఎక్కకుండా ఉండవలసింది అనుకున్నాడు సుబ్బారావు కానీ అదే ఆ రోజుకి ఆఖరి ఎస్సు

బస్సు మళ్ళీ బయలు దేరింది అతని ఉద్యోగం అతని బార్య కిచ్చినట్లు అతని ఆఫీసులో కండోలెన్సు మీటింగ్ పెట్టినట్లు ఎవేవో పిచ్చి వూహలు అతని మనస్సును ఆక్రమించుకున్నాయి కానీ ఆ నిమిషాన ఆ ఆలోచనలు పిచ్చివి కావనిపించింది ఇంక జీవితంలో ఎప్పుడూ బస్సు ఎక్కకూడదని నిర్ణయించుకున్నాడతను ఒకవేళ అత్యవసర పరిస్థితులలో వెళ్ళవలసి వచ్చినా నైట్ సర్వీసుల్లో అస్సలు ప్రయాణం చేయకూడదనుకున్నాడు సుబ్బారావుకి తన నిర్ణయానికి నవ్వు వచ్చింది అసలు ఇప్పుడు ఏ ప్రమాదమూ జరగకుండా బతికి బయట పడాలికదా అనుకున్నాడతను

సుబ్బారావు అంతవరకూ చేసిన తప్పుడు పనులకూ ఆడిన అబద్ధాలకు చాలా బాద పడాడు మనిషికి అంత్యదశలో అటువంటి జ్ఞానం పశ్చాత్తాపం కలగడం సహజమేమో కాలేజీలో తను ప్రేమించి మోసగించిన లతకు మనస్సులోనే క్షమాపణలు చెప్పుకున్నాడు పక్కింటి రాజ్యలక్ష్మిపై తనకున్న దురాలోచనలకు సిగ్గు పడాడు తను ఎంతమందిని ఎ రకంగా వేదించి డబ్బు సంపాదించిన తీరు గుర్తుకు రాగానే అతని మనస్సు వికలమయిపోయింది అతని హృదయం బరువెక్కి పోయింది మౌనంగా కళ్ళు మూసుకు కర్చున్నాడతను మరుజన్మలో అయినా మంచిగా పవిత్రంగా బతకాలనుకున్నాడతను

పాప చిరాయు అంటారు పెద్దలు అది సుబ్బారావుపట్ల పూర్తిగా నిజమనిపిస్తుంది అతను ప్రయాణించే బస్సుకు ఏ ప్రమాదమూ సంబవించలేదు అతను క్షేమంగా ఊరు చేరుకున్నాడు అంతవరకూ బారంగా ఉన్న అతని మనసు ఒక్కసారిగా తేలికయి పోయింది

హుషారుగా రిక్షాని పిలిచాడు సుబ్బారావు బేరం కుదరలేదు ఇంకా ఇద్దరి ముగ్గురిని అడిగి చూసాడు లాబం లేకపోయింది చివరకు ఒకడు ఒప్పుకున్నాడు తీరా ఇంటికి చేరుకున్న తరువాత ఒక పావలా ఎక్కువ అడిగాడని రిక్షావాడితో పెద్దగా దెబ్బలాడాడు సుబ్బారావు అతను రిక్షా దిగి ఇంటి ముందు ముగ్గు వేస్తున్న పని మనిషి అందాలని ఆబగా చూసాడు పక్కింటి రాజ్యలక్ష్మికి మనస్సులోనే ఓ ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు ఆరోజు ఆఫీసులో ఎవరో ముఖ్యమైన అర్జంటు పనిమీద వచ్చారు డబ్బు ముట్టచెప్పితేకాని పని కాదని ఖచ్చితంగా చెప్పేసాడు సుబ్బారావు అతను ఒక సగటు మనిషి □

కలువబాల

జూన్ 16-30 సంచిక
వెలువడింది!

ఆ రాధిక ఎవరో కాదు నేనే!
నువ్వు రాధికవా? అత్యుత్యంత నేరు
పెళ్ళిచేస్తుంది రుక్మిణమ్మ
అవును నా ఊహ నిజమైతే రవి ఎవరో
మళ్ళీ జన్మించిన నా
తెలుసా అమ్మా!
వర_రాజశేఖర్



(నవలిక)

- ప్రయాణంలో మనోగతం
- పెళ్ళి కాని పెళ్ళి (కథలు)



[redacted]

ఉద్యోగం పురుష లక్షణం మాత్రమేనా?



పై అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ కుమారి సీతా మహాలక్ష్మి బి ఏ స్త్రీకి ఉద్యోగం అనవసరం ఎందువల్లనంటే స్త్రీకి ఉద్యోగం అంటూ బయటికి ...ం వల్ల ఎన్నో కొత్త సమస్యలు కొని ...వడం అవుతుంది అంతేగాక పిల్లలకు ...మ కరువు అవుతుంది సంసారాలలో కూడా ... తలఎత్తి ఆ కుటుంబం శాంతిని

★ పాపాయిలుంటే ప్రమాదాలుంటాయి


★ పాలు విరిగి పోయాయా విచారించవద్దు

అతివలా మీకు తెలుసా
★ ఈనాడు మనం వాడుతున్న జేబురుమాలు ఒకప్పుడు త్రికోణాకృతిలో ఉండేది గుడ్డ వృదా చేయొద్దనే ఉద్దేశ్యంతో 18వ శతాబ్దం చివరి రోజుల్లో జేబురుమాలు ఆకారాన్ని నలు చదరంగా మార్చారట!

వ్యాసాలు:
జిమ్నాస్టిక్స్ మధు
మహిళా వికాసం
అతివలూ మీకు తెలుసా?
మ్యాజిక్- మ్యాజిక్
పాకశాస్త్రం

గుజ్జన గూళ్ళు

రేపు ఆదర్శవంతులైన భారత పౌరులై దేశ సౌభాగ్యాన్ని నలుగురితోనూ పంచుకుంటారు
రేప్‌లూ ఖూనీలూ అరాచకం పెరిగిపోతున్న మన సమాజంలో మన పిల్లలు ఆడుకోవాల్సినది కత్తులూ, తుపాకులతో మాత్రం కాదు □



- చెల్లి మనసు (కథలు)

సీరియల్స్ 3 సరేసరి

విడిప్రతి వెల రు 2.50



ఎ వి జి ఎస్ ఎమ్ చీరాల

★ మధ్య తరగతికి చేతకాని పౌరుషం వదులుకునే ధైర్యం వస్తే తప్పించి జీవచ్ఛవాల్లాగా బ్రతికే దరిద్రం పోదు మీరు ప్రశ్నను ఎంతో లోతుగా ఆలోచించి సమాధానం చెప్పారు ధన్యవాదాలు

● థాంక్యూ!

జి ఆర్ ఎస్ భీమవరం

★ బావగారు ఎప్పుడు చూసినా పోటోల్లో– సాధుపుంగవుని లాగా గడ్డంతోనే వుంటారు గడ్డం తీయించక పోతే– ఆయనకి చికాకు లేకపోతే నీకైనా వుండదూ?

● మా జున్న పెళ్లానికి గెడ్డమా అడ్డం?!

పి డి ఎమ్మిగనూరు

★ డబ్బుతో ప్రేమను విలువ కట్టడం ద్రోహం కదా?

● అసలు ప్రేమకి విలువ కట్టడమే అన్యాయం కాని యీ ఎజికల్ ప్రపంచంలో – అన్నిటికి అంచనా కట్టాలి కనుక ఉత్తమోత్తమమని డబ్బుతో కట్టారు

వి ఎమ్ వడ్లమూడి

★ మన సమాజంలో కులం మతం అనే తత్వం ఎప్పుడు పోతుంది?

● రాజకియాలు కుల ప్రాతిపదిక మీద బలుస్తున్నాయి మతం ధర్మమా అని ఓటు బ్యాంకులు బలుస్తున్నాయి ఇవి లేకుండా ఈనాడు ప్రజాస్వామ్యం ఎలా బ్రతుకుతుందను కుంటున్నారు?!

బి వి ఆర్ ఎమ్ రాయగడ

★ మీ ప్రశ్నావళిలో ఒక పాఠకుడు ఉత్తమ ప్రశ్నను వేస్తే ఆ ప్రశ్నని ఉత్తమ ప్రశ్న అని ఎందుకు ప్రకటించరు?

● ఏది ఉత్తమ ప్రశ్న?! మీకు నచ్చేదా? మీరు వేసేనదా?!

ఎ గుంటూరు

★ స్త్రీ సమస్యలు తప్ప మన కింకే సమస్యలూ లేవా? ప్రతి కథలోనూ నవలలోనూ వాటినే వ్రాయడానికి?

● కాని స్త్రీయే పెద్ద సమస్య అయ్యాక– మీకు వేరు సమస్య లెందుకు పానకాలూ? రోగి పాలే కోరాడు – వైద్యుడూ పాలే చెప్పాడన్నట్టు – మీరు కోరేది – రచయితలు రాస్తున్నది – ఒకటేగా?యింకా ఎందుకి సణుగుడు?!

పి ఆర్ గుంటూరు

★ మృత్యువు కన్న భయంకరమైనది ఏది?

● నిజానికి చావు భయంకరమైనది కానే కాదు బెడిసి కొట్టిన స్నేహం నా కంతకంటే– భయంకరంగా తోస్తుంది

★ చెప్పినంత సులువు కాదు జీవితం మీ కామెంట్?

● కాని ఊహించుకునేటంత భయంకరం కాదు

వి ఎమ్ వడ్లమూడి

★ స్త్రీలకు ఆస్తి హక్కు వస్తుందా?

● వచ్చిందిగా (ఇక ఆ బాధలు అన్నీ వున్న వాళ్ళు పడతారు దానివల్ల కట్న సమస్య తీరదు)

ఎమ్ అంబుసోలి

★ దేవుడు కనిపించి మీతో మాట్లాడేడా?

● లేదు ఆయన కంత అవసరం కన్పించి వుండదు

★ ముళ్లను ముద్దు పెట్టుకొంటే?

● మీకేం పిచ్చా వెర్రా– ముళ్లను ముద్దెట్టుకోడం దేనికి – తీరి కూర్చుని!

★ మందు తాగే బదులు నీరు తాగొచ్చుగా?

● ఇప్పుడు కొన్ని చోట్ల నీరు కంటే మందు చౌక!

వి వి ఎస్ భీమవరం

★ రామలక్ష్మిగారూ మీరు అడిగిన ప్రశ్నలకు ఖచ్చితంగా కొట్టవచ్చినట్టుగా సరైన సమాధానాలు యిస్తున్నారు దీన్నిబట్టి చూస్తే మీకు మంచి పరిశీలన విచక్షణా శక్తి మంచి శైలి ఉన్నట్లు మీ అభిమానులందరికీ తెలుసు కాని మీ నవలలు

● అలా వుండవు అభిప్రాయ ప్రకటన వేరు కాల్పనిక సాహిత్య రచన వేరు కాదంటారా?

జి ఎమ్ ఎస్ ఎమ్మిగనూరు

★ జీవితంలో మనిషి అందరిచేత గుర్తింపు ఎప్పుడు పొందుతాడు?

● ఎవరూ ఎప్పుడూ అందరిచేతా గుర్తింపు పొందలేరు

పి బి ఎమ్ బీమ్లి

★ ప్రేమించి పెళ్లి చేసుకోవడం చాలా మంచి దంటారు

● నిజమే– ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చునని కదా కవి వాక్కు

ఎన్ ఎస్ ఆర్ కడప

★ ప్రతివాళ్ళూ చెడ్డ తెలుసుకొంటే– మంచి పైకొస్తుందను కొంటాను

● నిజమే ఇంట్లో ఎలకల్ని తరమడానికి యింటికి నిప్పెట్టుకున్నట్టు!

ఎన్ డి ఎస్ కాకినాడ

★ నీళ్ళులేని ఎడారిలో కన్నీళ్ళ త్రాగి బ్రతకా లన్నాడు ఒక కవి

● కన్నీటితో దాహం తీరదు ఎడ్చి ఎడ్చి దాహం హెచ్చుతుంది

డి ఎన్ ఆర్ పట్టాన్‌చెరువు

★ నేడు పామిలీతో చూసే చిత్రాలు చాలా తక్కువ వస్తున్నా యంటాను మీరేమంటారు?

● ఎవరికి వారే వెళ్లి చూస్తే ఒకటికి పదిసార్లు చూస్తారని– అభిప్రాయ మేమో నిర్మాతలది

★ నేటి వరకట్న సమస్యపై మీ అభిప్రాయం?

● నాకిదిఅర్థం కాకుండా పోతూంది ఇదిప్పుడు కార్చిచ్చుగా మారి పోయింది

★ సృష్టికి మూలం స్త్రీ కాని స్త్రీ విలువ నానాటికి దిగజారి పోతోం దేమిటి?

● ఎన్నితరాలు మారినా ఎంత అభివృద్ధి సాధించినా స్త్రీని తక్కువ జీవిగా చూసే అలవాటుపోక– యీ దిగజారుడు ☐





"కలియుగ కృష్ణుడు"లో రాధ బాలకృష్ణ




అత్తగారూ స్వాగతం లో అశ్విని భానుమతి కల్యాణచక్రవర్తి

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎం శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి చిత్రం

మహిళలను విశేషంగా ఆకర్షించే చిత్రం మే 22 నుంచి జూన్ 20 వరకు హైదరాబాద్‌లో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు ఎం ఎస్ రెడ్డి పుత్రుడు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఈయన ఎం ఎస్ ఆర్ట్ మూవీస్ బానర్‌లో వస్తాద్ అనంతరం నిర్మిస్తున్న చిత్రంలో కల్యాణ చక్రవర్తి జీవిత డాక్టర్ రాజశేఖర్ ఇతర నటవర్గం గణేష్‌పాత్రో సంభాషణలకర్త మల్లెమాల రాజశ్రీ గీతాలకు సత్యం బాణీలు కూర్చారు లక్ష్మణ్ ఛాయ స్వామి శిల్పం రామశ్రీ సంయుక్త దర్శకత్వం బి జి నాయుడు ప్రొడక్షన్ మణి కృష్ణప్రసాద్ సహకార దర్శకత్వంలో స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే కోడి రామకృష్ణ తొలుదొల్త నగరంలో పాదం మోపిన ఒక అమాయక యువతి కథ నేటి సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యల ఇతివృత్తంగా రూపొందించబడుతున్న చిత్రం అన్నారు

నాన్న ఎందుకేడుస్తున్నాడో తెలుసా? పాతిక రూపాయలు ఖర్చు అయినందుకు!



అత్తగారూ స్వాగతం!

డాక్టర్ భానుమతి అత్తగారుగా నటించిన లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం నిర్వహించిన కోడి రామకృష్ణ కూడా ఒక కీలకమైన పాత్రను అభినయించారు కల్యాణ చక్రవర్తి అశ్విని ప్రియ ఏలేశ్వరం రంగా వై విజయ చంద్రిక జి కె రెడ్డి హనుమాన్ రెడ్డి ఇతర పాత్రధారులు ఎం వి ఎస్ హరనాథరావు స నారాయణరెడ్డి కె వి మహదేవన్ ఎ లక్ష్మణ్ కె ఎల్ ధర్ శివాల ప్రభాకర్ శ్రీధర్ రామానుజం రవి తాతా సురేష్ సాంకేతికవర్గంతో స హెచ్ సూర్యనారాయణరాజు నిర్వహణ బాధ్యతలు వహించారు వాకాడ అప్పారావు దాట్ల సాయికృష్ణంరాజు నిర్మాతలు

శ్రీ మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మహాత్మ్యం

ప్రధాన పాత్ర నిర్వహించిన నటుడు రజనీకాంత్ జీవితంలో ఎన్నో పరిణామాలు తెచ్చిన పై భక్తి రసాత్మక చిత్రాన్ని శ్రీ షిరిడి సాయిబాబా మహాత్మ్యం అనంతరం సాయిచక్ర ప్రొడక్షన్స్ వారు అందిస్తున్నారు జె వి సోమయాజులు మోహన్ లక్ష్మి అంబిక కె ఆర్ విజయ విష్ణువర్ధన్ సత్యరాజ్ వై జి మహేంద్ర ఇతర పాత్రధారులు గో వి మాటలు పాటలు రాశారు ఇళయరాజా సంగీతం ఎస్ మహేశ్వరరావు కూర్పు ఎస్ పి ముత్తురామన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి గొగి కె ప్రసాద్ నిర్మాత

ఆత్రేయ, జంధ్యాల సమ్మేళనంలో "హరికీర్తనాచార్య అన్నమయ్య"

ఆత్రేయగారు అన్నమయ్య గురించి ఎంతో పరిశోధించారు ఈ విషయంలో వారి కృషిని మాకు అందివ్వడమే మాకు వెన్నుతట్టి మరింత ప్రోత్సహించినట్లయింది ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ముదిగొండ శివప్రసాద్‌గార్లు కూడా మాకు సాహిత్య సహకారాన్ని అందిస్తున్నారు అన్నమయ్య పాత్రలో ఇరవై ఏళ్ళ నుంచి తొంభై ఏళ్ళ వరకు సాత్వికత పవిత్రత భక్తిభావం కనిపించే తగిన కళాకారుని కోసం అన్వేషిస్తున్నాం ఆ ఆచార్యున కీర్తనలు 15 ఉంటాయి ఈ చిత్రంలో ఆ తెలుగులోని ప్రథమ వాగ్గేయకారుడు పద కవితా పితామహుడు హరికీర్తనాచార్యుడు కొలిచిన ఏడుకొండల మీదే అలనాటి వాతావరణంలో నే కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తాం నేను అమెరికా నుంచి తిరిగి రాగానే సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభమై ఆరు నెలల్లో పూర్తవుతుంది ఒక గొప్ప సంగీత సాహిత్య నృత్య ప్రదాన చిత్రాన్ని రూపొందించాలనే మా శ్రీ చరణ చిత్రాలయం యూనిట్‌లోని ప్రతి ఒక్కరి తపన అన్నారు జంధ్యాల ఈయన దర్శకత్వంలో అన్నపూర్ణ సీతాపద్మరాజు నిర్మించే పై ప్రతిష్టాత్మక చిత్రానికి ఆత్రేయ రచన రమేష్‌నాయుడు సంగీతం ఎస్ గోపాలరెడ్డి ఛాయ శేషు నృత్యాలు. గౌతంరాజు కూర్పుతో శాండిల్య ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.




ఆటపాటలు కట్టి పెట్టి పిల్లలు నలుగురూ కూడారొకచోట
అది బాలరంజని అందించే విజ్ఞాన వినోదాల కోసమేనట! (ఫొటో: ఎ. రవిచందర్)

సినిమా

క్రాంతికుమార్, మురళీమోహన్‌ల "శ్రావణ మేఘాలు"

"భర్తకు విడాకులిచ్చాక తాను తొందరపడ్డానా – లేదా అని ఓ మహిళ మీమాంసతో సతమతమవుతూ సమాజంలో ఎదుర్కొనే సమస్యలే ప్రధాన ఇతివృత్తం. మురళీమోహన్, లక్ష్మి, భానుప్రియ – వీళ్ళు ముగ్గురూ ధరించే చక్కని పాత్రల మధ్య అంతర్సంఘర్షణ. అత్యాధునిక భావాలు గల వీరు ముగ్గురూ తీసుకున్న నిర్ణయాలు సమంజసమైనవే అని తమలో తాము భావిస్తుంటారే గాని, పొరబాటు ఎవరిదో ఓ పట్టాన తెలుసుకోలేక పోతారు. ముగింపు అనూహ్యంగా ఉంటుంది." అన్నారు క్రాంతికుమార్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మురళీమోహన్ సమర్పించే శ్రీ జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో ప్రభాకరరెడ్డి, శుభలేఖ సుధాకర్, శుభ తదితర నటవర్గం. బాలమురుగన్ కథ, గణేష్‌పాత్రో సంభాషణలు, చక్రవర్తి సంగీతం కె. ఎస్. హరి ఛాయ, రామచంద్రసింగ్ శిల్పం శివశంకర్ నృత్యాలు, ప్రసాద్ సహకార దర్శకత్వం, బి వి. సుబ్బారావు ప్రొడక్షన్, రాజేంద్ర సంయుక్త దర్శకత్వం, కృష్ణంరాజు కూర్పుతో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత. మే 26 నుంచి విశాఖపట్టణంలో షూటింగ్ జరుగుతోంది. "ఒకే షెడ్యూల్లో జూన్ నెలాఖరుకు పూర్తవుతుంది అన్నారు నిర్వహణ బాధ్యతలు వహిస్తున్న కిశోర్.

"శ్రీ వేమన చరిత్ర"లో విజయచందర్, బేబి కీర్తి



"మామాకోడలు సవాల్"

"సంపన్నుల కుటుంబాలలో పిల్లలు ఎలా అశ్రద్ధ చేయబడుతూంటారో అనే అంశం మీద కె భాగ్యరాజా రసవత్తర మైన కథను అల్లారు అన్నారు బి. భాస్కరరావు. ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కృష్ణ సినీ క్రియేషన్స్ అధినేత తాళ్ళూరి కృష్ణ సుందరరావు నిర్మించిన పై చిత్రంలో నందమూరి త్రివిక్రమరావు పుత్రులు కల్యాణ చక్రవర్తి, హరిన్ కలిసి నటించారు. కల్పన గొల్లపూడి, నూతన్‌ప్రసాద్, వేలు, సారథి, కె. కె. శర్మ మాధా, వై. విజయ తదితర నటవర్గం. గొల్లపూడి మాటలు, సి. నారాయణరెడ్డి పాటలు, సత్యం సంగీతం, ప్రసాద్‌బాబు ఛాయ, కుదరవల్లి శిల్పం సారథి సహకార దర్శకత్వం , నాగేశ్వరరావు– రఘు కూర్పుతో ఎస్. ఎస్. మునిరాజ్ సమర్పణ. □

ఓ స్త్రీమూర్తి కన్నీటి బిందువులు చెప్పే కరుణరసాత్మక కథ।

మురళీమోహన్

జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్



కర్పూరదీపం

రాజాచంద్ర మాగంటి వెంకటేశ్వరరావు కిషోర్

గుంటూరు KPC ఎంటర్‌ప్రైజెస్ నెల్లూరు శాంతి పిక్చర్స్ కృష్ణ శ్రీజగన్నాథ్ ఫిలింస్
వైజాగ్-శ్రీకాకుళం శ్రీ చక్రాఫిలింస్ నైజాం విక్రమాఫిలింస్ సీడెడ్ వి.యం.సి

చిత్ర నిర్మాణ వ్యయం పెరగటానికి కారణా లనేకం —నిర్మాత డి. రామానాయుడు

"సినిమాలలో ముఖ్యమైన అంగం కథ అది చెప్పే తీరు– అని విశ్వసించే వారిలో నేనొకణ్ని ఆర్టిస్టులు టెక్నిక్ అంతా తర్వాతే ప్రేక్షకుల మేథ ఇదివరకటికంటే నేడు చాలా పెరిగింది అంచేత ఎన్నుకునే ఇతివృత్తం విషయంలో చాలా జాగరూకత వహించవలసి వస్తోంది అన్నారు సురేష్ సంస్థ అధినేత దగ్గుబాటి రామానాయుడు

కొన్ని సంస్థల చిత్రాలలో నటిస్తే చాలు– అనుకుంటారు తారలు అలాంటి సంస్థల చిత్రాలలో సురేష్ ముఖ్యమైనది

తన చిత్రాలలో అసిస్టెంట్ అసోసియేట్ డైరెక్టర్లుగా పని చేసిన వారికి దర్శకులుగా అవకాశం కలిగించిన ఘనత శ్రీ రామానాయుడిది. చిత్రాల గురించి, చిత్ర నిర్మాణం గురించి సమగ్రమైన అవగాహన, స్పష్టమైన అభిప్రాయాలుగల నిర్మాత ఈయన.

ఇవేళ అనేక చిత్రాలు అంతగా విజయవంతం కాకపోవడం గురించి ఈయన ఇలా అన్నారు: "నిజమే– చిత్రాల విడుదల రద్దీ తగ్గనంతవరకు రన్ గురించి గారంటీ ఉండదు. హంగులతో ఏదో విధంగా ప్రేక్షకులను ఆకట్టుకొని, పెట్టిన డబ్బుకు త్వరితంగా లాభాలు సంపాదించాలన్న తపనే ముఖ్యమైపోయింది నేడు, పైగా, ఆర్టిస్టుల కాల్‌షీట్లు చేతిలోంచి జారిపోకుండా పిక్చర్‌ని ఎలా పూర్తి చేయాలన్న ఆరాటమొకటి. ఈ ధోరణిలో నే ఇక ముందు కూడా చిత్ర నిర్మాణం కొనసాగితే భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళనగా ఉంది."

"చిత్ర నిర్మాణ వ్యయం అంతకంతకు పెరిగిపోవడానికి కారణమేమిటంటారు?" అన్నాను.

"ముడి ఫిల్మ్ ధరలు, స్టుడియో అద్దెలు వగైరాలు పెరగడం విషయం అటుంచితే, చేతిలో పూర్తి స్క్రిప్టు సిద్ధంగా లేకుండా, ఒక ప్లాను పద్ధతి లేకుండా షూటింగ్ మొదలెట్టడం, చిత్ర నిర్మాణంలో 'అ ఆ'లైనా తెలుసుకోకుండా ఏదో మోజుతో ఈ రంగంలోకి దిగే కొత్త నిర్మాతలవల్ల, వ్యాపారదక్షతలేని వారివల్ల చిత్ర నిర్మాణ వ్యయం అంతకంతకు పెరిగిపోయిన విషయం వాస్తవమే".


"తారల రేట్లు పెంచడంవల్ల కూడా అని మరికొందరి అభిప్రాయం?"


"ఈ విషయంలో కూడా తప్పు కొందరు నిర్మాతలదే హడావిడిగా చిత్ర నిర్మాణం చేపట్టి, అర్జెంట్‌గా ఆర్టిస్టుల కాల్‌షీట్లు సంపాదించడానికి వీళ్ళే ఎక్కువ పారితోషికం ఆఫర్ చేస్తున్నారు. ఇచ్చేవాళ్ళిస్తున్నప్పుడు పుచ్చుకునేవాళ్ళ తప్పేంలేదు అన్నారు రామానాయుడు

★ ★ ★ ★ ★ ★

ఈయన 1936లో చీరాలలో సంపన్నుల కటుంబంలో జన్మించారు స్వస్థలం కారంచేడులో యువరాజులా దర్జాగా పెరిగారు ఒంగోలులో స్కూల్ ఫైనల్ వరకు చదువుకున్నాక కురుక్షేత్రం" నాటకంలో ఒకే ఒక్క సంభాషణ గల నకులుడి వేషంతో ఈయన రంగస్థలానుబవం మొదలైంది. నాటకాల పట్ల మోజు పెరిగేకొద్దీ చదువుపట్ల శ్రద్ధతగ్గి, మద్రాసు లయోలా కాలేజీలో, చీరాల కాలేజీలో పరీక్షలు తప్పారు. ఆ తర్వాత దృష్టి వ్యాపారం మీదికి మరలింది. కొంతకాలం కారంచేడులో రైస్‌మిల్లు, బస్సుల నిర్వహణ చూడసాగారు. బస్సులు జాతీయం చేయబడ్డాక మనసు సినిమాలవంక తిరిగింది. వారి ప్రాంతం ప్రముఖులు కీ.శే. యార్లగడ్డ వెంకన్నచౌదరి "నమ్మినబంటు" చిత్రాన్ని నిర్మిస్తున్నప్పుడు తన తండ్రిగారిని బలవంతంగా ఒప్పించి, భాగస్వామిగా చేర్పించారు రామానాయుడు. ఆ చిత్రంలో తాను

"కలియుగ పాండవులు"లో వెంకటేష్





కలెక్టర్‌పాత్ర ధరించారుకూడా. దరిమిలా పొగాకు వ్యాపారం చేశారు కొందరు బంధువులు. మిత్రులు మద్రాసులో ఇటుకల వ్యాపారం చేస్తుంటే అందులోనూ తన అదృష్టాన్ని పరీక్షించాలనుకున్నారు 1962లో అనురూపా సంస్థలో భాగస్వామిగా అనురాగం తీశారు తర్వాత తన కుమారుడు సురేష్ పేరిట సురేష్ ప్రొడక్షన్స్ నెలకొల్పి శ్రీ ఎన్ టి ఆర్ ద్విపాత్రాబినయంతో రాముడు– భీముడు హిట్ చిత్రం తీశారు ఈయన తొలిహింది చిత్రం 1972లో ప్రేమ్‌నగర్ ఇది తెలుగు చిత్రంలాగే హిందీలో కూడా సూపర్ హిట్ అయింది తమిళంలో కూడా కొన్ని చిత్రాలు తీశారీయన

ఈయన ఇంతవరకు 48 చిత్రాలు నిర్మించారు ఇటీవల ఎక్కువగా హైదరాబాద్‌లోనే చిత్రాలు నిర్మిస్తున్నారు

తన రెండో కుమారుడు వెంకటేశ్ హీరోగా కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో కలియుగ పాండవులు చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఇది జూన్‌లో విడుదలవుతుంది జూలై నుంచి ఎ ఎన్ ఆర్ తో గురుబ్రహ్మ అనే చిత్రాన్ని బోయిన సుబ్బారావు దర్శకత్వంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు ఈ చిత్రం ద్వారా దగ్గుబాటి రాజా అనే యువ కథానాయకుని పరిచయం చేస్తున్నారు

అమెరికాలో ఇంజనీరింగ్ అభ్యసించిన ఈయన పెద్దబ్బాయి సురేష్ ఈయనకు పలు వాణిజ్య రంగాలలో చేదోడు వాదోడుగా ఉంటున్నారు

1978లో లక్ష్మి దేవమ్మ ట్రస్టును ఏర్పాటుచేసి కారంచేడులో కమ్యూనిటీ హాల్ నిర్మించారు ఎన్నో వైద్య, విద్యాశాఖలకు భూరివిరాళాలిచ్చారు ఎందరికో ఇ సి జి పరికరాలను కొనిపెట్టారు

కృషితో అద్భుతాలు సాధించి తాను పెరుగుతూ ఎందరినో పెంచిన సహృదయుడు రామానాయుడు

—(జి వి జి)

అభిమాన తారలపై అభిప్రాయం

నా అభిమాన నటుడనే కంటే ఆరు భాషల వారి అందరి అందాల అభిమాన నటుడు కమల్‌హాసన్ అనడంలో అతిశయోక్తి లేదేమో పాత్రలో సహజంగా నటించే అతని నటనంటే నా కెంతో ఇష్టం అతని నటనా ప్రతిభకు ఆణి ముత్యాల్లాంటి సాగర సంగమం స్వాతిముత్యం చిత్రాలే




తార్కాణం. పై చిత్రాల్లోని పాత్రల్లో కమలహాసన్ తప్ప ఇంకొకరు నటించ (జీవించ) లేరనే నగ్న సత్యాన్ని ఎవరు కాదన గలరు చెప్పండి. "అందగాడు"గా ప్రేక్షకుల హృదయాలను దోచుకుని, "పాటగాడు"గా, "జల్సారాయుడు"గా, "జల్సా బుల్లోడు"గా అభిమానుల మనసులలో "సాగర సంగమం"లా కలసిపోయి, "అభిమానుల రాజ్యం"లో "వసంత కోకిల"గా చిరస్థాయిగా నిలిచి, సిని జగత్తులో "స్వాతి ముత్యం"గా నిలిచి "మరో చరిత్ర" సృష్టించిన కమలహాసన్ ఇంకా, ఇంకా మంచి కళాత్మక చిత్రాల్లోనే నటిస్తూ, తన నటనా కౌశలంతో ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంటారనే ఆశిద్దాం.

– కె. రామమోహనరావు,
ఎమ్. వి. పి. కోలనీ,
విశాఖపట్నం.

* * *

సాగరిక అంటే నాకు చాలా ఇష్టం. ఉషాకిరణాలతో వెండి తెరపై ఉద్భవించిన అందమైన ఆంధ్ర ఆడపడుచు సాగరిక. పదహారేళ్ళ




ప్రాయాన్ని తొడిగిన మొగ్గ. ఆమె నటించిన మొదటి తెలుగు చిత్రం "మల్లె మొగ్గలు" సాగరిక నటనను మల్లె మొగ్గలు గుబాళింప చేసాయి. ఆమె అందం వికసించింది. నటనకు జీవం పోసింది. అతి కొలది కాలంలోనే సాగరిక ధృవతారలా వెలుగుతుందని మల్లె మొగ్గలు సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది ప్రేక్షకులను ఆకర్షించే అందం నటన ఆమెలో ఇమిడి ఉన్నాయి భవిష్యత్తులో మంచి హీరోల సరసన నటించి మంచి పాత్రలలో జీవించి ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకోవాలని నా ఆకాంక్ష

–ఎ ఉషారాణి చిక్‌బళ్ళాపూర్
(కర్నాటక)

* * *

విప్లవ చిత్రాల అభినవ కథానాయకుడు నటకోవిదుడు అయిన శివకృష్ణ అంటే నాకు ఎనలేని అభిమానం.

ఆయన "మరోమలుపు" "ఈ చరిత్ర ఏసిరాతో" "నేటి భారతం" మొదలగు చిత్రాలలో నిరుద్యోగి పాత్రలలో ఆయన నటించారు అనడం కంటె జీవించారు అంటే బాపుంటుందేమో ! అలాగే "నాదేశం", "ముందడుగు", "పల్నాటి సింహం", "రారాజు", సంఘర్షణ" "దండయాత్ర", "భలేతమ్ముడు", "శ్రీదత్త దర్శనం", "మంత్ర దండం"




చిత్రాలలో పలురకాల పాత్రలు పోషించి, ఆ పాత్రలకు జీవం పోసి, తను ఏ పాత్రలనయినా –నటించి మెప్పించగలను– అని నిరూపించారు ఇతను. నిజజీవితంలో కూడా హీరోయే ఎందుకు అంటే "నాగభైరవ", "పులిపంజా" "బెబ్బులి వేట" మొదలగు చిత్రాలలో డూప్ లేకుండా నటించి, ఆ ఆ చిత్రాల దర్శకులచే– ప్రశంసలు పొందటం నేను ప్రత్యక్షంగా చూసాను. ఈ మధ్య ఆయన హీరోగా నటించినవి, ఆర్థికంగా విజయ పంథం కాలేదు. కాబట్టి ఆయన కథ, డైరెక్టరీ విషయంలో కాస్త శ్రద్ధ వహిస్తారని ఆశిస్తాను. ఎంతయినా ఇతను అవకాశమొస్తే, నటనలో దమ్ములు చూపించి, మెప్పించగల సమర్థుడు. నేను కనుక భవిష్యత్తులో నిర్మాత అయితే–శివకృష్ణే హీరో.

పి. వెంకటేశ్వర రాజు,
లక్ష్మవరం, కొవ్వూరు.

* * *

సూపర్ హీరోయిన్ జయసుధ నా అభిమాన నటి. 'బంగారు చెల్లెలు' చిత్రం చూసినప్పటి నుండి ఆమె అభిమానినయ్యాను. ఆమె నటన చాల సహజంగా ఉంటుంది. ఎటువంటి పాత్రలోనైనా రాణించగల సామర్థ్యం ఆమెలో వుంది సూపర్ హీరోయిన్‌గా వరుసగా మూడు సార్లు ఎన్నిక కావటం గొప్ప విశేషం స్త్రీలను మెప్పించగల పాత్రలలో నటించటం ఆమె ప్రత్యేకత నాటి జ్యోతి నుండి నేటి ఆక్రందన వరకు ఎన్నో వైవిధ్యం గల పాత్రలు పోషించారు కుంకుమ తిలకం ఓ తండ్రి తీర్పు మొ చిత్రాలు ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి సావిత్రి తర్వాత స్థానం జయసుధది అంటే ఎవరైనా




ఒప్పుకోకమానరు. ఈ మధ్య విడుదలైన 'ఆక్రందన' లోని శ్యామల పాత్ర ఎవరికైనా కంటనీరు తెప్పించే విధంగా ఉంది. ఆ పాత్రలో ఆమె జీవించారు. ముఖ్యంగా ఆమెకు యిచ్చే సలహా ఏమంటే మోడరన్ డ్రెస్సులు మానివేసి, గృహిణిగా నిండైన పాత్రలలో నటిస్తూ, కథలో పటుత్వం లేని చిత్రాలలో నటించి అభిమానులను నిరుత్సాహపరచ వద్దని, ఇకముందు కూడ మంచి ప్రయోజనాత్మక పాత్రలలో నటిస్తూ సిని ప్రపంచంలో "జ్యోతి"లా వెలగాలని ఆశిస్తున్నాను.

–కె. లక్ష్మీసరస్వతి,
సఫిల్‌గూడ, హైదరాబాదు

* * *

నా అభిమాన నటి జయప్రద... సుమధుర భాషణల సుందర దరహాసిని. విషాద పాత్రల్లో ఆమె నటిస్తుంది అనేకంటే జీవిస్తుందంటే అతిశయోక్తి కాదు. ఆమె నటన 'దేవత' చిత్రంలో మరువలేనిది. అదే చిత్రం నేను హిందీలోనూ చూచినాను: అందులో కూడా బాగా నటించినది. ఆమె అటు ఆంధ్రుల, ఇటు హిందీ భాషవారికి




అభిమాననటి అనుటలో అతిశయోక్తి లేదు. ఆమె నేడు సిని వినీలాకాశంలో ధృవతారగా మారిందంటే పాత్రల ఎడల శ్రద్ధే కారణం. ఆమెకు నేను ఇచ్చే సలహా ఒక్కటే. ఇకముందు కూడా మంచి పాత్రలు, కటుంబ కథావస్తువుకల చిత్రాలలో ఎక్కువగా నటించాలని కోరుచున్నాను

–ఆర్ రాజ్యలక్ష్మి వెస్ట్‌లాండ్ జబల్‌పూర్

సీరియల్

కాల్‌గర్ల్

దూరి వెంకటరావు

(గత సంచిక తరువాయి)

వంటరిగా కూర్చుంది సరోజ కడుపులో ఆకలవుతున్నా టిఫిన్‌బాక్సు తెరవ బుద్ధి కాలేదు ఆమె మస్తిష్కంలో అనేక ఆలోచనలు రైళ్ళలా పరుగులు తీస్తున్నాయి వామనరావు జోగినాధం రామస్వామి మాటలు పదే పదే చెవిలో మారుమ్రోగు తున్నాయి తను అబలైపోయింది తనకే శక్తి వుంటే వాళ్ళందర్నీ ఒక్కమారే పీక నులిమి వేసేది తనకు ఆపీసులో అవగింజంతైనా గుర్తింపు లేదు ఇన్నాళ్ళూ తన కష్టసుఖాలు చెప్పుకునేందుకు రాద వుండేది తను పెళ్ళవుతూనే జాబ్‌కి రిజైను చేసి వెళ్ళి పోయింది తనకంటే ఆమె ఎన్నో విధాల అదృష్టవంతురాలు

మేనేజరు హాల్లోకి రావడంతో సరోజ ఆలోచనలకు బ్రేక్ పడింది

అతనిని చూడగానే వినయంగా లేచి నిలబడింది

స్టాఫ్ ఎవరూ లేరేమిటి? అంతా ఒక్కసారే ఎక్కడి కెళ్ళి పోయారు? అడిగాడు మేనేజరు సరోజనుద్దేశిస్తూ

కేంటిన్‌కి క్లుప్తంగా సమాదాన మిచ్చింది సరోజ

మేనేజరు వెంటనే వాచీ చూసుకుంటూ ఓ లంచ్ బ్రేక్ కదూ, మరి నువ్వు వెళ్ళలేదేం?

నేను టిపిను తెచ్చుకున్నాను!

గుడ్ వెరి ఎకానమి ఐ లైక్ యు వెరి మచ్

మేనేజరు కాంప్లిమెంటుకి థాంక్స్ చెప్పింది సరోజ ఇలాంటప్పుడే తన పరిస్థితి అతనికి విన్నవించుకుంటే బావుంటుందేమోననిపించి, మీతో ఎప్పటి నుండో ఒక మనవి చేసుకోవాలను కొంటున్నాను అన్నది అతని మూడ్‌ని అంచనా వేస్తూ

కమాన్ టెల్‌మి డోంట్ హెజిటేట్ అన్నాడు మానేజరు ఆమె పట్ల అత్యంత సానుభూతి కనబరుస్తూ

మీరు నా యందు దయవుంచి ఉద్యోగ మిచ్చారు దానికి నేను మీ కెల్లప్పుడూ కృతజ్ఞురాలను ఈ ఉద్యోగం మీద ఆదారపడి నేనూ మా నాన్నా తమ్ముడూ అందరం బ్రతుకుతున్నాం నా కిక్కడ దిన దిన గండంలా వుంది పని చేయలేక రిజైనివ్వలేక సతమత మౌతున్నాను నన్ను సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను

అమాయకంగా వున్నాయి ఆమె పలుకులు

దైన్యంగా వున్నాయి ఆమె చూపులు

నిశ్సహాయంగా ఉందామె హృదయం

నీకున్న ట్రబులేమిటో చెప్పు నిమిషంలో మాయం చేస్తాను అన్నాడు మేనేజరు

దేముడు ప్రత్యక్షమై భక్తుడికి వర మిస్తున్నట్టుగా వున్నాయి అతని మాటలు సరోజకు కొండంత ధైర్యం వచ్చింది

మరేం లేదుసార్ ఈ సెక్షన్‌లో పని చేస్తున్న జోగినాధం, వామనరావు నా పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు లేనిపోని కామెంట్లు పాస్ చేస్తున్నారు ఇటువంటి వాతావరణంలో పరువుగల ఏ ఆడది పని చేయలేదు మీరు కాస్త వాళ్ళను మందలిస్తే మరి నా జోలికి రారు నాకు పీస్ ఆఫ్ మైండు ఉంటుంది మర్యాదగా ఫిర్యాదు చేసింది సరోజ

ఓ అదా నీ వర్రీ మిస్ సరోజా! డోంట్ ఫర్ గెట్ దట్ యు ఆర్ మిస్ అన్నాడు గట్టిగా నవ్వుతూ

ఆ నవ్వులోని అంతర్యం అర్థంగాక అయోమయంగా చూసిందామె

ఒక ఆడది అందులోనూ పెళ్ళికాని అందమైన యువతి పది మంది మగాళ్ళ మధ్య పని చేసేటప్పుడు ఇలాంటివి సహజం కాస్త నువ్వు నాతో చేయి కలిపితే నా పి ఎ గా ప్రమోట్ చేసి నా ప్రక్కనే సీటు వేయిస్తాను నువ్వు బాస్ పెట్ అని తెలిసాకా వీళ్ళెవ్వరూ నిన్ను కన్నెత్తి చూడరు నోరు విప్పి మాట్లాడే ధైర్యం వుండదు అంగికరిస్తే చెప్పు రేపే పైకి రాసి

అంటే అమాయకంగా అడిగింది సరోజ

ఇంకా అర్థం కాలా? నువ్వు నా పెర్సనల్ అసిస్టెంటు అయితేప్పుడు నీకు వేరే పనేమి వుండదు నేను క్యాంపులు కెళ్ళినప్పుడు నాతో ఫాలో అవడమే అంటూ ఆమె చేయి నందుకున్నాడు

సరోజ కోపంగా చేయి విదిలించుకుని డోంట్ స్పీక్ రాట్ మీ మగవాళ్ళ బుద్ధి అందరిదీ ఒకటేనని ఇప్పుడే తెలుసుకున్నాను ఇలాంటి సంస్థలో పని చేయడం నాదే బుద్ధి తక్కువ అంటూ సొరుగులోంచి తెల్ల కాగితం తీసి రాజీనామా లేఖ వ్రాసింది సరోజ

సరే నీ ఇష్టం నువ్వు ఉద్యోగం వదులు కుంటానంటే నాకేమి అభ్యంతరం లేదు కాని వెళ్ళే ముందు ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో నీకు ఎప్పుడే అవసర మొచ్చినా నిరభ్యంతరంగా నా దగ్గరకు రావచ్చు అన్నాడు మేనేజరు ఆమె ఇచ్చిన కాగితాన్ని తీసుకుంటూ

అలాంటి అవసర మొస్తుందని నీ దగ్గరకు మళ్ళీ వస్తానని కలలు గంటూ కూర్చోకు అన్నది సరోజ చర్రున వెళ్ళిపోతూ వెనుదిరిగి

అప్పుడే వామనరావు జోగినాధం లోనికి రావడంతో ఆమెకు తల తీసేసినట్లైంది

వాళ్ళందరివంకా మరోసారి తీక్షణంగా చూసి చరచరా మెట్లు దిగి వెళ్ళి పోయింది

జరిగిం దేమిటో తెలియక వెర్రి మొహాలు పెట్టారు స్టాఫ్

8

సాయంత్రం ఆరు గంట లయింది ఆఫీసులోని స్టాఫంతా ఐదో గంటకెల్లా వెళ్ళి పోయారు

మస్తాన్ గట్టిగా కేకపెట్టాడు మేనేజరు

సార్!

స్టాఫంతా వెళ్ళి పోయినట్లేనా?

వెళ్ళిపోయారు సార్!

ఇంకా ఎందు కాలశ్యం!

అరగంట క్రితమే సిద్ధం చేసాను తమరు పనిలో వున్నారని మాట్లాడ లేదు గబగబా వెళ్ళి విస్కీ బాటిలు, సోడాలు ట్రేలో పెట్టి పట్టుకొచ్చాడు

వెరి గుడ్ విస్కీ సోడాలో కలిపి ఓ పెగ్గు ఇలా ఇవ్వు! సిగరెట్టు తీసి

జరిగిన కథ - 4 కాల్‌గర్ల్‌గా మారిన సరోజను ఒక ఫైవ్ స్టార్ హోటల్లో కలుస్తారు వామనరావు మదు వామనరావుని చూసి అసహ్యించుకుంటుంది సరోజ మదు సరోజ గతం గురించి చెప్పమని అడుగుతాడు మొదట నిరాకరించినా తుదకు తన కథ మధుకి చెప్పసాగింది సరోజ రవి ప్రేమించుకున్నారు సరోజ తండ్రి క్షయతో బాదపడుతూ ఉంటాడు తమ్ముడు పసివాడు వారిద్దరి బాధ్యత తనపై ఉండటం వల్ల సరోజ రవితో హాయిగా తిరగలేక పోతుంది సరోజకు టైపిస్టుగా ఉద్యోగం వస్తుంది ఆమె పనిచేసే ఆపీసులోని జోగినాదం వామనరావు కళ్ళన్నీ సరోజ పైనే ఆ ఆపీసులో పనిచేయడం ఒక సమస్య అయిపోయింది సరోజకు సెక్షన్ హెడ్‌కి పిర్యాదు చేసినా పలితం శూన్యమయింది

వెలిగించు కున్నాడు మానేజరు

వెంటనే విస్కీ సోడా కలిపిన ద్రవాన్ని అందించాడు మస్తాన్ మానేజరు రెండు గుటకలు మందు మింగి గట్టిగా దమ్ము లాగాడు

మస్తాను మిక్చరు పొట్లం విప్పడంలో లీనమయ్యాడు

చూసావా మస్తాన్ దాని కెంత పొగరో! ఎటో చూస్తూ అన్నాడు మానేజరు

ఆ టైపిస్టు సరోజేనా? అందుకే అనుభవిస్తోంది తిండి ఇప్పుడు ఇల్లు గడవడం కూడా ఎంతో కష్టంగా వుంది ఉద్యోగం మానేసేకా నానా బాధలు పడుతోందని తెలిసింది మీ మాట వింటే నిక్షేపంలా వుండేది! తాళం కొట్టాడు మస్తాను

మళ్లీ వస్తుందంటావా?

రాక ఎక్కడికి పోతుంది సార్ మళ్లీ ఉద్యోగ మిద్దామనుకొంటున్నారా?

ఉద్యోగం కాదు దాని పొగ రణుస్తాను లోకంలో తనే పెద్ద అందగత్తె ననుకొంటోంది కోపంగా పళ్ళు కొరికాడు మానేజరు

సార్! అటు చూడండి సరోజలాగ వుంది! ఆశ్చర్యపోతూ అన్నాడు మస్తాన్

ఔను సరోజే దారి తప్పినట్టుంది నువ్వు లోపల కెళ్ళు

మేనేజరు ఆజ్ఞానుసారం లోపల కెళ్ళి పోయాడు మస్తాను హాలంతా నిశ్శబ్దంగా వుంది గడియారం టక్ టక్ శబ్దం తప్ప మరే ధ్వని లేదు

నమస్కారం అంది సరోజ నిశ్శబ్దాన్ని చీలుస్తూ

మిస్ సరోజ దారి మిస్సయినట్టుందే యగతాళి చేస్తున్నట్టుగా అన్నాడు మేనేజరు

కాదు మీ దగ్గరకే బయలుదేరి వస్తున్నాను

గుడ్ నువ్వేదో రోజు నన్ను వెతుక్కుంటూ వస్తావని తెలుసు కాని ఆ రోజు ఇంత తొందరగా వస్తుందని మాత్రం వూహించలేదు విస్కీ సిప్ చేస్తూ మత్తుగా అన్నాడు మేనేజరు

మా నాన్న చావు బ్రతుకుల మధ్య వూగిసలాడుతున్నాడు మా కుటుంబాన్ని మీరే ఆదుకోవాలి పూడుకుపోయిన సరోజ కంఠం నుండి అతి కష్టంగా బయటకొచ్చాయి మాటలు

మళ్లీ ఉద్యోగంలో చేరాలనుకొంటున్నావా? సరోజ కళ్ళల్లోకి క్రైపుగా చూసాడు

ఉద్యోగం సంగతి తర్వాత ముందు రెండొందలిప్పించండి డాక్టరు రాసిన మందులిప్పుడు కొనకపోతే మా నాన్న నాకు దక్కడు కంగారు ధ్వనించిందామె గొంతుకలో

నీకెప్పుడే అవసరమున్నా నిరభ్యంతరంగా రావొచ్చునని నీకు అనాడే చెప్పాను

అందుకే పరుగెత్తుకుంటూ వచ్చాను ఎక్కడ ప్రయత్నించినా చిల్లి గవ్వ అప్పు పుట్టలేదు అర్థింపుగా వున్నాయి ఆమె మాటలు

ప్రతిఫలం లేకుండా ఎవరూ సహాయం చేయరని నీకు తెలుసుననుకుంటాను ఆమెను ఆపాదమస్తకం క్రైపుగా పరీక్షించాడు మానేజరు

నా నుండి మీరేమి కోరుకుంటున్నారో నాకు బాగా తెలుసు అన్నిటికి



కాల్ గర్ల్

సిద్ధపడే వచ్చాను

మరెందుకాలశ్యం? కమాన్ ఆమె రెండు జబ్బలూ పట్టుకొని తన మీదకు లాక్కోబోయాడు

'ముందుగా డబ్బిప్పించండి మందులు కొనాలి ఆలశ్యం అయితే నా తండ్రి నాకు దక్కడు మీ కోరిక తర్వాత తీరుస్తాను నన్ను నమ్మండి చేతులు జోడిస్తూ ప్రాధేయపూర్వకంగా అన్నది సరోజ

అవసరం తీరింతర్వాత మళ్ళీ వస్తావన్న నమ్మకమేమిటి?

తప్పకుండా వస్తాను అప్పుడు మీరేం చేయమన్నా చేస్తాను ఆడమంటే ఆడతాను పాడమంటే పాడుతాను మీ ఆనందం కొసం నన్నేం చేయమన్నా చేస్తాను

పని పూర్తి అయ్యాకప్లేటు ఫిరాయిస్తే

మీకా సందేహం వద్దు

మస్తాన్' మైకంలో సింహంలా గర్జించాడు మేనేజరు

సార్

ఆమె మాటలు నమ్మవచ్చంటావా?

అదెలా సాధ్యం సార్?

ఇంతకూ పిట్ట ఎలా వుంది?

పిట పిట లాడుతోంది సార్

'ఐతే ఒక చూపు చూడవలసిందేనంటావ్


'మీకు అడ్డేమిటి సార్

''ఐతే నువ్వు బయటకెళ్ళు

మేనేజరు పక పకా నవ్వుతూ విన్నావుగా మస్తానన్నది ముందు నా కౌగిట్లోకి రా అమెను పొదవి పట్టుకుని తన గుండెలకు బలంగా హత్తుకున్నాడు ఆమె అతని పట్టును విడిపించుకుని తొందరపడకండి నాకొచ్చిన కష్టం గట్టెక్కాలంటే నేను వెంటనే వెళ్లాలి సమయం లేదు మీకు చేతులెత్తి మ్రొక్కుతాను వేగంగా డబ్బిచ్చి పంపించండి పరి పరి విధాల ప్రాధేయపడింది సరోజ

మానేజరామెను ఒక్క ఉదుటను ప్రక్కకు త్రోసి మిస్ నా దగ్గరిన్ని మాటలు లేవు నువ్వెంత వేగంగా నా వశమైతే అంత తొందరగా నీ చేతుల్లో డబ్బు పడుతుంది నోట్ల కట్ట బయటకు తీసి గాలిలో వూపాడు

మీరు చెప్పినట్లే వినుకుంటాను కాస్త వోపిక పట్టండి ముందు నా తండ్రిని రక్షించుకో నివ్వండి నన్ను అర్థం చేసుకుంటే నా తనువే కాదు మనసు కూడా అర్పిస్తాను



మేనేజరు అగ్గిపుల్ల గీచి విస్కీ గ్లాసులో వేస్తూ ఇదుగో సరోజా ఈ మందు హరించుకు పోయే లోపల ఏదో ఒకటి తేల్చుకో! ఆ తర్వాత ఆ అవకాశం కూడా చేజార్చు కుంటావు వికటంగా నవ్వాడు మానేజరు

అతడి ప్రవర్తనకు నిశ్చేష్టురాలైంది సరోజ ఒకవైపు డాక్టరు గారి మాటలు చెవుల్లో మ్రోగుతున్నాయి మరో వైపు అచేతనంగా పడున్న తండ్రి దైన్యంగా కనిపించాడు ఆమె నోటి నుండి మరి మాటలు పెగల్లేదు

మూగబోయిందామె కంఠం

బండబారి పోయిందామె మనసు

స్పర్శ కోల్పోయిం దామె తనువు

అంతే పైట జార్చి బొమ్మలా అతనికి హత్తుకు పోయింది

9

ఇవిగో మీరు రాసిచ్చిన మందులు కంగారుగా అన్నది సరోజ

బట్ ఇటీజ్ టూ లేట్!

డాక్టర్ పిచ్చిదానిలా అరిచింది సరోజ ఆమె చేతుల్లోంచి మందులు జారి క్రింద పడిపోయాయి

మీ నాన్న ప్రాణా లెప్పుడో అనంతవాయువులలో లీనమై పోయాయి!

నాన్నా! చలనం లేకుండా పడున్న తండ్రిని వూపుతూ గుండె లవిసి పోయేలా ఏడ్చింది

నన్నోసారి చూడు నాన్నా నీకు మందులు తెచ్చి బ్రతికించు కోవాలని అన్నీ పోగొట్టుకుని వచ్చాను ఇంతలో నే కన్ను మూసావా? అందుకేనా నన్ను ఎక్కడికీ వెళ్ళొద్దన్నది? నీ మాట వినలేదు కదూ! ఔను అందుకే నన్నీ లోకంలో వంటరిదాన్ని చేసి వెళ్ళి పోయావు

ఆమె ఆర్తనాదం అక్కడున్న వాళ్ళందరి హృదయాన్ని కదిలించి వేసింది

ఎంతని ఏడుస్తావు తల్లీ నీ దుఃఖం చూడలేకుండా వున్నాను వూరుకోమ్మా ఓదార్చడానికి ప్రయత్నించాడు డాక్టరు కాని ప్రయోజనం లేకపోయింది

మంచం కోడుకు తలబాదుకుంటూ వెక్కి వెక్కి ఏడ్వసాగింది సరోజ

మీ నాన్నెంతో అదృష్టవంతుడమ్మా ఈ లోకంలోని కష్టాలు కన్నీళ్ళు బందాలు అన్నిటినీ త్రెంపుకుని హాయిగా దేవుడి దగ్గరకు వెళ్ళిపోయాడు అన్నాడు డాక్టరు ఆమె నోదారుస్తూ

నిజమే డాక్టర్ మేమందరం వుండగా అతను నిశ్చింతగా వెళ్ళి పోయారు మరి మేము ఎవర్ని చూసుకుని బ్రతకాలి తల్లి ప్రేమంటే ఏమిటో పూర్తిగా చవి చూడకుండానే మాతృమూర్తిని దూరం చేసుకున్నాను ఉన్న నాన్న కాస్త కళ్ళు మూసాడు

నీ బాద నాకు తెలియంది కాదమ్మా అసలే నీ హృదయం నవనీతం లాంటిది నువ్వీ షాకును తట్టుకోలేవని తెలుసు అందుకే నువ్వు వచ్చేంతవరకూ ఇక్కడే కూర్చున్నాను పోయిన మీ నాన్నను ఎలానూ తీసుకు రాలేవు ఉన్న తమ్ముడి భవిష్యత్తునైనా చూడు కనీసం ఆ అమాయికుడి కోసమైనా నువ్వు గుండెను రాయిగా మార్చుకోక తప్పదు కర్తవ్యాన్ని బోధిస్తూ ఆమె నూరడించేందుకు ప్రయత్నించాడు డాక్టరు

ఔను నేను బ్రతకాలి నా తమ్ముడు కోసం నేను బ్రతికే వుంటాను వాడంటే నాన్నకి పంచప్రాణాలు అందువల్ల వాడిని బాగా చదివించి నాన్నగారి ఆత్మకు శాంతిని చేకూరుస్తాను

ఎది నా తమ్ముడు? నలువైపులా చూస్తూ పిచ్చిదానిలా కేకపెట్టింది

ఇంకా ఎక్కడున్నాడు మీతమ్ముడు! వాడినెప్పుడో పోలీసులు లాక్కెళ్లారు అన్నాడు అప్పుడే లోపలకొస్తున్న రవి

అతని మాటలకి సరోజ స్పృహ తప్పిపోయినట్లైంది అంతలో నే తేరుకుని నా తమ్ముణ్ణి పోలీసులెందుకు తీసుకెళ్లారు రవీ? వాడేం చేసాడు రవిని పట్టుకుని వూపుతూ గోలపెట్టింది

ఎందుకేమిటి మందులషాపులో మందులు తీసుకుని డబ్బు లివ్వకుండా పరుగెత్తుకొచ్చాడు

తమ్ముడూ! దిక్కులు పిక్కటిల్లేలా అరిచింది సరోజ

ఎంత పని చేసావురా తమ్ముడూ! కన్న తండ్రి ఆఖరి చూపు కూడా

చూడకుండా జైలుకెళ్ళిపోయావా? చూడండి డాక్టర్ నాన్నంటే తమ్ముడికెంత ప్రేమో! తండ్రిని కాపాడుకోవాలని దొంగతనం చేయడానికి కూడా సిద్ధపడ్డాడు నాన్నకోసం మేమన్నీ పోగొట్టుకున్నాం ఐనా బ్రతికించుకోలేకపోయాం

ఆమె ఆవేదనకు డాక్టరు మనసు మంచులా ద్రవించుకు పోయింది చెమ్మగిల్లిన కళ్లను రుమాలుతో వత్తుకుంటూ సరోజ దగ్గరకెళ్ళి చూడు సరోజా ఇటు తండ్రిని అటు తమ్ముణ్ణి తలచుకుంటూ నువ్వేడుస్తూవుంటే నేను చూడలేక పోతున్నాను కాస్త ధైర్యంగా వుండమ్మా అంటూ అక్కడనుండి వెళ్ళిపోయాడు

వాళ్ళకి ఆ వూళ్ళో అయినవాళ్ళూ బంధువులు ఎవరూ లేకపోవడంతో ఆ వీదిలో వున్న వాళ్ళంతా సహకరించి లక్ష్మీపతికి అంత్యక్రియలు జరిపారు

ఇంట్లో ఏకాకై పోయింది సరోజ అనుక్షణం తండ్రిని తోబుట్టువుని తలచుకుంటూ కుమిలిపోసాగింది

ఆమె నోదార్చే వ్యక్తేలేడు

ఆమెను చూసి జాలిపడే మనసే కరువైంది

తండ్రిపోయి పదిహేను రోజులైంది

తమ్ముడికి మూడు నెలలు జైలుశిక్ష వేసారు వాడు తిరిగొచ్చేంతవరకూ ఆ ఇంట్లోనే వుండి ఆ తర్వాత ఏ వూరైనా వెళ్ళిపోవాలని తీర్మానించుకుంది

ఒకరోజు సాయంత్రం రవి కబురుచేస్తే అతడిని కలుసుకోడానికని పార్కుకి వెళ్ళింది సరోజ

పార్కులో అక్కడక్కడ కూర్చుని ముచ్చటించుకొంటున్న పడుచు జంటలను చూసింది

కేరింతలు కొడుతూ అందమైన ప్రకృతినీడలో ఆడుకొంటున్న పిల్లల్ని చూసింది

వేరుశనగపప్పు తింటూ హుషారుగా జోక్స్ కట్ చేసుకుంటున్న విద్యార్థుల్ని చూసింది

బాధ్యతలు బరువులు తమకు మరిక లేవన్న ధీమాతో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న వృద్ధుల్ని చూసింది అందరి ముఖాల్లో ఆనందం కొట్టొచ్చినట్లు కనబడింది

ఈ లోకంలో తను తప్ప ఆబాల గోపాలం అంతా హాయిగా వున్నారనుకుంది మరి తనూ వాళ్ళలాగ సంతోషంగా ఎందుకు వుండలేపోతున్నాది? తను వేసుకున్న ప్రశ్నకు తనకేనవ్వొచ్చింది

సరూ! ఆప్యాయతకు మారుపేరైన ఆ పిలుపుకు ఒక్కసారి ఒడలంతా పులకరించిపోయింది

ఆనందోత్సాహంతో చుట్టూ కలియ చూసింది

ఫుల్ మేకప్‌లో ట్రిమ్‌గా తయారైన రవి ఆమె దగ్గర కొచ్చాడు

పరిశీలనగా చూసిందతడి ముఖంలోకి అతడూ ఆనందంగానే వున్నాడనుకుంది

రా సరూ ఇలా కూర్చుందాం

యాంత్రికంగా అతడి ననుసరించింది


కొన్ని క్షణాలు వారి నడుమ నిశ్శబ్దం చోటు చేసుకుంది ఆమె మౌనాన్ని భరించలేనన్నట్లున్నాయి అతడి కళ్ళు

నువ్విలా రోజూ తండ్రికోసం దిగులుపట్టుకుని కూర్చుంటే ఏంలాభం చెప్పు పోయిన మీ నాన్నని తీసుకు రాగలవా? అది నీవల్లగాదు అందుచేత ముందు నీ భవిష్యత్తును గూర్చి ఆలోచించు

రవి మాటలకు సరోజ మౌనమే సమాధానమైంది

చెప్పు సరూ నా ప్రశ్నకు బదులుచెప్పు ఆమె భుజాలు పట్టుకుని





డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె వి ఆర్, కొవ్వూరు

నా వయస్సు 35 సం లు సెమన్ టెస్టులో ఏజూస్పెర్మియా అనియూ బయాప్సి టెస్టులో సెమినీ పెరస్ ట్యూబ్యూల్స్ కంట్లైన్ స్పెర్మోటోగొనియా ఓన్లీ అనియూ రిపోర్టు వచ్చింది వీర్య కణాల ఉత్పత్తికి మందుల వల్లగానీ ఇంజక్షన్ల వల్లగానీ పలితం ఉంటుందా?

మందుల వల్ల వీర్య కణాల ఉత్పత్తి అదికం అవటానికి అవకాశాలు తక్కువ ఆయుర్వేద మందులను ఆ శాస్త్ర నిపుణుల సలహాపై వాడి చూడండి

పి ఎస్, తెనాలి

మానసిక జబ్బుల వల్ల వచ్చే శారీరక జబ్బులు ఎమిటి? మెదడుకి కలిగే నష్టము ఏమైనా ఉందా? మనస్సు ఆరోగ్యంగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది అంటారు నిజమేనా?

కడుపులో పుండు, నరాల బలహీనత మొదలయినవి, ఆస్త్మా, బ్లడ్‌ప్రెషర్ మొదలయినవి, కొన్ని చర్మ రోగాలు మానసిక ఆందోళన వల్ల రాగల శారీరక జబ్బులు అలాగే మదుపానం వల్ల వచ్చేవి, సెక్స్ రోగాలూ మానసిక రుగ్మత వల్ల ఏర్పడేవే

మనస్సు ఆరోగ్యంగా ఉంటే శరిరారోగ్యం తప్పకుండా బాగా ఉంటుంది

– రేపల్లె

నా వయస్సు 18 సం లు ఎత్తు పెరగలేదు కొద్దిగా పొట్టివాడిని ఎత్తు అవటానికి ఏవైనా మందులు ఉన్నాయా? ఎక్సర్ సైజులు ఏవైనా ఉన్నాయా?

ఎత్తు అవటానికి ప్రత్యేకంగా మందులు లేవు ఎక్సర్-సైజులు చేసినంత మాత్రాన పొడుగు పెరగటం జరగదు శరీరంలోని ఎండోక్రైన్ గ్రంథుల పనితనం, పెద్దవారి నుంచి వచ్చిన జీన్స్ దీనికి కారణం అవుతాయి

కె వి ఎల్ ఎన్ ఎస్ – విశాఖపట్నం

నా వయస్సు 53 సం లు 4 సం ల క్రితం నాకు ఊపిరి తిత్తులలో క్షయ రోగం వచ్చింది టి బి స్పెషలిస్టు సలహా ప్రకారం మందులు వాడాను స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షన్లు 4 నెలల పైగా వాడారు క్షయ నివారణ అయిందని కప పరీక్ష చేసి చెప్పారు ఇప్పుడు ఆరోగ్యం బాగుంది కాని చెముడు వచ్చింది ఇ ఎన్ టి వైద్యుల సలహాపై కొన్ని మందులు వాడాను కాని తగ్గ లేదు రెండు చెవుల్లో హోరు ఇదివరకు ఉండేది ఇప్పుడు లేదు ఎడమ చెవి చిటికె వేస్తే వినబడుతుంది కుడి చెవి తప్పట్లు కొడితే వినిపిస్తుంది ఇంతవరకు ఎప్పుడూ చీము రాలేదు

ఇ ఎన్ టి వైద్యులకు చూపించి హియరింగ్ ఎయిడ్ వాడటానికి వీలు ఉన్నది లేనిదీ తెలుసుకొని వారి సలహా ప్రకారం చెయ్యటం మినహా చెయ్యగలిగిందేమి లేదు □

కాల్ గర్ల్

కుదిపాడు రవి

ఏం చెప్పమంటావు అన్నది సరోజ ఎటో చూస్తూ విరక్తిగా వున్నాయి ఆమెకు పలుకులు

మనం వెంటనే పెళ్ళి చేసుకుందాం అన్నాడు రవి ఆమెకేసి ఆశగా చూస్తూ

లేదు ప్రస్తుత పరిస్థితులలో నిన్ను పెళ్ళి చేసుకునీ నీతో వచ్చేయలేను అదే జరిగితే నా తమ్ముణ్ణి ఎవరు చూస్తారు? వాడి కాళ్ళమీద వాడు నిలబడేవరకు నువ్వు చూస్తావని హామీ యివ్వగలవా? వాడికి అమ్మా నాన్నా ఎలానూలేరు మిగిలున్న ఈ అక్క కూడా దూరమైతే వాడికి మరి దిక్కెవరు? ఇంటింటికి వెళ్ళి బిచ్చమెత్తుకోవడం తప్పా వాడికి మరోదారే వుండదు వద్దు నా బొందిలో ప్రాణ మున్నంతవరకు వాడికా గతి పట్టనివ్వను ఎంతో ఉద్వేగంతో అన్నది సరోజ

వాడిప్పుడప్పుడే జైలు నుండి రాడు ఎన్నాళ్ళని ఎదురు చూస్తావ్?

వాడెవడో కాదు నా రక్తం పంచుకు పుట్టిన తమ్ముడు వాడి కోసం ఎన్ని యుగాలైనా సంతోషంగా ఎదురు చూస్తాను

ఆమె మాటలకి రవికి కోపం వచ్చింది ఐతే నీ తమ్ముడి కోసం నీ పండంటి జీవితాన్ని నాశనం చేసుకో దలచుకున్నావా సీరియస్‌గా అడిగాడు

అదేమిటి రవీ అలా మాట్లాడుతున్నావు? వాడు వేరూ నేను వేరూనా? మేమిద్దరం ఒకే తల్లి బిడ్డలం నా సుఖం కోసం సౌఖ్యం కోసం వాడిని అగాధంలో త్రోసేయ మంటావా? అడిగింది సరోజ

పోనీ నేనో సలహా ఇవ్వనా?

ఏమిటన్నట్టున్నాయి ఆమె చూపులు

వాడు జైలు నుండి రాగానే అనాదశరణాలయంలో ఎడ్మిట్ చేయిద్దాం వాడి బాగోగులన్నీ వాళ్ళే చూసుకుంటారు నీకు మరే దిగులూ వుండదు

సరోజ పేలవంగా నవ్వి హు నిజంగా నువ్వు నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించిన వాడివే యైతే ఇలాంటి సలహా ఇవ్వలేవు రవీ! అంది

నువ్వు నా ప్రేమను శంకిస్తున్నావా?

లేకపోతే నువ్విచ్చే సలహా ఏమిటి?

తల్లీ తండ్రి ఇద్దరూ దూరమైన బిడ్డకు ఇంతకంటె మరో మార్గ మేముంటుంది?

సరోజకు వళ్ళు మండి పోయింది మళ్ళీ నువ్వా ముక్క అనకు రవీ నా తమ్ముడు అనాథ కాదు నేనింకా బ్రతికే వున్నాను ఊడిగం చేసైనా వాడికే లోటూ లేకుండా చేస్తాను ఆ మాట నువ్వన్నావు గనుక సరిపోయింది ఇదే మరొకరనుంటే

ఆమె మాట పూర్తి కాకుండానే, సరూ! బిగ్గరగా అరిచాడు రవి

నీకు కోపం వచ్చినా నా నిర్ణయంలో మార్పు వుండదు స్థిరంగా పలికింది సరోజ

ఐతే నీ కోసం నే నెన్నేళ్ళని ఎదురు చూడమంటావు?

వద్దు నా కోసం నువ్వు ఎదురు చూడవద్దు ఎవరినైనా పెళ్ళి చేసుకో నా జోలికి మరి రాకు నన్ను పూర్తిగా మరచిపో ఎంతో ఉద్వేగంతో అంది సరోజ

సరూ!

వెళ్ళు రవి నేనిక నీతో మాట్లాడే స్థితిలో లేను నీ ఇష్ట మొచ్చినట్లు చేసుకో మరి నన్ను పిలవకు

సరే వెళుతున్నాను మళ్ళీ నీ అంత నీవు కోరుకొనే వరకు ఈ రవి కనిపించడు చకచకా నడుస్తూ ఆ మసక మసక చీకట్లో కనుమరుగయ్యాడు

భారంగా కాళ్ళీడ్చుకుంటూ ఇంటి ముఖం పట్టింది సరోజ

(ఇంకాఉంది)

బూస్ట్

రుచికరమైన శక్తి నిచ్చే పానీయం. రోజంతా అతను చురుగ్గా ఉండేందుకు.

ఈనాడు గెంతుతు ఎగురుతు హుషారుగా పెరుగుతున్న పిల్లల తరంలో మీ బిడ్డ కూడా ఒకరు అతను ఎప్పుడు కూడా రేకెట్ తో ఆడదామా, లేక బంతిని తన్నుదామా, కొత్త కొత్త ఆటలు ఆడదామా అన్న ఆత్రుతతో ఉంటాడు


స్కూలులో ఎంతగానో కష్టపడతాడు. అన్నింటి గురించి తెలుసుకోవాలన్న తన చురుకైన బుద్ధికి సంతృప్తి కలిగించేందుకు ఎక్కువగా చదువుతాడు లెఖ్ఖలు చేయడం కష్టమే అయినా, అందువల్ల అతనికి మానసిక ఆనందం ఉంటుంది అవును. ఈ రోజుల్లో మీ అబ్బాయిది ఉరకలు పరుగులు వేయవలసిన జీవితమే అతను సూపర్ ఫాస్ట్ రైలులా చకచకా అన్నీ చేసుకుంటూ ముందుకు సాగిపోతాడు

బూస్ట్—చాకొలెట్ రుచికరమైన శక్తి

మీ బిడ్డకు, రోజంతా పనులు జరిగిపోవడానికి శక్తి అవసరం బూస్ట్, పాలు, బంగారం రంగు గోధుమ, మాల్టెడ్ బార్లీ, కోకో వంటి శక్తి నిచ్చే పదార్థాలతో తయారైన రుచికరమైన పానీయం.


పాలల్లో కలుపుకొని త్రాగితే చాలా రుచిగా ఉండే బూస్ట్ మీ బిడ్డ రోజంతా చకచకా సాగిపోవడానికి కావలసిన శక్తి నిచ్చేందుకు, ప్రతి ఉదయం ఫలహారంతోబాటు త్రాగించేందుకు ఆదర్శప్రాయమైన పానీయం





బూస్ట్

చురుకైన జీవనానికి శక్తి నిచ్చే ఇంధనం.



HMM-9077 TEL

ఫాలాక్షుని డైరీ

పురుషత్వానికి చిహ్నం!

బవిరిగెడ్డం గుండెలమీద బాహుమూలలో నూ పురుషాంగం మీదా అతి దట్టమైన వెంట్రుక లుండడం పురుషత్వానికి నికార్సయిన నిర్ధారణ అనీ ముఖ్యంగా గడ్డం సరిగా పెరగని వానికి వెంట్రుకలు ముఖంమీద సన్నగా వున్న వానికి పురుషదారుఢ్యం అంతగా వుండదని విజ్ఞాన జ్ఞానులలో యీ విభాగానికి చెందిన వారు ఆ విభాగాలకు చెందిన పుస్తకాలలో అంటున్నారట

ఆర్ టి సి బస్సులో అగ్నిప్రమాదం!

హైదరాబాదు చిలకలగూడకు చెందిన 40 ఏళ్ళ యాదమ్మ ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తుండగా ఆమె కూర్చున్న సీటు క్రింద నున్న బ్యాటరిలోంచి అకస్మాత్తుగా మంటలు లేచాయట ఆ మంటలు ఆమె చీర నంటుకుని చూస్తుండగానే ఆమె వొళ్ళు కాలిపోయి ఆసుపత్రిలో చికిత్స పూర్వమే చనిపోయిందట

అభినవ ద్రౌపతి!

పీటర్ జోడ్ అనే వో వయ్యారిభామ అబినవ ద్రౌపది అని బిరుదు పొందిందట ఈమె మొదటి భర్త లండన్‌లో వో షిప్పింగ్ వ్యాపారి ఒనాసిస్ అట



రెండో భర్త ఆస్ట్రేలియాకు చెందిన పీటర్ జాన్సన్ అట మూడో ఆయన హాంకాంగ్‌లో వో పెద్ద హోటలు యజమాని లీ అట నాలుగో భర్త అమెరికాలోని వో స్కూలు హెడ్మాష్టరట అయిదో వ్యక్తి అమెరికాకు చెందిన పెట్రోలు వ్యాపారి ఆలిమస్టర్ అట- అయితే అలనాటి ద్రౌపది తన అయిదుగురు భర్తలకూ ఏక కాలంలో ఎవర్ని వదలకుండా భార్యగా వుంది- ఈ జోడ్ ఒకళ్ళ నొదిలి ఒకళ్ళను పెళ్ళాడింది- అంతే తేడా! అయితే యీ జోడ్ ఇంతటితో ఆగుతుందని భరోసా ఏమిటని ఆశావాదుల వాదన

టీకా మందులో కల్తీ!

శ్రీనగర్‌కు చెందిన వో స్కూలులో విద్యార్థులకు టీకాలు వేస్తే వారిలో 15 మంది విద్యార్థులు స్పృహతప్పి పోయారట ఆసుపత్రిలో చేరుస్తే వీరిలో వో ముగ్గురి పరిస్థితి మరి అధ్వాన్నంగా వుందట- హెల్త్ ప్రికాషన్స్‌లో కూడా డేంజరేనా!

కోర్టులో హత్య!

దోపిడీలు పిల్లల్ని ఎత్తుకుపోడాలు వంటి నేరాలలో పట్టుబడిన కల్యాణ్ ఆంటోని అనే వో నేరస్థుణ్ణి విచారణ కొసం బొంబాయి సెషన్స్ కోర్టుకు తీసుకు వస్తుండగా తమ గుట్టంతా బయట పడతాయన్న భయంతో అతని ముఠాలో వారే అతన్ని కాల్చి చంపేశారటా కోర్టులో నే

చెట్టెక్కి కూర్చున్న శోభనపు పెళ్ళికొడుకు!

సంబాల్‌పూర్ (ఒరిస్సా)కు చెందిన ఒక యువకుడు పెళ్ళయిన మొదటి రాత్రి శోభనపు గదిలోంచి ఎగిరి బయటకు దూకి ఆ వూరొదిలి పల్సపలి గ్రామానికి వచ్చేసి వో 50 అడుగుల చెట్టు ఎక్కి కూర్చున్నాడట అదేమి అని ప్రశ్నిస్తే తన భార్య శీలవతి కాదని తనకు మొదటి రాత్రి అనుభవంలో నే తెలిపోయిందని ఆమెకు మొదటి రాత్రి అనుభవం అది మొదలు కాదని అన్నాడట క్రిందకు దిగి రావోయీ మగడా అంటే రాను రానని వో నెల్లాళ్ళు అక్కడే తిష్టవేశాడట దింప ప్రయత్నిస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడట చివరకి పోలీసులెలాగో అతన్ని భూమ్మీదకు చేర్చారట

విషాన్నం తిని ఐదుగురు మృతి!

బళ్లారికి చెందిన ఉద్దమట్టి గ్రామంలో బీదసాదలకు అన్నదానం అని ఆరంభిస్తే అది తిన్న వారిలో ఐదుగురు వాంతులు చేసుకుని చనిపోయారట ఈ అన్నదానం ఏర్పాటు చేసిన 19 మందిలో యీ అయిదుగురూ కూడా వున్నారట వీరి చావుకు వారు తిన్న ఆహారంలో విషం కలసి వున్నదని తేలినా కారణమూ కారకులూ యింకా తేలలేదట

ఎత్తు తెచ్చిన అదృష్టం!


ఆర్విదాస్ శాబొనిస్ అనే యూరప్ దేశీయుడు బ్యాస్కెట్‌బాల్ ఆటగాడట అతని ఎత్తు ఎడడుగుల రెండంగుళాలట బంతిని ఎత్తి అవలీలగా అతను బ్యాస్కెట్‌లో పడేస్తూంటే మిగతా ఆటగాళ్ళు నోళ్ళు విప్పి నిర్ఘాంత పోతున్నారట ఇంతంత పొడుగున్న వారిని ముఖ్యంగా యీ ఆట ఆడ నివ్వరాదు

స్త్రీ సుఖం ఎరుగని న్యూటన్!

ప్రముఖ భౌతికశాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్ తన జీవితంలో స్త్రీ సుఖ మెరుగడట వయస్సులో వున్నపుడు బిడియం వల్లా కాస్త వయస్సు ముదిరాక స్త్రీని సంతోష పెట్టలేనేమోనన్న అనుమానం వల్ల ఆనక వయస్సు తప్పాక యిహ పనికి రానన్న నమ్మకం వల్లా ఆయన స్త్రీ సుఖానికి దూరమై పోయాడట నేను ప్రతిరాత్రీ కాళరాత్రిగా గడిపాను చాలా దురదృష్టవంతుణ్ణి నేను అని రాసుకున్నాడట

ఇద్దరి భర్తల భార్య!

జోగ్‌బాని శింగేశ్వర్‌కు చెందిన వో శివాలయంలో పెళ్ళి జరిపించ కూర్చున్న పురోహితుడు ఇద్దరు వరులను చూసి కొయ్యబారిపోయి ఒక పెళ్ళి



కూతురికి యిద్దరు పెళ్ళి కొడుకులకూ పెళ్ళి జరిపించే విధానం శాస్త్రం తనకు నేర్పలేదని వెళ్ళిపోయాడట కోడి కుంపటి లేనిదే తెల్లారదా ఏమి అన్న సామెతను మననం చేసుకున్న ఆ యిద్దరు పెళ్ళికొడుకులు తమకు తామే ఆ తంతు పూర్తి చేసుకున్నారట ఆనక ఆ దంపత త్రయం నేపాలుకు హనీమూన్‌కు వెళ్ళిపోయారట వారు ముగ్గురూ చిన్ననాటి స్నేహితులట మనిద్దరం యీమెనే పెళ్ళి చేసుకుందామని ఆ ఇద్దరూ అనుకునేవారట ఆమె వొప్పుకునేదట ఆ కోర్కె పెద్దయ్యాక కూడా వారు నిలుపుకుని పెళ్ళి చేసుకున్నారట □

లక్షల సరిగమలు

సుస్మితా రమణమూర్తి



శ్రీధర్ ట్రయిన్లో ప్రయాణం చేస్తున్నా ఆలోచనల విమానం ఎక్కి విలెన్ ఇండియా పర్యటన చేస్తున్నాడు. ప్రక్కనే కూర్చున్న శ్రీపతి ఆ రోజు పేపరు చూస్తున్నాడు.

ఇద్దరూ మంచి మిత్రులు. వేర్వేరు ఆఫీసుల్లో ఉద్యోగాలు వెలగబెడుతున్నా అద్దెకొంప మాత్రం ఇద్దరిదీ ఒక్కటే. నిముషాలు ముందుకి జరిగి పోతున్నాయ్. శ్రీధర్ ఆలోచనలింకా ఓ కొలిక్కి రాలేదు. పేపరు మడిచేసి కిటికీలోంచి ప్రకృతి దృశ్యాలను చూడ్డంలో లీనమైపోయాడు శ్రీపతి.

"బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది. అయిదు లక్షలతో ఏదైనా వ్యాపారం చేస్తేనో?..." ఆలోచనల విమానం దిగుతూ శ్రీపతిని అడిగాడు శ్రీధర్.

"నీ లక్షలన్నీ వ్యాపారంలోపెట్టి ఉద్యోగాలకి రాజీనామా చేశామే అనుకో! అదృష్టం బాగోలేకపోతే మనపని గోవిందా! చేతికో – చిప్ప – నెత్తికో గుడ్డ కూడా మిగలవేమో?..." శ్రీపతి.

"వడ్డీ వ్యాపారం చేస్తేనో?...?

"లక్షలన్నీ నెల్రోజుల్లో దివ్యంగా రెక్కలు కట్టుకుని ఎక్కడెక్కడికో ఎగిరిపోతాయ్. ఆ తర్వాత వడ్డీమాట దేవుడెరుగ్గాని అసలు కూడా గల్లంతయ్యే ప్రమాదముంది."

"మన బుచ్చిబాబు నవలలు పత్రికల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాయ్ కదా'

అవును

ఈ రోజుల్లో ఆడవారి నవలలకి మంచి గిరాకీ వుంది కదా?

"ఉంటే!?..."

"మనవాడి నవలలు ఓ మాంచి ఆడపేరుతో అచ్చేసి అమ్ముకుంటే కనకవర్షం కురుస్తుంది కదా?"

"నీ ఆలోచన బాగానేవుంది. కానీ... ఆల్రెడీ అంటే... పుస్తకాలు అచ్చేయించుకోడం – లైబ్రరీలకు – ముక్కు ముఖం తెలియని పుస్తకాల షాపు వాళ్లకు పుస్తకాల్ని అంటకట్టడంలాంటి "కళ" మనకి తెలియదుగన్క ఈ వ్యాపారం కూడా మనం చేయలేం!"

"అలా కొట్టిపారేస్తే ఎలారా? ప్రతి విషయం నిదానంగా – లోతుగా ఆలోచించగలిగే నీవుకూడా ఇలా వెంట వెంటనే కుంట బద్దలు కొట్టేస్తున్నావేం?"

శ్రీదర్ ప్రతిపాదనలన్నీ శ్రీపతి కొట్టిపారేసినందుకు చికాగ్గాఅసహనంగా వున్నాడు – శ్రీదర్

గురువుగారూ! మీవాడన్న మాటల్లో నిజం లేకపోలేదండి! దేనికైనా అనుభవం కావాలండి! కేవలం డబ్బుంటే సరిపోదు ముందూ వెనకా ఆలోచించకుండా ఏదైనా వ్యవహారంలోకి దిగితే చేతులు కాల్చుకోడ(వే అవుతుంది

అంతవరకూ వాళ్ల మాటలు మొదటినుంచి విన్న ఓ నడివయస్సాయన నోరు విప్పాడు

ప్రతివాడూ సలహాలిచ్చేవాడే

శ్రీదర్ విసుక్కున్నాడు – అతనివేపు గొణుక్కుంటూ

మీ లక్షలకి లక్షణ(మైన మార్గం నన్ను చెప్పమంటారా?

ఓ ప్రయాణీకుడు శ్రీదర్ శ్రీపతివేపు చూస్తూ అలా అడిగేసరికి

చెప్పండి అన్నట్టు అతనివేపు చూశారిద్దరూ

మీ లక్షల్ని బేంకులో ఫిక్సుడు డిపాజిట్ చేస్తే కొన్నివేల రూపాయలు వడ్డీ రూపంగా వస్తాయి కదా? మీ లక్షలకి రక్షణతో బాటు శ్రమపడకుండా వేలకివేలూ సంపాదించొచ్చు

మీ ఆలోచన బాగానేవుంది కాని రోజు రోజుకి రూపాయి విలువ పడిపోతోంది కదా? అలాంటప్పుడు డబ్బుని డబ్బుగా వుంచేకంటే ఏదో ఒకటి చెయ్యడ(వే మంచిది శ్రీపతి

అవునండోయ్! ఈ విషయం నా బుర్రకి తోచనేలేదు కరెక్ట్! ఎప్పుడూ డబ్బు డబ్బుగానే వుండిపోకూడదు అతని సమర్థింపు

బ్రహ్మాండమైన అయిడియా! ఈ అయిడియాకి తిరుగులేదు మంచి బిల్డింగ్ కట్టి ప్రయివేట్ స్కూలు నడుపుదాం మన విశాఖలో ఈ ఫీజు – ఆ ఫీజు – డొనేషన్ వగైరాలంటూ దండిగా డబ్బు వసూలు చేద్దాం విద్యావిదానంలాంటి లాభసాటి వ్యాపారం మరొకటి లేదు కదా? శ్రీదర్

ని అయిడియా బాగుంది కాదనను ఐతే

'లక్షల సరిగమలు'

కాలమాన పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించిన మీదటే ఇలాంటి పని చేయడం మంచిదని నా అభిప్రాయం! శ్రీపతి

డొంకతిరుగుడు మాని నీ అభిప్రాయం సూటిగా చెప్పొచ్చుగా? శ్రీదర్ విసుక్కున్నాడు

విద్యాదానం బిజినెస్‌కి రోజులు చెల్లిపోయాయ్ ఇప్పటి ప్రభుత్వం డొనేషన్లకి రద్దు చేసింది కదా? శ్రీపతి

ప్రతిదానికీ పుల్లవిరుపుగా మాట్లాడ్డం తప్పించి – నీది – అంటూ ఓ సలహా పారేసి వుద్ధరించకూడదూ? శ్రీదర్

ఇంకా నా బుర్రలో ఏ ఆలోచనా స్థిరంగా వుండలేదుగన్క నీ ఆలోచనల్ని ఓ వేపు ఖండిస్తూన్నా – మరోవేపు తీవ్రంగా ఆలోచిస్తూనే వున్నాను శ్రీపతి

గురువుగారూ! స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ పెట్టకూడదూ? పదిమంది నిరుద్యోగుల్ని ఆదుకోవచ్చుకదా? పాతికేళ్ల కుర్రాడు తనసలహా శ్రీదర్ మీదకు వదిలాడు

శ్రీపతి ఆలోచనల్లో పడ్డాడు


శ్రీదర్ శ్రీపతి ముఖంలోకి చూడసాగాడు

గురువుగారూ! నా సలహా మీరు పాటిస్తే నాకో చిన్న ఉద్యోగం ఇవ్వాలి సుమండి! బి ఏ పాసై మూడేళ్లవుతోంది మీరేం చేయమన్నా చేస్తాను ఇంటర్వ్యూల పేరుతో దేశసంచారం చేసే ఆర్థిక స్థోమత ఓపిక నాకు లేవు ఆ కుర్రాడి విన్నపం

సలహా వెనుకగల స్వార్థాన్ని గ్రహించిన శ్రీపతి మందహాసం చేశాడు

స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ – మంచిదేగాని ఈ వ్యవహారంకి కూడా ఎంతో అనుబవం కావాలి అంటూ ఆ సలహాని కొట్టిపారేశాడు శ్రీపతి

సొమ్మొకడిది – సోకొకడిది – అన్నట్టు డబ్బు ఆ గురుడిది – పెత్తనం ఈ గురుడిదిలా వుంది!"



కుర్రాడికి పెళ్లికానట్టుంది తన ఊహ నిజ(మైతే ఈ కుర్రాడు నెంబర్ వన్ పెళ్లికొడుకు! మాటతీరు వర్చస్సు చూస్తుంటే బ్రాహ్మలబ్బాయిలానే వున్నాడు మాట కలిపిచూద్దాం వివరాలు బయటపడొచ్చు ప్రక్కబెంచిమీద కూర్చున్న శాస్త్రిగారు వీళ్ల కబుర్లు ఆసక్తిగా వింటూ – అలా స్వగతంలో కొట్టుమిట్టులాడి చివరకు ఓ నిర్ణయానికి వచ్చి – బాబూ! నన్ను విశ్వనాథశాస్త్రి – అని పెద్దవాళ్లు – బాగా పరిచితులు విశ్వం అని పిలుస్తుంటారు నా అవతారం చూస్తున్న మీకు నేను బ్రాహ్మణ్ణని వేరే చెప్పనవసరం లేదనుకుంటాను? నాకు నలుగురాడ పిల్లలు ముగ్గురికి పెళ్లిళ్లయిపోయాయ్ నాలుగోదానికి సంబంధాలు చూస్తున్నాను ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంత కష్ట(వో మీకు తెలియంది కాదుగా? అసలే పెన్షన్ రాళ్లతో దొర్లుతున్న రోజులు నావి అంటూ తన సోది ప్రారంబించారు శాస్త్రిగారు

శ్రీపతికి శాస్త్రిగారి ఆంతర్యం అంతుపట్టటంలేదు

అయ్యా, శాస్త్రిగారూ! నా పేరు శ్రీదర్! బ్రాహ్మణ్ణి' కుర్రాణ్ణి! పైగా మీలా సంసారబంధం లేనివాణ్ణి! నాపై ఆదారపడినవాళ్లు దర్జాగా బ్రతికేయడానికి నా లక్షలున్నాయ్! అంటూ శ్రీధర్ తనను తాను పరిచయం చేసుకున్నాడు


గురువుగారూ! నాది విశాఖపట్న(వే! మనం ఒకరికొకరం తెలీకపోయినా ఒకే ఊరివాళ్లం కాబట్టి కాస్త చొరవ తీసుకుంటున్నాను మీరు కొనబోయే ఇంటిలో ఓ పోర్షన్ నాకు అద్దెకు ఇప్పించండి ఇప్పుడున్న ఇంటి యజమానితో గొడవ బరించలేక పోతున్నాను ఒక గదికి రెండొందలిస్తున్నా అద్దె పెంచాలని వాడొకటే గోల చేస్తున్నాడు. ఒకరు అర్థించారు

శ్రీపతి – ఆ గురుడన్నట్టు ఇల్లుకొంటే అద్దెలొస్తాయ్ అనేసరికి మీరిలానూ ఇల్లు కొనాలన్న నిర్ణయానికి వచ్చేరుగన్క మీకో సులబమార్గం చెబుతాను వినండి ఇల్లు అమ్మేవారికి – కొనుక్కునే వారికి మద్యవర్తులుంటారు అలాంటి వారికి ఇల్లు తాలూకు మంచి చెడ్డలు – పూర్వాపరాలు – వాస్తుధర్మంలాంటివి బాగా తెలుస్తాయ్! శాస్త్రిగారు సూచించారు

అంటే! ఓ మంచి బ్రోకర్ని ఆశ్రయించమంటారు? శ్రీపతి ప్రశ్న శ్రీధర్ కూడా అదే అబిప్రాయాన్ని వెలిబుచ్చాడు

మరో ముఖ్య విషయం చెబుతాను వినండి కొందరు లైసెన్స్‌డ్ బ్రోకర్స్ వుంటారు అలాంటి వారికి ప్రత్యేకంగా ఓ ఆఫీసు – ఫోను – బోర్డులాంటి హంగులన్నీ వుంటాయ్ నాలాంటి వాళ్లు వ్యవహారాల్ని చాకచక్యంగా చక్కబెట్టడానికి మాత్ర(వే విలువనిస్తారు అలాంటివాళ్లు ఇల్లు అమ్మేవారి దగ్గర – కొనుక్కునేవారి దగ్గర బాగా కమిషన్ గుంజుతారు నాలాంటివారు మాత్రం సంతోషంగా ఎవరే(మిచ్చినా పుచ్చుకుంటారు

అంటే మీరు బోర్డులేని బ్రోకరన్నమాట?



నెస్‌టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్‌టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు సుమారు 4 నెల్లవాడయేసరికి కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయ్యేట్టు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్‌టమ్ బేబి సిరియల్‌ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి పెట్టిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్‌టమ్‌తో మీ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-వీటిని నెస్‌టమ్‌తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో మీవారు తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్‌టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
Nestlé
Nestum
baby cereal
Rice
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్‌టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
/N/3800 TEL

అనుమానంగా అడిగాడు శ్రీపతి

అవుననట్టు తలూపారు శాస్త్రిగారు

వెదకబోయే తీగ కాలికే తగిలినట్టు సమయానికి మీరు ఎదురుపడ్డారు మాకు ఓ మంచి రోజున మిమ్మల్ని కలుస్తాం శ్రీపతి చెప్పాడు

మీరు వీలు చూసుకుని నన్ను అడ్రస్సులో కలియండి నే చేయగల సహాయం మీకు తప్పకుండా చేస్తాను అంటూ శ్రీదర్‌కి తన అడ్రస్సు కాగితం అందించారు శాస్త్రిగారు

రేపు ఆదివారం కదండి? రేపు మిమ్మల్ని తప్పకుండా కలుస్తాం! మరో పార్టీకోసం మీరు ఎదురు చూడకుండా వేమొచ్చేదాకా దయచేసి మీరు ఇంట్లో వుంటారు కదూ? శ్రీదర్ అర్థింపుగా అడిగాడు

మీరు మరి ఇంతలా అడగాలటండి? మరో పార్టీ ఏదైనావస్తే మా వాళ్ళని పంపిస్తాను అంటూ శాస్త్రిగారు అడ్రస్సు అడిగి రాసుకున్నారు

* * *

రండి రండి! మీ గురించే గంటసేపట్నుంచి ఎదురు చూస్తున్నాను ఇల్లు సులువుగా గుర్తుపట్టేరా? అంటూ శాస్త్రిగారు శ్రీపతికి శ్రీదర్‌కి కుర్చీలు చూపించారు

ఇక్కడికి పదడుగుల దూరంలో ఓ నాలు గిళ్ళున్నాయి మీరు చూస్తే మీ అభిరుచేమిటో నాకు తెలుస్తుంది వాటిలో ఏదైనా మీకు నచ్చితే సరేసరి! లేకుంటే మరోచోట చూపిస్తాను మీకు అనుకూలమైనఇల్లు కుదిర్చే బాధ్యత నాది అంటూ శాస్త్రిగారు ఇళ్ళ పంచాగం విప్పారు!

* * *

చూడండి! ఈ ఇల్లు బయటకు చూడానికి అంతబాగా లేకపోయినా లోపల మాత్రం బ్రహ్మాండంగావుంటుంది ఇదివరకు ఈ ఇంట్లో వుండేవారికి రెండునెలల క్రితమే భాగ్యలక్ష్మి బంపర్ వచ్చింది డాబా గార్డెన్సులో ఓ ఇల్లు కొనుక్కుని వెళ్ళిపోయారు ఈ ఇల్లు అమ్మే బాధ్యత నమ్మకం కొలది నామీదుంచారు ఎవరి అదృష్టం ఎలా

'లక్షల సరిగమలు'

వుందో? ఈ ఇంట్లో అడుగుపెట్టిన వేళావిశేషం బాగుంటే ఆ తల్లి మాలక్ష్మి మిమ్మల్ని వరించినా వరించొచ్చు అంటూ ఇంటి తలుపులు తెరిచారు శాస్త్రిగారు

అంతోటి అదృష్టం కూడానా? స్వగతంలా అనుకుంటూ శ్రీపతి ఇంట్లో ప్రవేశించాడు

శ్రీధర్ శ్రీపతిని అనుసరించాడు

క్రింద రెండు గదులు – మీదనో రెండుగదులు – దొడ్డి – బాత్రూం – కుళాయి అన్నీ వున్నాయి మీరెక్కడికి బయటకు వెళ్ళ నవసరం లేదు వాటర్ ప్రాబ్లెమ్ కూడా లేదు

శాస్త్రిగారు పురాణ పఠనం చేస్తుంటే ఇద్దరూ తమ ఎక్సరే కళ్ళతో ఇంటిని శల్య పరీక్ష చేయసాగారు ఓ మూల కాస్త గోకి చూసి – శాస్త్రిగారూ! మట్టిగోడల్లా వున్నాయండి!? ఆశ్చర్యంతో నోరు తెరిచాడు శ్రీదర్

చూడు బాబూ! ఈ చుట్టు ప్రక్కలున్న ఇళ్ళన్నీ అరవయ్యేళ్ళనాటివి ఆ రోజుల్లోని మట్టికుండే సత్తువ సిమ్మెంటుకి ఎక్కడుంది చెప్పండి?! శాస్త్రిగారు చెప్పారు

ఎంతకొ వుందండి? శ్రీదర్ అడిగాడు

ఒకటిన్నర చెబుతున్నారు ఒకటి పాతికదాకా చాలామంది అడిగి వెళ్ళిపోయారు మీకు నచ్చితే చెప్పండి ముప్పయికి సెటిల్ చేయించేస్తాను

నాలుగ్గదులేం సరిపోతాయి? మరో నాలుగైనా వుండకపోతే ఎలా?! ఓ పదిగదులుండె ఇల్లేదైనా చూడండి ఇంటిచుట్టూ తోట పెంచుకోడానికి స్థలం – చుట్టూ ప్రహరీ గోడ వుంటే మరి మంచిది రెండు దాటినా ఫర్వేదు రేటు విషయంలో పెద్ద పట్టింపులేదు కావాల్సింది మంచిల్లు! శ్రీధర్

శ్రీదర్ అభిప్రాయం విన్న శాస్త్రిగారు – మీ అభిప్రాయంతో బాటు – మీ రెంతలో వున్నారో కూడా తెల్సింది కాబట్టి – అలాంటి ఇళ్ళు చూపిస్తాను ఓ మూడ్రోజుల్తర్వాత రప్పించండి ఈలోగా బేరం చేసి వుంచుతాను చెప్పారు

మూడ్రోజుల్తర్వాతా? సోమ– మంగ – బుధ ఆం! లక్ష్మివారం మా కెలాగూ సెలవు ఆ రోజు ఉదయం తప్పకుండా వస్తాం వారి మాటలకు సరేనన్నారు శాస్త్రిగారు

శ్రీధర్ శ్రీపతి అక్కడ్నుంచి సెలవు తీసుకున్నారు

★ ★ ★ ★

ఏమండోయ్! శ్రీధర్‌గారూ! మిమ్మల్నేమిటి మధ్య తమ దర్శన భాగ్యమే కరువైపోయింది ఊర్లో లేరా?

అదేం లేదండి శాస్త్రిగారూ! తీరికలేక కలియ లేదు

మీ అభిరుచుల మేరకు సుమారో పదిళ్ళు చూశారు కదండి?. ఓ నాల్రోజుల్లో మీ అభిప్రాయం చెబ్తానని వెళ్ళిపోయి ఇరవైరోజులైనా మీరు కన్పించకపోతే ఇలా అమ అడగాల్సి వచ్చింది మరోలా అనుకోకండి అంటూ తన మనస్సులోని విషయం బయటపెట్టారు శాస్త్రిగారు

విషయం నాకు గుర్తులేక కాదు ఆ ప్రయత్నం మీదే వున్నాను రేపటికి తేలిపోతుంది అంటూ శ్రీదర్ వెళ్ళిపోయాడు సీరియస్‌గా

మరొకరి ద్వారా వ్యవహారం చక్క బెట్టేసుకున్నాడేమో? శ్రీపతి బాబుని కలిస్తే విషయం తెలుస్తుంది – శాస్త్రిగారి అంతరంగంలోని అనుమానం

★ ★ ★ ★


శ్రీపతిగారూ!


ఎవరూ? అంటూ తలుపు తీసిన శ్రీపతి నవ్వు ముఖంతో నిల్చున్న శాస్త్రిగార్ని చూసి కొన్ని క్షణాలు విస్తుపోయాడు

సరాసరి ఇంటికే రావాల్సినంత అవసర మేంవుంది!? ఇళ్ళవేట తర్వాత కలియలేదని ఇలా వేంచేశారా!?


శ్రీపతి ఓవేపు ఆశ్చర్యంతో తల మునకలవుతూ శాస్త్రిగార్ని ఆహ్వానించాడు

శాస్త్రిగారు కుర్చీలో కూర్చుంటూ శ్రీధర్ గురించి





ఈ·వేమన·పద్యాలు



వెఱవ వలె పాపములకును
వెఱవ వలెన్ ఋణములకును విశ్వములోనన్
మఱువ వలె పరుల నేరము
మఱువంగా వలదు మేలు మహిలో వేమా

అడగారు

పది నిముషాల క్రితఁవే బయటకు వెళ్ళాడండి! వాడి గురించి వచ్చారా? శ్రీపతి

వారి గురించి మీతో మాట్లాడ్డానికి వచ్చా బాబూ! శ్రీపతీ మరింత ఆశ్చర్య పోయాడు

మీ రిద్దరూ మళ్ళీ నా ముఖం చూళ్ళేదని - మీవాడు నా ద్వారా ఇల్లు కొంటే కొన్ని వందల రూపాయల్లు నీ కొస్తా యనిగాని కాదు నా ఆలోచన ఓ ముఖ్యఁవైన పనిమీద వచ్చానిక్కడికి

శాస్త్రిగారి అంతరంగాన్ని చదవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు శ్రీపతి

ఆ రోజు రైలులో కల్సినప్పుడే మీవాడి మీద నాకు సదభిప్రాయం ఏర్పడింది కులం ఒక్కటే కాబట్టి పర్లేదు ఈ పోటో మా అమ్మాయిది ఇంటర్ పాసైంది ఉద్యోగం కూడా చేస్తోంది-

ముగ్గురమ్మాయిలకు దివ్యంగా పెళ్ళిళ్ళు చేసిన నేను - ఈ రోజు ఆఖరుదాని జీతంరాళ్ళ మీద బ్రతికేస్తున్నానంటే - మీరు నా పరిస్థితేఁవిటో అర్థం చేసుకోగలరు

శాస్త్రిగారలా చెప్పుకు పోతున్నారు

శ్రీపతికి అంతా అయోమయంగా వుంది

శ్రీదర్ మీ మాట కాదనడని నాకు నమ్మకం అయిదువేలు కట్నం ఇవ్వగలను ఈ విషయాన్ని మీ వాడి చెవిలో వేసి ఒప్పించే బాధ్యత మీది ఈ విషయంలో మీరు తప్పకుండా సహాయం చేయాలి అంటూ శాస్త్రిగారు శ్రీపతి చేతుల్ని ప్రాదేయ పూర్వకంగా పట్టుకున్నారు

విషయం అర్థఁవై కూడా శ్రీపతి శాస్త్రిగారి ముఖంలోకి అయోమయంగా చూస్తుండి పోయాడు

శ్రీదర్ గురించి వీరికెలా చెప్పడం?

వీరి ఆలోచనలు ఇంత లోతుగా వున్నప్పుడు అసలు విషయం చెప్పకుండా ఎలా వుండడం?

విషయాన్ని ఎలా ప్రారంభించడం?

వీరి తాపత్రయం రేపో మాపో పెళ్ళి చేసేసేలా వుందే!?

శ్రీదర్ ఎన్నేళ్ళనుంచో రేపటి వెలుగు కోసం ఎదురు తెన్నులు చూస్తున్నాడని తెలియ జేయడఁవెలా?

డిగ్రీ పాసైయుండి కూడా మూడొందలకు చిరుద్యోగం చేస్తున్నాడని- తన స్వంతూరిలో తనపై ఆదారపడిన తలిదండ్రులు - తమ్ముళ్ళు - చెల్లాయిలు వున్నారని - వారి కనీసపు టవసరాన్ని తీర్చడం కోసం ఎంతో హైరాన పడుతున్నాడని వీరి కెలా చెప్పడం??

ఇంటద్దె కూడా కట్టుకోలేక తనింట్లో ఓ మూల పడుకుని ఎలాగోలా సర్దుకు పోతున్నాడని-

ఆల్గ్లిట్టర్స్ ఈజ్ నాట్ ద గోల్డ్ అని వీరికెలా తెలియ జేయడం?-

శ్రీధర్ కేవలం ఊహల పల్లకిలో విహరిస్తున్నాడని- కలల ప్రపంచంలో బ్రతుకుతున్నాడని-

చిరుద్యోగం కూడా తుమ్మితే ఊడే ముక్కులాంటిదని- ఎన్నో బాదలు- బాధ్యతలున్నా శ్రీధర్ కృంగి పోకుండా మంచి ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నాడని- ఎంతో మందిలా ఆకాశం మీద నుంచి ఒక్క రూపాయికే వర్షించే లక్షలకోసం ఆ అదృష్ట దేవత కృప కోసం పడిగాపులు కాస్తున్నాడని - వీరికి ముందే తెల్సి వుంటే వీరిలా ప్రత్యేకించి వచ్చేవారా?-


శ్రీధర్ మనస్తత్వం పరిస్థితి పూర్తిగా తెల్సుండి కూడా వాడి ప్రతి మాటకు అడ్డు తగిలినట్లు పైకి కన్పిస్తున్నా వాడి ప్రతిమాటకి తందానతాన అనడం తప్పటం లేదు అందువల్లే శాస్త్రిగారి కిలాంటి పరిస్థితి ఏర్పడింది

శ్రీపతి ఆలోచనలకి శాస్త్రిగారు అడ్డుగోడగా నిల్చి అన్నారు

ఎం బాబూ! లక్షాధికారైన కుర్రాడిని కేవలం అయిదు వేలకే తన్నుకు పోదాఁవన్నది ఈ ముసలాడి అత్యాశని ఆలోచిస్తున్నావా? శ్రీపతి శ్రీదర్ విషయం నిదానంగా బయటపెట్టి -

శాస్త్రిగారూ! వాడి లక్షల సరిగమలకు దయచేసి మన్నించండి అనే సరికి

శాస్త్రిగారు నోట మాట రాక నిలువు గుడ్లతో శ్రీపతి వేపు చూస్తుండి పోయాడు



అందరినీ ఆకర్షించే పెలికన్‌లు!

గూడ కొంగలను ఎంతో మంది చూసి ఉంటారు. వీటిని విశ్వవ్యాప్తంగా పెలికన్‌లని పిలుస్తారు. ఈ పక్షులు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనూ ఉన్నాయి. ముఖ్యంగా మధ్య రేఖ నుంచి ఆర్కిటిక్ వలయందాకా అంటార్కిటికా ద్వీపకల్పం చుట్టూ ఈ పెలికన్‌లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ పక్షులలో పది జాతులు అంతరించి పోగా ప్రస్తుతం ఏడు జాతులు ఉన్నట్లు అంచనా! ఈ జాతులలో కొన్ని వందల తెగలు ఉన్నట్లు విహంగ శాస్త్ర పరిశోధకులు చెబుతున్నారు. ఈ పక్షులన్నింటిని పెలికని ఫార్మిస్ క్రమంలో పెలికనిడి కుటుంబంలో ఉంచారు!

పెలికన్‌లు తెల్లగా కాని బూడిద రంగులో కాని ఉంటాయి. గోదుమ వర్ణంలో ఉండే పెలికన్‌లు కాలిఫోర్నియా తీర ప్రాంతాలలో అత్యధికంగా కనిపిస్తాయి. సాధారణంగా పెలికన్‌లు 127 నుంచి 180 సెం.మీ. ఎత్తుని కలిగి ఉంటాయి. రెక్కలు పొడవుగా విశాలంగా ఉంటాయి. పెలికన్‌ల తోకలు మాత్రం చాల కురచగా ఉంటాయి. మనిషంత ఎత్తు ఉండి రెక్కల్ని రెపరెపలాడ్చుకుంటూ తెడ్ల వంటి పాదాలని నేలపైన మోపుతూ నడుస్తూ పోతూ ఉండే పెలికన్ చూడ ముచ్చటగా ఉంటుంది. మనదేశంలో కనిపించే పెలికన్‌ని పెలికానస్ ఒనొక్రోటలస్ అని శాస్త్రీయ పరిభాషలో పిలుస్తారు! ఈ పక్షి మొట్టమొదట ప్రపంచంలోని ఏ ప్రాంతంలో ఉండేదో స్పష్టంగా తెలియడంలేదు. ప్రపంచ పర్యంతమూ ఈ పెలికన్‌లు ఉంటున్నప్పటికీ ఈ విషయం ఇంకా సందిగ్ధంగానే ఉంది.

సముద్రతీర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా నివసించే పెలికన్‌లలో నాయకత్వం ప్రశ్నలేదు. అపర్వ ప్రాయమైన దాంపత్యం అసలులేదు. ఒక మగపక్షి ఎన్నో ఆడ పక్షులతో జత కడుతుంది. అలాగే ఆడ పక్షి విషయం కూడా! అయితే మగ పక్షి ఆడ పక్షి కలిసి కొంతకాలం వరకూ కాపురం చేస్తాయి. ఏకాంతంగా ఉండే సముద్ర తీర ప్రాంతాలు, సాగర ద్వీపాలు, సముద్ర సరస్సులను కలిగి ఉన్న ఇసుక తిన్నెలు, మంచినీటి కొలనులు పరిసరాలు ఈ పక్షులను బాగా అలరిస్తాయి. అలాంటి ప్రదేశాన్ని ఎన్నుకొన్నాక మగపక్షి గూడు కట్టడానికి అనువైన స్థలాన్ని నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయం తీసుకొన్నాక దారినిపోయే ప్రతి ఆడపక్షిని అది ఆహ్వానిస్తుంది. దీని ఆహ్వానాన్ని మన్నించి ఏదో ఒక ఆడపక్షి దరి చేరుతుంది. తరువాత ఈ రెండు పక్షులూ కలిసి నేలమీద కాని పొదలలో కాని గూడు వంటి నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకొంటాయి. అక్కడ అవి అన్ని పక్షుల మాదిరే సంతానోత్పత్తి ప్రక్రియను నెరపుతాయి. ఆడపక్షి గర్భం ధరించాక 20 నుంచి 35 రోజుల లోపల గ్రుడ్లని పెడుతుంది. సాధారణంగా 24 గంటల వ్యవధిలో 3 నుంచి 5 గ్రుడ్లని పెడుతుంది. అరుదుగా ఒకే గ్రుడ్డుని పెట్టిన సందర్భాలు కూడా ఉన్నట్లు పరిశీలనలు తెలుపుతున్నాయి. ఈ గ్రుడ్లు కోడి గ్రుడ్లంత పరిమాణంలో ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి! మామూలుగా ఆడపక్షి శరీరం బరువులో గ్రుడ్డు బరువు 2 శాతానికి మించి ఉండదు! ఈ గ్రుడ్లు 4 5 వారాల తరువాత పొదుగుతాయి. వాటిలో నుంచి చిన్న పెలికన్‌లు వెలుపలికి వస్తాయి. పిట్టకి రెక్కలు ఎదిగి ఉండవు. ముక్కు కూడా బలంగా ఉండదు. స్వయంగా ఆహారాన్ని సంపాదించుకొనే శక్తి ఉండదు. ఈ చిన్న పిల్లల్ని వాటి తల్లితండ్రులే కాపాడుతాయి.

ఈ పిల్లలు 8 వారాల నుంచి 17 వారాలలోపు బాగా పెరుగుతాయి. కొనదేలిన పటిష్టమైన ముక్కు, గొంతు క్రింది భాగంలో సంచి వంటి భాగము, పొడవైన మెడ, విశాలమైన రెక్కలు, తెడ్ల వంటి పాదాలు మొదలైనవన్నీ సమకూర్చుకొని అందమైన ఆకర్షణీయమైన పెలికన్‌లుగా రూపుదాల్చి స్వతంత్రంగా బ్రతకగల స్థాయిని అతి త్వరలో పొందుతాయి. 8 నెలల వయస్సుకే జతలు కట్టడం కూడా నేర్చుకొంటాయి! మామూలుగా చలికాలంలో ఈ పక్షులు ప్రత్యుత్పత్తి ప్రక్రియను విరివిగా నిర్వహిస్తాయని పరిశోధకులు అంటున్నారు. సార్వత్రికంగా పక్షులన్నింటిల్లోనూ ఈ లక్షణమే 90 శాతం దాకా గోచరించడం ఒక విశేషం! మనిషి విషయం మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉండడం ఆశ్చర్యాన్ని గొలిపే మరో విశిష్టాంశం!


పెలికన్‌లు ప్రధానంగా సాగరతీర నివాసులు. మంచినీటి సరస్సుల పరిసరాలలో నివసించే తెగలు కూడా ఉన్నాయి. చేపలు, పీతలు, నత్తలు ఇవి ఇష్టపడే ఆహారపదార్థాలు! వీటి ఈకలు పాతవై రాలిపోతే క్రొత్తవి వస్తాయి. ఈ పక్షులకు సంబంధించి ఇదొక విశిష్ట లక్షణంగా శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఇలా జీవిత కాలంలో 2 3 సార్లు జరగవచ్చు. సాధారణంగా ఏ పక్షులూ బ్రతకనంత ఎక్కువ కాలం ఇవి బ్రతుకుతాయి. 16 సంవత్సరాలకు తక్కువ లేకుండా 30 సంవత్సరాల వరకు ఇవి బ్రతక గలుగుతాయి. స్త్రీ పురుష పక్షులు ఒకే విధంగా ఉంటాయి. కొన్ని తెగలలో అయితే లింగ భేదాన్ని రంగుల వ్యత్యాసాలని బట్టి గుర్తించవచ్చు. అయితే ఈ పద్ధతి సరైనది కాదు. పక్షి ఉపరితలంలో అధోముఖంగా ఉన్న దేహ భాగాన్ని మృదువుగా నొక్కితే క్లోయికా రంధ్రం వద్ద మగపక్షి అయితే మేహనం కనిపిస్తుంది. అలా కనిపించకపోతే ఆడ పక్షే అని నిర్ణయించవచ్చు. మొత్తం మీద లింగ నిర్ణయం చేయడం అంత సులభంగా పూర్తికాదు.


పెలికన్‌లు వేసే రెట్టలో నత్రజని అత్యధికంగా ఉంటుంది. ఈ రెట్టని ఎంతో విలువైన ఎరువుగా అన్ని దేశాలలోనూ వాడుతున్నారు. పెరూ ప్రాంతంలో 1960లో ఈ పక్షులు వేసిన రెట్ట 1 80 000 టన్నులు ఉన్నట్లు అంచనా! ఈ ఎరువుని ఉపయోగిస్తే పైరానీలు, వేరుశనగలు, బంగాళాదుంపలు, టొమాటోలు విరగబడి కాస్తాయని పరిశీలనల్లో వెల్లడయింది. ఈ పక్షుల రెట్టను సంగ్రహించడానికి మరింత విశదంగా పరిశోధించడానికి వీలుగా కాలిఫోర్నియా ప్రభుత్వం వారు భారీయెత్తున నిధులను కూడా కేటాయిస్తున్నారు. ఈ ఎరువు తతిమ్మా దేశాలకు ప్రాకుతున్నా మనదేశంలో పెద్దగా కదలిక కనిపించడంలేదు.

ఇలాగ పెలికన్‌లు అందంతో ఆకర్షణతో మనుష్యులని అలరించడమే కాకుండా పరోక్షంగా ఎంతో సేవ కూడా చేస్తున్నాయి. ప్రకృతిలో జీవుల మధ్య సున్నితమైన సంబంధ బాంధవ్యాలు ఉంటాయని చెప్పడానికి ఈ పక్షుల ఉదంత మొకటి చాలు!

—డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

ఫోటో పి. నగేష్ కుమార్


సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు
"గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads 2107 Tel



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

ఉదయం అతను కంపెనీకి వెళ్ళిన క్షణం నుంచి కాలం కదలలేదు

మధ్యలో ఒకసారి ఫోన్ చేసి సరదాగా పల్కరించాలి అనిపించింది

మళ్ళీ అంతలో నే సందేహంతో ఆగిపోయింది

అయినా మనసులో కలకలం తగ్గలేదు

సాయంత్రం ఎప్పుడు అవుతుందా? అని ఎదురు చూసింది

ఎన్నడూ లేంది ప్రత్యేక శ్రద్ధతో అలంకరించుకుంది

కలలో కరుగుతు క్షణం ఒక యుగంగా భర్త కోసం నిరీక్షించింది

కాని

చివరికి ఏం జరిగింది?

ఆశాసౌధం కూలిపోయింది

కళ్ళనిండా నీళ్ళు నిండి జలజలా చెంపలమీద జారిపోతుంటే గభాల్న వంట గదిలోకి వచ్చేసి గోడ వారగా కూర్చుండిపోయింది

ఆటు పోటుతో వున్న సముద్రంలా మనసంతా ఘోష పడుతూంది

ఆ గులాబి చెట్లు సంధ్య స్మృతి చిహ్నంగా నాకు మిగిలాయ్ నేను తప్పించి వేరెవ్వరూ ఆ పూలు కోసినా సహించేది లేదు

భర్త మాటలు గంట కొట్టినట్లు గుండెల్లో మారుమ్రోగాయ్

హుఁ

జరిగిన కథ 13 ప్రభాకర్‌కి తన పిల్లల్ని ప్రేమగా చూస్తున్న సీతంటే అభిమానం ఏర్పడుతుంది ఆమెపై తనకి గల మమకారం పైకి వ్యక్తం చేస్తే ఆమెకి లోకువయి పోతానేమోనని అతని భయం సీతను చూడటానికి సీత తల్లి ఊర్నించి వచ్చింది తల్లి ప్రవర్తన సీతకు చీకాకు కలిగిస్తుంది తల్లి ఊరు వెళ్ళటంతో వాన వెలిసినట్లయింది సీతకి రోజులు గడిచేకొద్దీ ప్రభాకర్ సీతల మధ్య తియ్యని అనుబంధం ఏర్పడుతోంది సీతకు నగలు చీరలు తెచ్చి ఇచ్చి ప్రేమతో దగ్గరకి తీసుకుంటాడు ప్రభాకర్ భర్త అపురూపమైన ప్రేమ సీత గుండెపై స్వాతి జల్లులా కురిసింది కాని భర్త హఠాత్తుగా అన్ని చీరలు నగలు ఎందుకు కొని ఇచ్చాడో అర్థం కాలేదు సంధ్య స్మృతి చిహ్నంగా మిగిలిన ఎర్ర గులాబీలను సీత కోసిందని ఆ పూలు కోస్తే తను కొయ్యాలి కానీ వేరెవ్వరూ కొయ్యడానికి లేదని కఠినంగా చెప్తాడు ప్రభాకర్ సీత స్తంభీభూతురాలయింది ఆ ఉదయమే తనకి తానై సాయంత్రం సినిమాకెళ్దామని భర్త చెప్పిన మాటలకామె హృదయం తియ్యగా స్పందించింది

అయితే ఆ విషయం ఇంతకు ముందే తనకి ఎందుకు హెచ్చరించలేదు?

గార్డెన్‌లో పూసే అన్ని రకాల పూలు తెంపినట్లే వాటిని తెంపింది

అది అతనికి నచ్చకపోవచ్చు

కాని ఆ విషయం మృదువుగా చెప్పవచ్చుకదా?

చెప్పందే తనకి ఎలా తెలుస్తుంది?

పొరపాటున కోసింది

ఆడపిల్ల సహజమైన కోరికతో ఏదో మనసు పడి తెంపింది అన్న కనీస కనికరం అయినా లేకుండా ఎంత వాడిగా మాటలు విసిరాడు?

ఏనుగు చచ్చినా బతికినా పది వేలే అన్నట్లు బ్రతికున్న భార్య కంటె చచ్చిపోయిన భార్యమీద మోజు ఎక్కువ!

హుఁ ఇంకా నయం తన తోటలో గులాబీల వరకే నిషేధం పెట్టాడు అధికారం వుంటే ప్రపంచంలో ఏ ఆడపిల్లా ఎర్ర గులాబీలు పెట్టుకోవటానికి వీలు లేదని శాసనం చేసేవాడేమో! దీని కంతటికి కారణం డబ్బు! మనిషిని నిలబెట్టినా పడగొట్టినా ఆ డబ్బే కారణం!

అతను ఈరోజు అంత మాట తనని అనగలగటానికి తను నోరు మూసుకుని ఆ అవమానం భరించటానికి గల కారణం కూడా ఈ డబ్బే

లేకపోతే ఆ సంధ్య అతనికి భార్య!

తనూ అతనికి భార్యే! కాని ఆమెని నెత్తిమీద పెట్టుకుని తనని పురుగుని విదిల్చినట్లు విదిలించటానికి కారణం ఏమిటి?

డబ్బు! ధన గర్వం

తన భర్త ప్రభాకర్‌లో వున్నది కూడా ఆ ధన గర్వమే

ఆ అహంభావమే

ఈ ప్రపంచం అంతా తనకి దాసోహం అన్నట్లు ఎట్లా నడుస్తాడు రివిగా? తన తండ్రి నడిచేవాడు ఈ లోకంలోని బరువు బాధ్యతలు అన్నీ తన భుజాలమీదే మోస్తున్నట్లు నవ నాడులు కృంగినవాడిలా

కారణం ?

డబ్బు!

అట్లా ఆలోచిస్తే సీతకి డబ్బంటే అసహ్యం పుట్టింది ధనవంతులమీద ద్వేషం పెరగసాగింది

అంతేకాదు

భర్త అంటే విరక్తిలాంటి భావం ఏదో మనసులో పొడసూపింది

మనిషిని నిమిషాలమీద నెత్తికి పెట్టుకుంటాడు

మరుక్షణం కిందికి తోసి పారేస్తాడు

ఏ క్షణాన నవ్వుతాడో ఏ క్షణాన కళ్ళు కోపంతో ఎర్ర చేస్తాడో తెలియదు

ఏమిటి ఈయన విచిత్ర మనస్తత్వం?

ఎట్లా అర్థం చేసుకోవాలి?

అయినా

అసలు ఆయన ఒక్కడికేనా ప్రేమ మనసు వున్నది

ఇంకెవ్వరికి ఆ రెండూ వుండవు అనుకుంటాడా?

కుక్కని జూ(అని పిలిస్తే దగ్గరికి వస్తుంది

ఛీ అని కసిరి కొడితే దూరంగా పోతుంది

అతని దృష్టిలో ఈ సీత కూడా అంతేనా?

ఆ రాత్రంతా సీత మనసు కన్నీరు కారుస్తూనే వుంది

తర తరాల స్త్రీ వేదనకి అసహాయతకి ప్రతీకగా ఆమె అంతరాత్మ ఘోష

* * * * * * *

పై సంఘటన జరిగాక సీత పూర్తిగా మ్రాన్పడి పోయింది

ఆమెలోని చైతన్యం అంతా నశించి పోయింది

తొలి వసంతంలో అప్పుడే చిగిర్చి పూత ఎండెకి వచ్చిన చెట్టు పెను గాలి తాకిడికి మోడుగా మారినట్టు సీత హృదయం శూన్యం అయిపోయింది

తిరిగి ఆమెలో ఏకాకిత్వం ఒంటరితనం చోటు చేసుకొన్నాయి

ఆ బాధ ఎవ్వరికి మనసు విప్పి చెప్పుకోలేనిది

కాని పై సంఘటన ఆమెలో తీవ్రమైన మార్పుని తీసుకు వచ్చింది

అది కేవలం చిన్న విషయమే కావచ్చు

జీవితాంతం బాధ పడి కృంగి పోవాల్సినంత పెద్ద సమస్య కాకపోవచ్చు

కాని–

సీత అతి సున్నితమైన మనసుమీద మానని గాయంగా నిలిచి పోయింది

ఆ తరువాత ఆ ఇంట్లో ఆమె ఒక యంత్రంగా మారిపోయింది

ఆమె ఏనాడూ తన ఇష్టానికి ఓ విలువ ప్రత్యేకత ప్రదర్శించుకో లేదు

ఏ చిన్న విషయంలోనూ స్వతంత్రం తీసుకోలేదు

ఆ ఇంట్లో ఫ్యాన్ టి వి ఫ్రిజ్ గ్రైండర్ లాగానే తను ఒక మిషన్‌లా మారిపోయింది

ప్రభాకర్ ప్రత్యేకం ఎలిచి నీకు అని కొటాయించి చెప్పిన వాటనే వాడుకోసాగింది

సీతలో వచ్చిన మార్పు స్తబ్దత ప్రభాకర్ గమనించి కూడా పట్టనట్టు వుండిపొయ్యాడు

ఆ రోజు తను తొందరపడి నోరు జారాడేమో? కాస్త మృదువుగా చెప్పి వుండవలసిందేమో అన్న పరివర్తన అతనిలో కలగకపోలేదు

కాని ఎందుకో ఎంత మరిచిపోదామన్నా సంధ్య తలపులు అతన్ని వీడిపోవటం లేదు మరణించినా తనివి తీరని మమకారంతో సంధ్య కోసం అతని మనసు తపన పడుతూంది

ఆ తపనే అతడ్ని ఉన్మత్తుడ్ని చేస్తుంది

సంధ్య చనిపోయింది ఆమె తన కిక లేదు కాని ఆ వ్యదని మరిచిపోవటం ఎలా?

* * * * * * *

రాత్రి

చీకటి చిక్కగా వుంది

సమయం పదకొండు గంటలు కావస్తుంది

ప్రబాకర్ క్లబ్‌కి వెళ్ళి అట్నుంచి అటే ఫ్రెండ్స్‌తో డ్రింక్ పార్టీ ఎంజాయ్ చేస పదకొండు గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చాడు

పీపా నిండినట్టు కడుపంతా ఫారిన్ లిక్కర్‌తో నిండిపోయింది

శరీరం అంతా మొద్దు బారింది

అయినా గుండె మంట చల్లారలేదు

అ శాంతి!

తగని అశాంతితో మనసంతా కలకబారిపోయింది

సంధ్యని వెంటాడి వేధించే ఆమె జ్ఞాపకాలని మర్చిపోవాలని ఎంత ప్రయత్నించినా సాధ్యం కావటం లేదు

సీత ఎర్ర గులాబి పూలు కోసి జడలో పెట్టుకుంది

కాని అంతమాత్రానికే తను అంత దారుణంగా ప్రవర్తించాల్సిన పని లేదు

నెమ్మదిగా మృదువుగా చెప్తే బాగుండేదేమో' అనిపిస్తుంది

కాని

ఎందుకో తన మనసు తన అదుపులో వుండదు

అకారణంగా వశం తప్పుతుంది

దానికి కారణం సంధ్య మరణం కావచ్చు

తనకి తెలియకుండానే తన మనసు నెమ్మదిగా సీత వైపు ఆకర్షించబడటం కావచ్చు

అది సంధ్యకి అన్యాయం చెయ్యటంకాదా?

సీత

సంధ్య

ఇద్దరిలో ఏ ఒక్కరికి న్యాయం జరగాలన్న మరొకరికి అన్యాయమే జరగుతుంది?

ఇందులో ఎవరికి న్యాయం చెయ్యాలి?

ఎవరికి అన్యాయం

ఊహు(ఇద్దరికి న్యాయం చెయ్యాలన్నదే తన తపన తనవల్ల ఎవరికి అన్యాయం జరగకూడదు

కాని అదెలా సాద్యం?

ఎంత ఆలోచించినా ప్రబాకర్‌కి తోచటంలేదు తన నిస్సహాయతకి తనపై తనకే అక్కసు సంధ్యని మరిచిపోయి పరిస్థితులతో రాజీ పడాలని కల్లాకపటం లేని సీతని ఆదరించాలని ఎప్పటికప్పుడు అనుకుంటాడు కాని

సాధ్యపడటం లేదు

సంధ్యని తను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు ఆమె అంటే తనకి తగని మమకారం వుంది

కాని ఈ మధ్య సీత పట్ల కూడా మనసు ఆర్ద్రం అవుతూంది



జీవితం చేజారిందా

సంధ్య వున్నప్పుడు స్వర్గం అనిపించిన ఇల్లే ఆమె మరణం తరువాత నరకంగా మారింది తన పిల్లలు దిక్కులేని వాళ్లు అయ్యారు కాని తిరిగి సీత రాకతో మరుభూమి మల్లెతోట అయ్యింది

ఒడ్డున పడ్డ చేపల్లా గిజగిజ లాడిన పిల్లలు తిరిగి నీటిని చేరినట్టు హాయిగా ఆనందంగా వున్నారు

ఇంటిని స్వర్గసీమని చేసింది సీత దీనికి ఆమె నిండైన వ్యక్తిత్వం ఓర్పు సహనం మంచితనం కారణం!

అందుకే ఎంత వద్దు అనుకున్నా అతనికి తెలియకుండానే మనసు ఆమె పట్ల అనురాగ పూరితమవుతూంది

కాని మరొక ప్రక్క సంధ్యకి అన్యాయం జరుగుతూందేమో తమ ప్రేమ సమాధి అవుతూందేమో అన్న భావన అతన్ని వేధిస్తూంది

ఆ కారణంచేత ఈ విరుద్ధ భావాల సంఘర్షణలో తను సహనాన్ని కోల్పోతున్నాడు

ఎప్పటికప్పుడు తన ప్రవర్తన్ని సరిదిద్దుకోవాలని మనసు అదుపు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు

కాని సాధ్యపడటం లేదు

భారంగా నిట్టూర్చాడు ప్రభాకర్

* * * * * * *

రంగ్ రంగ్

అర్ధరాత్రి

గడియారం రెండు గంటలు కొట్టింది

చీమ చిటుకుమన్నా వినిపించేటంతటి నీరవ నిశ్శబ్దం ఎల్లెడలా అలుముకుంది ప్రభాకర్‌కి నిద్ర పట్టటం లేదు

పడకలో అసహనంగా అటు – ఇటు పొర్లుతున్నాడు

మనసు బావుండ లేదు

అశాంతి

నెమ్మదిగా మంచం మీంచి లేచి బాల్కనీలోకి వచ్చాడు

పౌర్ణమి రోజులు కావటంతో వెన్నెల వెండిజల్లెడ పడుతున్నట్టు నింగినుంచి కారుస్తోంది

ఆ వెన్నెలలో తడుస్తూ ప్రకృతి ఆదమరచి నిద్రపోతూంది

బాల్కని గోడలనిండా అల్లుకున్న పాసిఫ్లవర్ తీగెల మీంచి చల్లగా గాలి తెరలు తెరలుగ వీస్తూంది

ఆ గాలితో పాటు సన్నటి పూల పరిమళం శరీరాన్ని మృదువుగా తాకుతోంది

ప్రభాకర్ నెమ్మదిగా గది తలుపులు తెరచుకుని గార్డెన్‌లోకి నడిచాడు

కింద గులాబీ మొక్కలు మీద వెన్నెల పడి అరచేతి వెడల్పుతో వున్న పూలు అందంగా మెరుస్తున్నాయి

ఆ గులాబీ తోటలో సంధ్యతో కల్సి రాత్రులు గంటలు గంటలు గడిపేవాడు ఆనందాన్ని పంచుకునేవాడు

ఎన్ని తియ్యని అనుభూతులు

ఎన్ని స్మృతుల పరిమళాలు

తల్చుకుంటే అదంత నిన్న మొన్నటి అనుభవం లాగే మైమరపిస్తోంది

ఎలా మరిచి పోవటం?

వేదనగా కళ్లు మూసుకున్నాడు

అతని మనసులో తియ్యని గతం లీలగా కదిలింది

ఆ రోజు

* * * * *

సంధ్య లేత గులాబీ రంగు షిఫాన్ చీరలో చాలా అందంగా ముస్తాబై కాలేజికి వచ్చింది

కొద్దిగా జువలరీ కూడా పెట్టుకుని ప్రత్యేకంగా అలంకరించుకుంది

లంచ్ బ్రేక్ లో ప్రభాకర్‌ని రెస్టారెంట్‌కి తీసుకెళ్లి స్వీటు తినిపించింది

ఏంటి విశేషం?

'కనిపించటం లేదూ? నా బర్త్‌డే! డ్రెస్ ఎలాగుంది?

రెప్పవెయ్యకుండా రెండు నిమిషాలసేపు అలాగే ఆమె కళ్ళ లోకి చూశాడు

ఆమె లేత అందాల్ని చూపులతో నే గ్రోలుతున్నట్టు అన్నాడు

చాలా బాగుంది

ఊఁ ? తియ్యగా నవ్వింది

'ఊఁ ! అలాగే నవ్వుతూ తలూపాడు

నాకు ఈ లైట్ రోజ్ అంటే చాలా ఇష్టం రియల్లి ఐ లవ్ దిస్ కలర్

నిజంగా!?

ఎస్

అయితే నేను కూడా ఓ డ్రెస్ కొని ప్రెజెంట్ చెయ్యనా?

వద్దు

అదేం?

మొన్న షాపింగ్‌చేసి ఆరు చీరలు కొన్నాను అన్ని రోజ్ కలరే! కాటన్ ఆర్గండి షైనా సిల్కు జార్జెట్ పట్టు ఇదిగో ఈ షిఫాన్ డిజైన్స్ మాత్రం వేరు

బాప్‌రే? తమాషాగా గుండెలపై చెయ్యి పెట్టుకుని కళ్ళు తిప్పాడు

నిన్నుచేసుకునేవాడు ఆరిపోతాడు అప్పుల్లో మునిగిపోతాడు

తియ్యగా నవ్వింది

నన్ను చేసుకొంటానని తెగ పోజులు కొడుతున్నావ్ కదా? మరి ఆలోచించుకో మా నాన్న లాకియిర్ తెలుసా?

నేను మిలియనియర్‌నిగా? పైగా ఒక్కడే కొడుకుని

ఊఁ ?

'ఊఁ !

జలతరంగిణిలా వాళ్ల ఇద్దరి నవ్వులు శృతి

ప్రభాకర్ సంధ్య చేతిని అందుకుని మృదువుగా పెదాలకి ఆన్చుకుని ముద్దు పెట్టుకున్నాడు


సంధ్యా! ఇంక ఈ హాస్యాలు చాలు ఈ రోజు నీకు ఏం గిఫ్టు కావాలో అడుగు? ఏదైనా కోరుకో తీరుస్తాను రోజాల మహలు కట్టించనా? గులాబీ పన్నీరుతో జలకమాడించనా? అత్తరు పరిమళాలు అందించనా?


నా సంధ్యకోసం ఏం చెయ్యను?

'కవిత్వం చాలు అడగనా?

ఊహుఁ అడగటం కాదు

మరి!?




ఆశ్చర్యంగావుందే - మీరు
పనిచేస్తున్న కంపెనీసిమెంటు
బదులు నాగార్జున సిమెంట్
వాడుతున్నారే!
నిజం చెప్పాలంటే
నామటుకు నేను ఇల్లుగట్టిగా
కట్టుకోవాలనుకుంటున్నానండీ!
అదీ అసలు కారణం!
MAM-23

జీవితం చేజారిందా

ఆజ్ఞాపించు

మళ్ళీ చిన్నగా తియ్యని నవ్వు

తీరాచేస అడిగాకా కాదనవు కదా?

అంటే తల తీయించండి దేవి!

అయితే సెలవిస్తున్నాను మి ఇంట్లో ఒక ప్రక్కంతా గులాబీల తోట వేయించాలి అందులో రకరకాల గులాబీ అంట్లు నర్సరిస్‌నుంచి తెప్పించి నాటించాలి నేను తప్పించి ఇంకెవ్వరూ ఆ పూలు కొయ్యకూడదు

సగను దరించకూడదు

చిత్తం

సంద్య కళ్ళు పెద్దవి చేసింది

చిత్తం అనగానే సరిపోదు నేను తప్పించి ఆ పూలు ఎవ్వరూ కొయ్యరాదు అంటున్నాను వినిపించిందా?

వినిపించింది

ప్రబా! నేను సీరియస్‌గా అడుగుతున్నాను అలా మెయిన్‌టయిన్ చెయ్య గలిగితేనే వాగ్దానం చెయ్యి నాకు గులాబీలు అంటే అందున రెడ్‌రోజ్ అంటే చాలా ఇష్టం నా బర్త్‌డే కానుకగా నీవు నా కోరిక తీర్చగలవా?

ఆమె చాపిన చేతిని గట్టిగా పట్టుకుని అన్నాడు

నిజం సంద్యా! ఈ ప్రబాకర్ వట్టిమాటలు చెప్పేవాడు కాదు నువ్వే చూస్తావుగా మన ఇంట్లో ఎంత చక్కటి గులాబీ అంట్లు నాటిస్తానో ఎన్ని రకాలు పూలు పూయిస్తానో సంధ్యా! ఇది మరీ పెద్ద కోరిక కాదు అసాధ్యం అంతకంటే కాదు కాని నీ కోరికలో ఒక ప్రత్యేకత వుంది ఆ ప్రత్యేకతని నేను నిరూపిస్తాను ఆ తోట అందులో పూలు నీ కోసం నువ్వు తప్పించి వేరెవ్వరు ఆ పూలు కొయ్యరు మన ప్రేమకి నిదర్శనంగా ఆ తోట కలకాలం పచ్చగా వుంటుంది సరేనా?

నిజంగా? మెరిసే కళ్ళతో చూసింది సంధ్య

నిజంగా!

మరి ఒకవేళ నేను ఆ పూలు కొయ్యను అనుకో అప్పుడు?

ప్రబాకర్ కనుబొమలు ముడుచుకున్నాయి

ఎందుకు కొయ్యవ్?



ప్పు అసలు వూరికే మాట వరసకి అంటున్నాను నేను కొయ్యను అనుకో నేను లేను అనుకో అప్పుడు ఆ తోట మాట ఏమిటి?

అసలు నువ్వు లేకుండా కొయ్యకుండా ఎలా వుంటుంది? మనిద్దరం పెళ్ళి చేసుకుంటాం కల్సి ఆ బంగళాలో వుంటాంకదా?

సంధ్య వహౌనంగా రెప్పలు అల్లార్చింది

నిజమే కాని అసలు వూరికే జస్ట్‌ఫర్ ఇమాజిన్‌కోసం అడుగుతున్నాను నేను లేకపోతే ఆ తోటమాట ఏమిటి?

మబ్బు క్రమ్మిన చందమామలా ప్రబాకర్ మొఖం కొద్దిగ అప్రసన్నంగా అయ్యింది

ఏమి లేదు అలాగే మంచి పోషణతో చెక్కు చెదరకుండా వుంటుంది కోస్తే ఆ పూలు నువ్వే కొయ్యాలి నీ సగలోనే అలంకరించబడాలి లేని నా డు అవి అలాగే చెట్టుకి ఎండి రాలిపోతాయి సరేనా? ఆవేశంగా అతను ఆ మాటలు చెప్తుంటే చిరునవ్వుతో అలాగే వింటు వుండిపోయింది సంద్య

*   *   *   *

ఎంత తియ్యటి రోజులు అవ్వి?

ఎంత మదురమైన స్మృతులు?

అవన్ని కేవలం ఇప్పుడు తలపులుగా మిగిలిపొయ్యాయి

సంధ్య ఏ ముహూర్తాన ఆ మాట అందో అలాగే ఆ తోట మిగిలిపోయింది ఆమె తన తోటలో పూలు కొయ్యలేని అమర లోకాలకి తరలి వెళ్ళిపోయింది

తన వాగ్దానం మాత్రం మిగిలిపోయింది

ఇదంతా సీతకి ఎలా చెప్పగలడు?

గతం నాస్తి అంటారు

కాని తను అనుకోలేకపోతున్నాడు

అనుక్షణం ఆ జ్ఞాపకాలు తన గుండెల్లో సెగలు రేపుతున్నాయి

పాతని మరిచిపోలేక – కొత్తతో రాజీ పడలేక తను నలిగిపోతున్నాడు

అందుకె అసలు మళ్ళీ పెళ్ళి వద్దు అనుకున్నాడు

కాని సత ఇంటికి వచ్చాక గృహిణిగా ఆమె అవసరం ఎంతటిదో తన ఎల్లలకి స్త్రీ లాలన ఎంత ముఖ్యమో తెల్సివచ్చింది

ఈ విషయంలో మాత్రం సంధ్య తనని తప్పక క్షమిస్తుంది

సీతలాంటి మంచి అమ్మాయి తనకి దొరకటం నిజంగా తన అదృష్టం

ఆమె చేతి చలువవల్ల ఎల్లలు ఎంతో ఆనందంగా వున్నారు తల్లిని మరచి వాళ్ళుకొత్త జీవితం ఎత్తారు

లేకపోతే ఈ రెండవ పెళ్ళివల్ల తను వాళ్ళు ఎన్ని సమస్యల్ని ఎదుర్కొని వుండేవారో? మానసికంగా ఎంత నలిబిలి అయ్యేవారో కాని సీత థాంక్స్ టు హెర్ ఏ లోకంలో వున్న సంధ్య దీవెన తప్పకుండా తన పిల్లలకి వుంటుంది

తనైనా సంధ్య అయినా కోరుకునేది పిల్లల క్షేమమే

కాని –

అంతమాత్రంచేత మిగిలిన సంధ్య స్మృతులన్ని మరిచిపోవాలని ఎక్కడుంది?

ఈ గులాబీ తోట

సంధ్య స్వహస్తాలతో నాటిన ఈ తోట తమ ప్రేమకి తీపి గురుతుగా మిగిలింది

సంధ్య కోరికని తీర్చటం తనకి ముఖ్యం

ఈ చిన్న సంతృప్తిని కూడా తను ఎందుకు పోగొట్టుకోవాలి?

అసలు తప్పు తనదే!

ముందే సీతకి ఈ విషయం చెపితే సరిపోయేది కాని చెప్తే ఏమిటో అంతా చెయ్యిజారి పొయ్యాకనే తను కళ్ళు తెరుస్తున్నాడు

బరువెక్కిన గుండెతో నెమ్మదిగా తన గదిలోకి వచ్చి మంచంపైవాలాడు

ఎప్పుడో

పిల్ల తెమ్మెరా చల్లగాలిగా మందంగా మగత నిద్ర అతడి కళ్ళపై ఆవరించింది

(ఇంకావుంది)

లోగుట్టు

కె.కె. రఘునందన

ఆఫీసు నుండి ఇంటికి చేరి శుభ్రంగా స్నానపానాదులు కానిస్తే కాని నోరు విప్పడు ప్రభురాం ఈలోగా కుక్కల్లా ఎల్లలెంత కొట్లాడుకున్నా పెళ్లాం ఎన్ని ప్రశ్నలడిగి వేదిస్తున్నా సరే ఏదీ పట్టనట్టు ఉదాసీనం వహిస్తాడు

అసలు సమాధానం యివ్వాలంటే పరమ చిరాకు తనకి ఒంటి మీద నీళ్ళు నోట్లో కాఫీ పడితేకాని అతని ఒంటికి స్పృహ రాదు

కాని ఆ రోజు మాత్రం ప్రభురాం దిన చర్యకి విరుద్ధంగా జరిగింది ఆఫీసు నుండి యింటి గడప త్రొక్కటంతోటే భార్యామణి భ్రమరాంబ వేసిన ప్రశ్నకి ఒక్కసారి త్రుళ్ళిపడ్డాడు

ఆమె అడిగిన ప్రశ్న ఏమండి! పుట్టింటికి వెళ్లాలని బృహత్తర పథకం వేస్తూంది

భార్య పుట్టింటికి వెళ్తే తన పాట్లు బ్రహ్మ దేముడికెరుక!

హోటల్ తిండి తింటూ రుచికరమైన వంటలకి వాచిపోవాల్సిన రోజు రావటమే కాక ఒంట్లో నలతలు రేగుతాయి

లేస్తూనే భార్య అందించే కమ్మటి బెడ్ కాఫీ కరువై పోతుంది

ప్రస్తుతం చదువులో ముందంజ వేస్తున్న ఎల్లలు అధిక స్వేచ్ఛ లభించి క్రమ శిక్షణ మరచిపోతారు


వీటన్నిటి వల్ల తనెంత వ్యయప్రయాసలకి లోను కావలసి వస్తుంది

పెళ్లాం ముగ్గురు ఎల్లలని హైదరాబాద్ పంపాలంటే రైలు ఛార్జీలు దారి ఖర్చులు నిమిత్తం ఎలా లేదన్నా అయిదొందలు అయిపోవటం ఖాయం

అంతే కాక మరదలు మాణిక్యానికి ఓ చీరైనా పంపించకపోతే తన పరువు పోతుంది కక్కుర్తి వాడని ఆడిపోస్తారంతా!

ఇన్ని ఆలోచించిన మీదట భ్రమరాంబ పుట్టింటికి వెళ్లటం తను కష్టాలు పాలు కావటంగా భావించాడు ప్రభురాం

భర్త మౌనం భరించలేక అతనికి వినిపించిందో లేదోనని ఈసారి గట్టిగా అడిగింది ఏమండోయ్! మీకసలు ఏమైనా ఈ యిల్లాలి మాటలు



వినిపిస్తున్నాయా? పుట్టింటికి వెళ్లాను చాలా కాలమైంది మా వాళ్ళందర్నీ చూసి పెళ్ళయినాక అసలు పుట్టింటి మొహమే చూడలేదు పాపం నాన్న అమ్మ నిన్న రాత్రంతా కల్లోనే వున్నారు పెళ్ళి కానంత కాలం నేను మా నాన్నకి కీళ్ళలు ప్రకాశం కొట్టించి పేపరు మార్వాడి కొట్టించి తెచ్చిచ్చేదాన్ని అమ్మకి వంటలో సాయపడేదాన్ని! చెల్లెలికి హోం వర్కులో సాయం చేసేదాన్ని వాళ్ళంతా యిప్పుడెలా వున్నారో అప్పుడే సంవత్సరం అయింది చూసి ఏమండి ఎలాగైనా వెళ్తానండీ!

ఆమె అడిగిన దానికి ఏమని జవాబు చెప్పాలో తెలీక చాలాసేపు కొట్టుమిట్టాడాడు ప్రభురాంకి యిష్టం లేని ప్రశ్న ఎవరైనా వేస్తే ఒక పట్టాన సమాధానం యివ్వడు సరి కదా అతని గుండెంతా అలజడి రేగుతుంది ముఖం చెమట పట్టేస్తుంది జరగరాని ఘోరం ఏదో జరుగుతున్నట్టుగా మనిషి విపరీతంగా తల్లడిల్లిపోతాడు

అప్పుడు కూడా సరిగ్గా అలాగే అయిపోయాడు ప్రభురాం లోగడ చాలాసార్లు మామగారి పిలుపు మేర ప్రతి పండక్కి వెళ్ళి వస్తుండటం వాళ్ళు యిచ్చిన కానుకల్ని మోసుకొస్తుండటం జరుగుతోంది

అయితే ఏడాది క్రితం నుండీ పండుగలకి పబ్బాలకి వెళ్ళడాన్ని పూర్ణబిందువు పెట్టేసాడు అప్పుడప్పుడు మామగారు కూతుర్ని పంపమని శతథా చెప్పినా తనేదో సర్ది చెప్పి పంపేసే వాడు తప్ప భ్రమరాంబని మాత్రం పంపేవాడు కాదు

కాని ఇప్పుడేమో భ్రమరాంబ యిట్టా పుట్టింటికి

విసిపిస్తున్నాయా లేక మీ ఆఫీసులో ఏ అమ్మాయి గురించైనా అందంగా కలలు కంటున్నారా? లేకపోతే ఏంటండీ? నేను పుట్టింటికి వెళ్ళి మా వాళ్ళని చూసి రావాలని వుందని చెవినిల్లు కట్టుకుని చెబుతున్నా మీరేదో పరధ్యానంగా వున్నారు చెప్పండి వెళ్ళమంటారా వద్దంటారా!

వద్దు తక్కున చెప్పేసాడు ప్రభురాం!

అంత నిష్కర్షగా వెంటనే మొహం మీదే చెప్పేస్తాడని ఊహించని భ్రమరాంబ గుడ్లు అప్పగించి చూస్తూండిపోయింది

భర్తని తను ఖరీదైన కోరికలేవీ కోరలేదే!

చాలా చిన్న కోరికే?

పుట్టింటికి వెళ్ళాలనుందని అదే చెప్పింది కాని దానికి జవాబుగా వద్దంటాడా!

ఏమండి? ఎందుకు వద్దన్నారో చెప్పండి! భ్రమరాంబ అసలే పిన మనిషి తనకి కావలసిన సమాధానం రాబట్టుకోవటం తన పని అయ్యేదాకా భీష్మించుకు కూర్చోవటం ఆమెకి తెలుసు

నిజానికి ప్రభురాం అలవాటు ప్రకారం స్నానం పానం అయితేగాని ఏదీ పట్టించుకోడు కానీ భ్రమరాంబ పుట్టింటికి వెళ్తానని అడగటంతోటే అతని అలవాటు మారింది

ఎందుకా! నాకు వండి పెట్టే దిక్కుండదు!? అన్నాడు కోపంగా

హోటల్లో తినండి విసురుగా అంది

హోటల్ తిండి నా ఒంటికి పడదు పైగా లేనిపోని జబ్బులు అంటుతాయి అయినా యిప్పుడు ఎల్లలు వృద్ధిలోకి వస్తున్నారు నాకే చూడ ముచ్చటగా వుంది వాళ్ళు నీతో వస్తే చదువు సంధ్యలుండవు అడ్డు పుల్ల వేసాడు

పోనీ ఎల్లల్ని మీ దగ్గరుంచుకోండి నే వెళ్ళొస్తాను నిశ్చయంగా అంది

వాళ్ళకి స్నాన పానాలు ఎవరు చూస్తారనుకున్నావు! అయినా ఇప్పుడంత అర్ధాంతరంగా పుట్టింటి మీద ఎందుకింత ధ్యాస పుట్టింది? నిష్కర్షగా అడిగాడు ప్రభురాం

ఎన్నిసార్లు చెప్పాలి మా వాళ్ళందర్నీ చూడాలనుందని మీకిష్టం లేదని చెప్పేయొచ్చుగా ఎందుకిన్ని అడ్డు మాటలు చెపుతారు ఏడ్పే ధోరణిలో అంది భ్రమరాంబ

నువ్వేడిస్తే నేను కరిగిపోతా ననుకున్నావా! ఇదిగో చెబుతున్నాను నువ్వు వెళ్ళటానికి వీల్లేదు అని చెప్పేసి వడివడిగా గదిలోకి వెళ్ళి బట్టలు విడిచి లుంగి కట్టుకుని పెరట్లోకెళ్ళి స్నానం చేసాడు

కాఫీ కోసం పెళ్ళాంని కేకేయబోయి వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలపాలనే ప్రయత్నంలో చేయి కాల్చుకున్నాడు

భ్రమరాంబ ఆ ఛాయలకే రాలేదు

ఎంతైనా ఆడదానికి అలుక సహజం

ఆ అలుకే వారిద్దరి ప్రక్కల్ని కూడా వేరు చేయించింది

రెండు మూడు రోజుల్లో తనని భర్త కనికరించి కోరిక తీరుస్తాడని ఎదురు చూసిన భ్రమరాంబకి

'పేద' పెన్నిధి

అలనాడు
హర్షవర్ధనుడు
పేదలకు అన్నదానాలు చేశాడు
అశోకుడు
అట్టడుగు వారికోసం
బావులు తవ్వించాడు చెట్లు నాటించాడు.
కుంఫిణీ వారు
ఫ్యాక్టరీలు స్థాపించి
కూలీ నాలీని బ్రతికించారు
ఇందిరమ్మ
బ్యాంకు ఋణాలిచ్చి
దరిద్రాన్ని ఓ కాపు కాచింది!
చరిత్రలో పేదల పేరు
చెప్పుకోకుండా
మన గలిగిన మొనగాడెవ్వడు?
పేద పెన్నిధి లేకుండా–
ప్రభుత్వ పరమపద
సోపానాన్ని అధిరోహించి
పదవి సన్నిధి పొందిన నాయకుడెవ్వడు?
మానవ పరి భాషలో
పేద పదం లేకుండా
పేదతనానికి మోక్షం
ప్రసాదించే–
ఏకాదశ దైవం –
కలికాలంలో
అవతరించే రోజెన్నడో!?

– సాలగ్రామ్

లోగుట్టు

నైరాశ్యం చీకటిలా వ్యాపించింది

భర్తతో మాట్లాడాలంటేనే ఆమెకి కిట్టడంలేదు

ప్రభురాం కూడా కాఫీ కలుపుకోవటం స్వయంగా వడ్డించుకొని తినటం చేస్తున్నాడు

ఎల్లలకి వీరిద్దరి ధోరణి విచిత్రంగా తోచింది

ఎవరికి వారినే కారణం ఏమిటని ప్రశ్నలతో వేధించి సతాయించసాగారు వారికి బదులివ్వటానికి వారిద్దరి తల ప్రాణం తోకకి వచ్చేది

అప్పుడప్పుడు భ్రమరాంబ ప్రభురాంల చూపులు ఢీకొనేవి అందులో పంతం పట్టుదల కనిపించేవి

ఈ కోరిక తీర్చటానికి మీకింత అహంకారమా అన్నట్టు చూసేది భ్రమరాంబ

భర్త వెళ్ళద్దంటే ఊరుకోకుండా నీకింత పట్టుదలా మీసం మెలి వేసి అనుకునేవాడు ప్రభురాం

వారిరువురి నడుమ మౌనం తన ఇష్ట రాజ్యంగా పరిపాలించసాగింది

ఇలా పది రోజులు గడిచాయి

ఒక రోజు ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువై ఆరింటిదాకా ఉండిపోయాడు ప్రభురాం

సాయంత్రం పోస్టులో ఒక ఉత్తరం వచ్చింది ప్రభురాంకి

చదవసాగేడు

బాబూ!

అల్లుడూ ఆశీర్వదించి వ్రాయునది ఉభయకుశలోపరి ముఖ్యంగా వ్రాయునదేమంటే అమ్మాయిని చూసి చాలా కాలమైంది గతంలో నేను స్వయంగా నిన్ను అమ్మాయిని పంపమని అడిగినా నువ్వు చూద్దాం అని ఊరుకున్నావు పోనీ భ్రమరాంబ అడిగినా సరే కాదని కొట్టి పారేసావుట అదే వ్రాసింది ఒకసారి పంపిస్తే ఏం పోయేది? నాకేమో వృద్ధాప్యం మీదబట్టం వల్ల కూతుర్ని మాటి మాటికి చూడాలని వుంటుంది పోనీలే అమ్మాయిని పంపిస్తే నీకు యిబ్బంది అని నేను గ్రహించాను అందుకే ఒకటి నిర్ణయించుకున్నాను నేను మీ అత్తగారు, మరదలు మాణిక్యం మీ పెద్ద వదినగారు చిన్న వదినగారు కూడా వాళ్ళ ఎల్లలతో సహా వద్దామని నెల్లాళ్ళుందామని అనుకుంటున్నాం వాళ్ళిద్దరూ భ్రమరాంబని చూడాలనే వారం క్రితం వచ్చారు అందుకే భ్రమరాంబని పంపిస్తావనుకున్నాను కానీ నువ్వు పంపించేలా లేవని భ్రమరాంబ ఉత్తరం రాస్తే నేనీ నిర్ణయానికి వచ్చాను మేమందరం కలిసి రేపు వచ్చే నెల పదవ తారీఖున బయలుదేరి వస్తున్నాం వీలైతే స్టేషన్‌కిరా!

ఇట్లు
రామజోగయ్య

ఉత్తరం చదవగానే గుండె దడదడలాడిపోయింది ప్రభురాంకి

ఇంతదాకా ఓ సమస్య!

ఇప్పుడొక సమస్య!!

భ్రమరాంబ తండ్రికి వుత్తరం వ్రాసిన సంగతి తెలిసి ఒళ్ళు మండిపోయింది ప్రభురాంకి

రుమాలుతో ముఖానికి పట్టిన చెమటని గబ గబ తుడుచుకొన్నాడు

మామగారు ఎంత మంచివారో అంతటి మూర్ఖులు!!

ఇంతదాకా ఎప్పుడూ వుత్తరం వ్రాయలేదు తనకి వస్తున్నట్టు వ్రాసాడంటే తప్పనిసరన్నమాట!!

మామగారు ఒక్కరూ వచ్చి కూతుర్ని చూసిపోతే తనకి ఏ ఇబ్బంది ఉండేది కాదు కూరనారల ఖర్చులకి పెద్ద బాధ పడాల్సిన అవసరం లేకపోవును!

మొత్తం మామగారి కుటుంబం అంతా దిగితే వానరమూక వాలినట్లవుతుంది

మరదలు మాణిక్యానికి సినిమాల పిచ్చి జాస్తి!

ఎన్ని షోలుంటాయో అన్నీ చూస్తుంది బాల్కనీ టిక్కెట్ కొనిపించి మరి!

పెద్ద చిన్న వదినగార్లిద్దరికీ షాపింగుల వెర్రి చీర్ల కోసం రక రకాల షాపులు తిప్పి చంపుతారు అంతే కాక వందో రెండొందలో సర్దమని

సతాయిస్తారు

ఇంక అత్తగారి నాలిక్కి తెలీని రుచి లేదు పిండి వంటలనీ పాల కోవాలని చెప్పి తన పచారి కొట్లో పద్దుని ఆంజనేయుడి తోకంత పెంచుతుంది

ఎల్లల అల్లరి సరే సరి

పోనీ ఏది జరిగినా ఏమైనా ఒక రోజు రెండు రోజులో అయితే ఎలాగో తట్టుకోగలడు

కానీ నెల్లాళ్ళు అంటే ముప్పై రోజులు

ఇవన్నీ ఆలోచిస్తుంటే ప్రభురాం ఎర్రి కుక్క కరిచిన వాడిలా మరింత ఎర్రెత్తిపోయాడు

తనెంత పొరపాటు చేసాడు

భ్రమరాంబని మొదటే పంపేస్తే యింత గొడవ వచ్చి పడేది కాదు

ఒక్క అయిదు వందల్తో సమస్య గట్టెక్కేది!

కానీ యిప్పుడు వాళ్ళ రాక తన గుండెల్లో తుఫానుని సృష్టించక మానదు!

అయినా యిప్పటికి మించిపోయిందేమి లేదు

ఇంకా వాళ్ళు దిగటానికి పది గంటల సమయం వుంది

ఈలోగా భ్రమరాంబనే పంపేయాలి!

ఈ ఉత్తరం విషయం భార్యతో అంటే ఎరిస్థితి తలక్రిందులవ్వచ్చు కారణం తన వాళ్ళే తనింటికి వస్తున్నారన్న ఆనందంతో మరి వెళ్ళనని మొండికేస్తుంది అందువల్ల చెప్పనేకూడదు

అలా నిశ్చయించుకున్న మీదట ఇంటికి వెళ్ళగానే భార్యతో ఎలా ప్రారంభించాలో నిశ్చయించుకున్నాడు ప్రభురాం భ్రమరాంబా! నిన్ను బాధ పెట్టాను క్షమించు అన్నాడు యింటికి చేరగానే భార్యకెదురుగా కూర్చుని

బియ్యంలో రాళ్ళేరుతున్న భ్రమరాంబ చివ్వున తలెత్తి భర్త కళ్ళల్లోకి చూసింది

ఏ ఆడదానికయినా తన వాళ్ళని చూసుకోవాలని వుంటుందని నాకు బాగా ఆలోచించగా తెలిసింది ఆఫీసుకెళ్ళాక బాగా ఆలోచించాను ఈరోజు నిన్ను మీ పుట్టింటికి పంపడానికి నిశ్చయించుకున్నాను నేనీ నాల్గు రోజులూ ఎట్లాగో గడుపుకుంటాను అని బాధ ధ్వనించేలా పలికాడు ప్రభురాం

మీ ప్లాన్ నాకర్థమైంది అంది కటువుగా భ్రమరాంబ

ప్లానా నిష్ఠూరంగా చూసాడు ప్రభురాం

ఔను! మీతోటి ఉద్యోగి ఎవరో బాగా ఆలోచించి మీకు సలహా ఇచ్చాడు మీ శ్రీమతిని పుట్టింటికి పంపేస్తే కలిసి హాయిగా మందు కొట్టొచ్చుని కులాసాగా ఏ అమ్మాయితోనైనా గడపవచ్చుని ఎందుకింత బుద్ధి తక్కువ ఆలోచన చేసారండి అని చివాట్లు పెట్టి వుంటాడు! ఔనా అందుకే మీరింత అకస్మాత్తుగా మారిపోయారు! లేకపోతే మీకు నేను పుట్టింటికి వెళ్ళటం యిష్టం లేనే లేదు! అంది నిష్ఠూరంగా

కథ అడ్డం తిరుగుతోందని భయపడ్డాడు ప్రభురాం! అందుకే పచ్చి వెలక్కాయ నోట్లో పడ్డట్టు యిబ్బందిగా కదిలాడు భ్రమరం! ఎంత అపార్థం చేసుకున్నావు! ఏనాడైనా సిగరెట్ కాల్చటం చూసావా! నువ్వు లేకపోతే యిబ్బందిగా వుంటుందని అనుకున్నానే కాని నిన్ను పంపటంకి మరే అభ్యంతరం లేదు అని సముదాయించే పద్ధతి చేపట్టాడు

మరి నేను వెళ్తే పిల్లల చదువులు మీ తిండి భర్త మాటలు భర్తకే అప్పగించింది

అబ్బ ఏదో ఆవేశంలో అన్నానే కాని యిప్పుడు అవన్నీ ఎందుకు? ప్లీజ్ ఫర్‌గెటిట్! నువ్వు వెళ్ళడానికి నా అనుమతి యిస్తున్నాను ఏమంటావ్!? అని బుజ్జగింపులా అడిగి లాలనగా చూసాడు ఆమె వైపు

ఇంకా ఏమిటంటాను మీ ఆజ్ఞ పాటిస్తాను అని నవ్వేసింది భ్రమరాంబ

హాయిగా ఊపిరి పీల్చాడు ప్రభురాం

నీలి మబ్బులు ఆకాశంలో మటుమాయమై నిర్మలతకి ఆస్కారం యిచ్చినట్టు సమస్యల చిక్కు ముడి వీడి తేలిగ్గా అయింది ప్రభురాం మనస్సు

మర్నాడు ఉదయం

భ్రమరాంబ బట్టలు సర్దుకుంది

ఎల్లలు తయారై రైలెక్కడానికి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు ఏమండీ! నెల్లాళ్ళుండి రావచ్చా లేక మళ్ళా వెంటనే రమ్మని ఉత్తరాల మీద ఉత్తరాలు వ్రాస్తారా! మొదటి కండిషన్ పెట్టింది

నీ యిష్టం భ్రమరం!! మీ వాళ్ళందరితో కులాసాగా గడిపి రా! ఆమె యిష్టానికి వదిలి పెట్టాడు ప్రభురాం

ప్రభురాం భార్య ఎల్లల్ని దిగబెట్టటానికి అయత్తమౌతుంటే ప్రక్కింటి అమ్మాయి నీలిమ వచ్చింది

హల్లో ఆంటీ! ప్రయాణమా! పుట్టింటికా! మళ్ళా ఎప్పుడు తిరిగి రాక! స్టేషన్‌కి వచ్చేదా! రావటంతోటే ప్రశ్నల పరం పరతో పలుకరించింది

పుట్టింటికే నెల్లాళ్ళుండి వస్తాను స్టేషన్‌కి రా! ఏమండి టైం దగ్గర పడింది పదండి తొందర చేసింది భ్రమరాంబ

ప్రభురాం పిల్లలు ఓ రిక్షాలో నీలిమ భ్రమరాంబ మరో రిక్షాలోనూ బయలుదేరారు

స్టేషన్ చేరారు

"రైలు రావటానికి యింకా రెండు గంటలు లేటు అన్న విషయం తెలుసుకుని విసుక్కున్నాడు ప్రభురాం

రైల్వే వాళ్ళ మీద గొంతుదాకా కోపం వచ్చింది

ఎంత త్వరగా రైలొచ్చి తన భార్య పిల్లల్ని మోసుకెళ్తుందన్న ఉద్విగ్నంగా ఉన్నాడు


ఏమండీ! పదయింది! పాపం! మీకాఫీసుకి టైం అవుతోంది కదా! మీరెళ్ళిపోండి నన్ను నీలిమ ఎక్కిస్తుంది అంది భ్రమరాంబ ప్రభురాం విసుగ్గా ఉండటం చూసి


ఆఁ అయితే నీలిమా! నువ్వు వీళ్ళని ఎక్కించి రామ్మా! నే వెళ్తాస్తా అని తను తీసిన టిక్కెట్లని యిచ్చి జాగ్రత్తని హెచ్చరించి వెళ్ళిపోయాడు ప్రభురాం

భర్త వెళ్ళిన రెండు క్షణాలకి నీలిమ చేతులు పట్టుకుని అంది భ్రమరాంబ థాంక్సు నీలిమా! నీ మేలు మరువ లేను

నేను చేసిందేముంది ఆంటీ! మీ నాన్నగారు వ్రాసినట్టుగా ఓ ఉత్తరం అంకుల్‌కి పడేసాను అంతేగా అని నవ్వేసింది నీలిమ


ఆ నవ్వుకు తన నవ్వు జత చేసింది భ్రమరాంబ □





సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? - చర్చ


ఏ స్థాయి నుంచి ప్రవేశపెట్టాలి?



ప్రతి పూటా ఓ సమయానికి కడుపులో ఆకలేసినట్టే ప్రతి మనిషి జీవితంలో ఓ దశ దాటితే సెక్స్ కోరిక పుడుతుంది. ఆకలి తీర్చుకోడం ఎలా తప్పు కాదో, సెక్స్ కోరిక తీర్చుకోడం అంతే. కాని మొదట్నుంచీ మనదేశంలో సెక్స్ ఓ పాపంగా చిత్రించారు. దానిని గోప్యంగా దాచేరు. వయసొచ్చి మీదపడే యువతరంగాన్ని హద్దుల్లో పెట్టాలనే ప్రయత్నంలో సెక్స్ పట్ల వాళ్లలో అపోహల్ని పెంచేరు. సెక్స్ గురించి పెద్దల్నుంచి తెలుసుకోలేక స్నేహితుల్నించి తెలుసుకున్నది సరిగాలేక ఈనాడు ఎన్నో అడ్డదార్లు తొక్కుతోంది యువత తెలీని విషయాన్ని గురించి ఏదో ఊహించుకుని ఊరకే బయపడుతోంది ఈ అశాంతి వాళ్లని నిరాశకి నిస్పృహకి గురిచేసి ఒక్కోసారి ఆత్మ హత్యలక్కూడా దారి తీస్తోంది అందువల్లే పిడికిలి విప్పాలి అందులో ఎముందో చెప్పాలి వాళ్ల అనుమానాన్ని నివృత్తి చేయాలి వాళ్లలో లోపాలుంటే సరిచేయాలి సెక్స్ పాపం కాదని అది మనిషికి ఓ శాపం కాదని వాళ్లకి తెలియాలి అందుకోసం విద్యాలయాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ తక్షణమె ప్రవేశపెట్టాలి ఈ మద్య ఢిల్లీలో కొన్ని విద్యాలయాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ విద్య విజయవంతం కావడం ఎంతో ఆనందించ దగిన విషయం అయితే ఈ విద్యని ఎ స్థాయి నుంచి ప్రవేశ పెట్టాలనేది ఓ ప్రశ్న దీనికి సమాదానం సైకాలజిస్టులే చెప్పాలి విద్యార్థుల్లో ఈ సైన్సుని సైన్సుగా రిసీవ్ చేసుకునే వయస్సెంతో ఎప్పుడు చెప్తే సత్ఫలితాలనిస్తాయో వాళ్ల సలహాని తీసుకుని వెంటనే సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది

–బి బి సాగర్ చోడవరం విశాఖ


నైతిక విలువలు తగ్గవచ్చు



ఆకలి- నిద్ర లాగ జీవిత ప్రాధమిక అవసరాలలో సెక్స్ అనేది మన జీవితంలో ఒక భాగం మాత్రమే. జీవితంలో నేర్చుకోవలసింది సెక్స్‌కాదు. ఇంకా ఎన్నో వున్నాయి ఉదాహరణకి మెదడు ఎలా పని చేస్తున్నది? గుండె ఎలా పనిచేస్తున్నదీ? ఇంకా ఇతర అవయవములు గురించి తెలుసుకోవచ్చు కదా? అటువంటిది సెక్స్ పైనే అంత శ్రద్ధ ఎందుకు? మన విద్యా విధానంలో సెక్స్ ఎడ్యుకేషన్ గనుక ప్రవేశపెడితే దీనిపై ప్రయోగం చేద్దామనే అబిలాష ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు కలుగవచ్చు వారి నైతిక విలువలు తగ్గే అవకాశం వుంది పైగా ఉజ్వల బవిష్యత్తు గల విద్యార్థులు బావి బారత పౌరులు సెక్స్ విద్యకు అదిక ప్రాముఖ్యతనిచ్చి మిగిలిన పాఠ్యాంశాలను నిర్లక్ష్యం చేసి తమ భవిష్యత్తును నాశనం చేసుకొంటారు దీనినే పాఠ్యాంశంగా ప్రవేశపెడితే అగ్నికి ఆజ్యం పోసినట్లుగా తయారై యువతీ యువకులు బావాలు కేవలం సెక్స్ పదం చుట్టూ పరిభ్రమించి వారిబవిష్యత్ అంతా సెక్స్ ఊహలమయమై చివరికి వారిని దహించే అంశమవుతుంది అందువల్ల అనేక కష్టాలకు గురికావలసి వుంటుంది ప్రతి మనిషి జీవితంలో ఏదో సాదించాలని ప్రగతి పదంలో ఉన్నత స్థానాన్ని పొందాలని ప్రయత్నించాలి అంతేకాని ఈ సెక్స్ గురించ తెలుసుకోవటం ముఖ్యం కాదు సెక్స్ అనేది ప్రతి ఒక్కరు చదవకుండానే గ్రహించగలరు అందుచేత సెక్స్ ఎడ్యుకేషన్ అనవసరం అని నా అబిప్రాయం

– చుక్కల సుదర్శన్, రామకృష్ణాపూర్, అదిలాబాద్

"యువతను తీర్చిదిద్దాలి"



అన్ని శాస్త్రములతో పాటు సెక్స్ శాస్త్రము కూడా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. అనగా మగవారిలోని స్పెర్మటోజోవా ఆడవారిలోని అండంతో సంగమం చెంది తొమ్మిది నెలల తర్వాత ఈ విశ్వంలో ఒక మానవునిగా జన్మిస్తున్న సత్యం తెలుసుకోవడం. ఇంతే కాకుండా సెక్స్ అంగాల అమరిక, పనిచేయు విధానము, వాటి వలన కలుగు ఫలితాలు, వాటివలన వచ్చు వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు లాంటి అంశాలు ఉండి శాస్త్రీయపరంగా విద్యార్థులకు అంద్జేయు సెక్స్ పాఠ్యాంశాలు ఎంతైనా అవసరము. లేనిచో విద్యార్థులలో సరియైన సెక్స్ విజ్ఞానము లేక. వారు అశ్లీల చిత్రాలు చూడటం సెక్స్ పుస్తకాలు చదువుట వ్యబిచార గృహాల పావనం లాంటి చెడు మార్గాలను అనుసరిస్తారు ఉపాధ్యాయుడిగా నాకు ఒక చిన్న సంఘటన ఎదురయింది నేను 7వ తరగతిలో బీజోత్పత్తి పాఠ్యాంశము బోధిస్తుండగా ఒక విద్యార్థి పిల్లలు ఎలా పుడతారు? మాకు కూడా పుడతారా' అని ప్రశ్నించాడు పన్నెండేళ్ల విద్యార్థికే ఇన్ని సందేహాలు కలుగుచున్న ఈ రోజుల్లో సెక్స్ విజ్ఞానము విద్యలో తప్పకుండా ఉండాలి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల లైంగిక పరమైన అనుమానాలను శాస్త్రీయపరంగా వివరించాలేగాని కొట్టడం తిట్టడం లాంటి పనులుచేసి వారిని చెడు ఆలోచనలకు మళ్లించవద్దని టీచర్‌గా నా విన్నపం కనుక ప్రభుత్వం లైంగిక విద్యను విద్యలో ఒక అంశంగా చేర్చి విద్యార్థులు తమ బవిష్యత్తును నాశనం చేసుకోకుండా విలువైన కాలాన్ని వృధా చేయకుండా అరికట్టాలని యువతను విజ్ఞానులుగా తీర్చిదిద్ది తద్వారా సమాజంలో జరుగు అనర్థాలను రూపుమాపడం దేశ బవిష్యత్తుకు ఎంతైనా అవసరం

-ఆర్ వి ఆర్ మోహన్‌రాజు, నెల్లూరు □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna, Phones - Business 61247, 61248, Editorial 75667

ఎయిడ్స్‌ను అరికట్టండి



ఎయిడ్స్ అంటే ఏమిటి ?

- ఎయిడ్స్ ఒక అంటురోగం ఇది శరీరంలో రోగనిరోధనా శక్తిని క్షీణింపచేసి, దానిని బలహీన పరుస్తుంది
- ఇది వైరస్ వలన సంభవిస్తున్నది

రోగ లక్షణాలు

- బరువును కోల్పోవటం
- విరోచనాలు
- రోజుల తరబడి జ్వరం

తక్కువ లక్షణాలు

- ఎప్పుడూ దగ్గుతూ ఉండటం
- గ్రంధులు ఉబ్బటం
- చర్మం వాపు

ఇది ఎలా వ్యాపిస్తుంది?

- ఈ రోగం ఉన్న వ్యక్తితో లైంగిక సంబంధం ద్వారా
- సక్రమంగా స్టెరిలైజు చేయని సిరంజిల ద్వారా
- ఈ రోగం ఉన్న వ్యక్తి నుండి రక్తాన్ని, రక్త సంబంధమయిన వాటిని తీసి మరొకరికి ఎక్కించటం ద్వారా

దీనిని అరికట్టడం ఎలా ?

- అపరిచితులతో లైంగిక సంబంధం పెట్టుకోవద్దు
- రక్తాన్ని ఎక్కించవలసిన అగత్యం ఏర్పడినప్పుడు అపరిచితుల రక్తాన్ని స్వీకరించవద్దు
- స్టెరిలైజు చేయని సిరంజిలను, సూదులను ఇంజెక్షను ఇవ్వడానికి వాడవద్దు
- కండోమ్స్‌ను వాడండి

పై లక్షణాలు కన్పించినప్పుడు మీ డాక్టరును సంప్రదించండి.


న్యూ ఢిల్లీలోని ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, డైరెక్టరేటు జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సెంట్రల్ హెల్త్ ఎడ్యుకేషన్ బ్యూరో వారిచే జారీ చేయబడింది

davp 86/70

హైదరాబాద్ నోట్‌బుక్

నఖచిత్ర కళా సమ్రాట్ –

ప్రవృత్తికి తగిన వృత్తి ఎవరికోగాని లభించదు ఇది మన దేశంలో మరీ అరుదు. అలాగే అదృష్టశాలులూ తగినంత పని చేయలేక పోవడమూ చూస్తున్నాము. ఏదో వృత్తిలో జీవిక నిర్వహించుకొంటూ, తమ ప్రవృత్తికి అనుగుణమైన పనిని చేసుకుంటూ, తమ ఆశయాలు నెరవేర్చు కుంటూ, దేశానికి సేవ చేస్తున్న వారు ప్రపంచ మంతటా కనిపిస్తారు. అలాటి వారిలో ఒకరు శ్రీ డింగరి కొయిల్ కందాడై శ్రీనివాసాచార్యులు. ఈయన వృత్తి రాష్ట్ర ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధనాలయంలో ప్రధాన సంస్కృత పండితత్వం. ప్రవృత్తి వివిధ విషయాలపై, ముఖ్యంగా నఖచిత్ర కళలో. శ్రీనివాసాచార్యులు మెదక్ జిల్లా సిరిసనగల్ల గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని సీతారాం బాగ్ వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాలలో వ్యాకరణ బి.ఓ.యల్.లో ఉత్తీర్ణు లయ్యారు. సాహిత్యరత్న అయ్యారు. పిదప ఎం.ఓ.ఎల్ (తెలుగు) లోను, ఆయుర్వేద విద్వాన్ పరీక్షలోను కృతార్థు లయ్యారు. హోమియోపతిలో డిప్లొమో పొందారు. సమాజ సేవా సంస్థలతోను, సాహిత్య సంస్థలతోను ఈయనకు సంబంధం వుంది. హోంగార్డ్స్‌లో ఉన్నత స్థాయిని పొందారు. యువభారతి కార్యకర్తలు. ప్రాచ్య భాషా పట్టభద్ర సంఘానికి నిర్వాహక సభ్యులు. వీటన్నిటితో పాటు నఖచిత్ర కళలో ఈయనకు ప్రత్యేక ప్రవృత్తి వుంది. ఎప్పుడో సాలార్‌జంగ్ మ్యూజియం ప్రదర్శనలో నఖచిత్రాలు వేసేవారిని చూచారు. దానిని సాధించుదామనే కుతూహలంతో ప్రారంభించి, పరిణతులయ్యారు. 1971లో యాదగిరి గుట్టలో జరిగిన ఇంటర్ కాలేజస్ ఆర్ట్స్ కాంపిటీషన్‌లో ప్రథములుగా ఎన్నికయ్యారు. ఈయన చిత్రాలను పెక్కు ఖండాలుగా రచించి పూర్తి చిత్రాన్ని రూపొందిస్తారు. ఏ ముక్కకు ఆ ముక్కను గోటితో తయారు చేస్తున్నప్పుడు చూపరులకు విచిత్రంగా ఉంటుంది. ఏమి చేస్తున్నారా, ఎక్కడి భాగమా ఇది అని. అలా అలా



నిమిషాలలో అతుకులతో పెద్ద నఖచిత్రం మన ఎదుట నిలుస్తుంది. 76 ముక్కలతో గీతోపదేశ చిత్రాన్ని గీచి నెల్లూరు మండలం తెగుంటపాడు అఖండానందాశ్రమానికి బహూకరించారు. ఇదివరకే ఈయనను నఖచిత్ర కళాకోవిద, నఖచిత్ర కళాదర్శక మొదలైన బిరుదాలతో కళాప్రియ సంస్థలు సన్మానించాయి. ఇటీవల నెల్లూరు మండలం తెగుంటపాళెం శ్రీ అఖండానందాశ్రమం రజతోత్సవాల సందర్భంగా ఈయనను శ్రీ విరజానందస్వామి "నఖచిత్ర కళా సమ్రాట్" బిరుదంతో గౌరవించారు. కళ ఏ రూపంలో వున్నా గౌరవార్హమైంది. శ్రీ శ్రీనివాసాచార్యులను

శ్రీ జి. కె. శ్రీనివాసాచార్యుల నఖచిత్రం



కళాప్రియులు ప్రోత్సహిస్తే అమూల్యమైన కళా ఖండాలు మనకు లభిస్తాయి

మంత్రులకు నివాసాలు –

నివాస గృహాలు కట్టుకొనడానికి ప్రభుత్వం నుంచి అప్పులు తీసుకొని దేశంలో ఎక్కడైనా నివాస గృహాలు కట్టుకున్నా రాజధానిలోను ఇతరత్రాను గవర్నమెంటు క్వార్టర్స్‌లోనే నివసిస్తున్న ప్రభుత్వాధికారులు మూడు నెలలలోగా ఆ క్వార్టర్స్‌ను ఖాళీ చెయ్యాలని నోటీసులు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం జూన్ 3వ తేదిన నిర్ణయించింది ఇది నిజంగా మంచి చర్య చాల మంది ప్రభుత్వాధికారులు తమకు ఇళ్ళు వున్నా వాటిని ఎవరి పేరుతోనో మార్చి గవర్నమెంటు క్వార్టర్సులో దశాబ్దాలుగా తిష్ఠ వేసి వున్న వారు రాజధానిలోనే చాల మంది వున్నారు వారికి భార్య పేరుతో ప్లాట్లు వుంటాయి ఇంకా ఎవరి పేరుతోనో వుంటాయి పలుకుబడి వుంటుంది గనుక వారిని ఎవరూ కదలించ లేరు ముఖ్యంగా ఇంజనీర్లు డాక్టర్లు వీరికి దేశంలో ఎక్కడికి బదిలీ అయినా గవర్నమెంటు క్వార్టర్స్‌లో వీరి కుటుంబాలు సురక్షితంగా వుంటాయి బదిలీ కాగానే గుమాస్తాలు అలో లక్ష్మణా అంటూ పెట్టె బేడ చంకన పెట్టుకొని ఇతర ప్రాంతాలకు పోయి బాధ పడడం లేదా' ప్రభుత్వ వ్యవస్థకు మూలబందాలయిన గుమాస్తాలకు లేని సౌకర్యాలు వీరి కుంటాయి వీరు తమ ఇళ్ళను ప్లాట్లను వేల రూపాయలకు అద్దె కిచ్చి నామ మాత్రపు అద్దెతో గవర్నమెంటు క్వార్టర్స్‌లో వుంటారు బదిలీలు ఎన్ని అయినా ఈలోగా ఏ సెక్రటరినో మంత్రినో పట్టుకుని మరల రాజధానికి బదిలీ చేయించు కుంటారు. నిజానికి, రాజధానిలో ఇళ్ళున్న మంత్రులకు కూడ గవర్నమెంటు క్వార్టర్స్ వుండ గూడదు. మంత్రిత్వ కాలం వున్నంత వరకు వారికి వారి స్వంత ఇళ్ళలోనే కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కలిగించవచ్చు. ప్రభుత్వ భూములను బలహీన వర్గాల వారికి మినహా మరొకరికి కేటాయించరాదని – సంవత్సరానికి ఆరు వేలు రాబడి వున్న బలహీన వర్గాలకు కేటాయించ రాదని– మంత్రి వర్గం నిర్ణయించడం కూడ సముచితంగానే వుంది. బలహీన వర్గాలకు పట్టణాలలోనే కాదు, గ్రామాలలోను తనది అన్న నివేశన స్థలం వుండదు. ఏ మోతుబరి స్థలంలోనో పాక వేసుకోడం, అతని దయా ధర్మ భిక్షంపై ఆధారపడడం చూస్తున్నాము. ఈ నిర్ణయం వల్ల అలాటి వారికి న్యాయం జరిగే అవకాశం వుంది.

ఉపశ్రుతి:–

ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నాయి. వర్షం పడుతుందేమో ననే ఆశ చిగురెత్తింది. మిత్రులు శ్రీ నల్లాన్ చక్రవర్తుల శేషాచార్యులు కళ్ళకు అరచేయి అడ్డం పెట్టుకుని– అటూ ఇటూ చూస్తున్నారు ఏమిసార్ ఎవరికోసం ఈ నిరీక్షణ? వానదేవుని కోసమా? అనడిగాను సహజ హాస్యప్రియుడైన ఆయన వాన దేవుడు ఎలాగూ రాడు ప్రభుత్వ నీటి సరఫరా సంస్థ వారి వ్యాన్ దేవుడయినా వెంచేస్తాడా? అని ఎదురు చూస్తున్నాను – అన్నారు

– తిరుమల రామచంద్ర